ప్రజాశక్తి
సోపతి

ప్రజలు చూస్తూ ఊరుకోరు

ఫిబ్రవరి 1, 2015 ఆదివారం అనుబంధం

ఓ లోకం కోసం పక్షుల అన్వేషణ

రుక్మిణి కథ : వేలు ● సంగీత 'చక్రవర్తి'

నెల్లూరి కేశవస్వామి కథల సమీక్ష ● శిలాలోలిత, ఐనాల సైదులు కవితలు

అతని ప్రజ్ఞ అపురూపం

తెలంగాణ చిత్రకారుల్లో అన్నవరం శ్రీనివాస్‌ది విలక్షణమైన శైలి. కరీంనగర్ జిల్లాకు చెందిన శ్రీనివాస్ వృత్తిరీత్యా ఉపాధ్యాయుడు. గత కొన్ని సంవత్సరాలుగా చిత్రకళా రంగంలో క్రమానుగతంగా ఎదిగివస్తున్న చిత్రకారుడు. తొలినాళ్ళలో తెలంగాణ గ్రామీణ జీవితంలోని స్త్రీ పురుషులు శ్రీనివాస్ బొమ్మల్లో ఎక్కువగా కనిపించేవారు. చిత్రకళ మీద ఇష్టం, మమకారంతో విభిన్నకళారీతుల్ని అధ్యయనం చేస్తూ తన బొమ్మల శైలిని మార్చుకుంటూ వచ్చారాయన. భౌగోళిక ఆవరణాన్ని, విభిన్న ప్రాంతాల సంస్కృతుల్ని ప్రతిఫలించే బొమ్మల్ని సృజించడంలో అతని కుంచె పలు కోణాల్ని వ్యక్తీకరించింది. ఇటీవల వెలువడిన 'ఆర్ట్ ఎట్ తెలంగాణ'లో అన్నవరం శ్రీనివాస్ గురించి ఇచ్చిన పరిచయం చిత్రకళారంగంలో అతని స్థానాన్ని, ప్రత్యేకతని సరిగ్గా అంచనా వేసింది. రంగుల వాడకంలో అతని ప్రజ్ఞ విశేషమైంది. తెలుగులో అనేకమంది కవుల, రచయితల పుస్తకాలకి అందమైన ముఖచిత్రాల్ని అందించారు. తెలంగాణ వైతాళికుడు సామల సదాశివ మీద బి.నరసింగరావు తీసుకొచ్చిన ప్రత్యేక సంచికకు అన్నవరం శ్రీనివాస్ బొమ్మలు ప్రత్యేక ఆకర్షణ. అలాగే తుమ్మేటి రఘోత్తమరెడ్డి కథల పుస్తకానికి వేసిన పెయింటింగ్ తెలంగాణ సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిఫలించే కళాఖండం. శ్రీనివాస్ వేసిన అపురూపమైన బొమ్మలు ఎన్నో జాతీయ, అంతర్జాతీయ చిత్రకళా ప్రదర్శనాశాలల్లో ఉన్నాయి. శ్రీనివాస్ ఎప్పటికప్పుడు విభిన్నమైన బొమ్మలు వేస్తూ తెలంగాణ చిత్రకళని సుసంపన్నం చేస్తున్నారు.

అహంకారం

మనుషులకు ఆత్మవిశ్వాసం ఉండాలే తప్ప అహంకారం తగదు. అంతా తన వల్లనే సాధ్యమనే భావన కూడదు. ఈ లోకంలో ఒక మనిషి ఉనికి అనేకానేక పరిస్థితుల వల్ల, మనుషుల సహకారం వల్ల మాత్రమే సాధ్యం. కనుక ఏ వ్యక్తి కూడా అంతటికీ తానే మూలమనే అహంకారం ప్రదర్శించకూడదు. ఇది మనిషి వ్యక్తిత్వానికి శోభకరం కాదు. కొంచెం ప్రతిభ, తెలివి వున్నవారు, ఏదో ఒక రంగంలో ప్రజ్ఞను ప్రదర్శించగలిగిన వారు గొప్పలకు పోయి అహంకారంతో వ్యవహరిస్తుంటారు. ఏం చూసుకొని ఈ మిడిసిపాటు అని ఇతరులు ప్రశ్నిస్తారు. ఈరకమైన అహంకార ప్రదర్శన మనిషి పతనావస్థకు దారితీస్తుంది. అందువల్లనే అహంకారం జయించినవారే జీవితంలో రాణిస్తారని తత్వవేత్తలు చెబుతారు. ఇవాళ్టి వ్యక్తిత్వ వికాస నిపుణులు కూడా అదే మాట సూచిస్తున్నారు.

ఒక రంగంలో రాణించగలమన్న ఆత్మవిశ్వాసం, ఆత్మస్థయిర్యం మంచిదే. కానీ తాను మాత్రమే రాణించగలను అనే పొగరు అవాంఛనీయం. దేనినో సాధించామనీ, సంపదల్ని పోగు చేసుకున్నామనీ, తిరుగులేని అధికారం తమ సొంతమనీ, తమంతటివారు ఎవరూ ఉండరని అహంతో వ్యవహరించడం అసంగతం. ఇది విజ్ఞులకు ఒప్పని వ్యవహారం. తమని తాము అధికులమనుకోవడం మంచిది కాదు. ఇది తెలివైనవారికి యశోభూషణం కాదు. గర్వకారణం కాదు. అల్పత్వంగా ఈసడించే ప్రమాదముంది. కనుక ఎంత ఎదిగినా ఒదిగి వుండటం అవసరం. ఈ మహా ప్రకృతి ముందు మానవుడు తన స్థానం ఏమిటో తెలిసి వ్యవహరించాలి.

"అహంకారాన్ని జయించాలనే సిద్ధాంతాన్ని ఎందుకు బోధిస్తున్నానంటే మనుష్యుల ఆత్మలను నాశనం చేయడం కోసం గాక వాటిని కాపాడడం కోసమే. అహంకారాన్ని జయించినవాడు అహంకారానికి దాసుడైన వానికంటే జీవించడానికి మరింత ఎక్కువగా అర్హుడవుతాడు. విజయాలను సాధిస్తాడు. జీవితంలో జయప్రదుడవుతాడు. అహంకారం నుంచి బయటపడినవారు జీవిత సమరంలో పతనం చెందరు. దృఢంగా నిలబడతారు" అని తథాగతుడు చెబుతారు. ఈ వాక్కులు అంగీకారయోగ్యం. అందువల్లనే ఏ తాత్విక చింతన ఏం చెప్పినా అంతిమంగా మనుషులకు అహంకారం తగదన్న మాటలు సత్యం.

ఎంతో ప్రతిభా పాటవం చూపేవారు ఒదిగి వుండటం వల్ల పేరు తెచ్చుకుంటారు. వారి కీర్తి, వారి పని మెచ్చదగిందిగా ఉంటుంది. తమ పని తాము చేయడమే తప్ప, తమ వల్లనే లోకం ఉద్ధరించ బడుతుందన్న రీతిన వ్యవహరించరు. ఈరకమైన వ్యక్తిత్వం మనుషుల ఉదాత్తతకు చిహ్నం. ఎవరు ఏ రంగంలో వున్నా, తమ పనిని తాము సంపూర్ణంగా చేయాలి. పరస్పరం ఆదానప్రదానాలతో కూడిన మానవ సమాజశ్రేయస్సుకు తోడ్పడాలి. ఇది మనుషులుగా తాము నిర్వహించే కర్తవ్యంగా భావించాలి. అహంకారం లేని ఇలాంటి ప్రవర్తన మాత్రమే మనిషి మూర్తిమత్వాన్ని ఇనుమడింపజేస్తుంది.

వెంటాడే వాక్యం

విజ్ఞానం సముద్రం వంటిది. అందులో ముత్యపురాసులు కోకొల్లలు. వాటిని తేగలిగే ప్రతిభావంతులు ఉంటే ఉండవచ్చు. కానీ నేను మాత్రం ఆ సముద్రపు ఒడ్డున గులకరాళ్ళను ఏరే పసివాణ్ణి. – న్యూటన్

ప్రజాశక్తి
సోపతి
ఫిబ్రవరి 1, 2015

లేఖలు 4
సంగీతం సంగీత చక్రవర్తి 5
కవర్‌స్టోరీ ఓ లోకం కోసం పక్షుల అన్వేషణ 6
మన మాణిక్యాలు కవి యోధుడు రావెళ్ల 9
కథ వేలు 10
ప్రత్యేక వ్యాసం
అక్షరాల సంబరం హైదరాబాద్ లిటరరీ ఫెస్టివల్ 12
నెమలీక 14
సీరియల్ ప్రేమ - విప్లవం 16
ఇంటర్వ్యూ ప్రజలు చూస్తూ ఊరుకోరు 18
స్ఫూర్తినిచ్చిన గురువు 19
పురస్కారం సినిమాకి కొత్త నిర్వచనం 20
మలిసంధ్య 22
సోర్స్‌కోడ్
తక్కువ బడ్జెట్ స్మార్ట్‌ఫోన్లు 23
సమీక్షలు
అలనాటి జీవితాన్ని చెప్పే కథలు 24
ఈ వారం కవిత్వం
ఆమె లేని అతడు 26



పర్యావరణంలో వచ్చే మార్పుల కారణంగా అనేకరకాల పక్షిజాతులు అంతరించిపోతున్నాయి. వలసపక్షులకీ, రాబందులకీ స్థానం లేకుండాపోతోంది. ఈ పరిస్థితుల్లో అరుదైన పక్షిజాతుల పరిరక్షణకు సంబంధించిన విశ్లేషణ ఈవారం ముఖచిత్రకథనం.

లేఖలు



నాగోబా జాతర చూసినట్లుంది

ఆదివారం సోపతిలో ఆదిలాబాద్ జిల్లా కేస్లాపూర్‌లో జరిగే నాగోబా జాతర గురించి ఇవ్వడం బాగుంది. అక్కడ జాతరకు ఏర్పాట్లు జరుగుతున్న సందర్భంలోనే సోపతి దాని గురించి ఇవ్వడం సందర్భోచితంగానూ ఉంది. వేలాదిమంది ఎంతో ఇష్టంగా, భక్తి శ్రద్ధలతో జరుపుకునే నాగోబా జాతర, ముఖ్యంగా ఆదివాసీల సంస్కృతికి అద్దంపట్టేలా ఉందన్న విషయాలు నాగోబా కథనం చదవడం ద్వారా బాగా అర్థమైంది. రచయిత మెస్రం మనోహర్‌గారికి మా కృతజ్ఞతలు.

– నారాయణరావు, మెదక్

స్వర మాధుర్యం బాగుంది

ఆదివారం సోపతిలో 'విలక్షణ స్వర మాధుర్యం' శీర్షికన వచ్చిన కె.జె.ఏసుదాసు కథనం చాలా బాగుంది. నిజంగానే ఆయన పాటలు ఎంతో మధురంగా, భావాత్మకంగా ఉంటాయి. కథనం చదువుతుంటే ఆయన స్వరం వింటున్నప్పుడు కలిగిన అనుభూతిని కలిగింది. మేఘ సందేశం చిత్రంలో ఆకాశ దేశాన ఆషాఢ మాసాన అన్నపాట ఆపాత మధురం. అలాంటి అద్భుతమైన గీతాలు ఆలపించిన సంగీత కారుడి గురించి ఇవ్వడం చాలా బాగుంది.

– రవి, వాల్యానాయక్, కర్నల మడుగు తండా, మహబూబ్‌నగర్ జిల్లా

మనిషితనం నచ్చింది

ఆదివారం సోపతిలో మల్లేపల్లి ప్రమోద్ కుమార్ రాసిన 'మనిషితనం' కథ చాలా బాగుంది. తెలంగాణ యాసలో ఉండటమేగాక, పల్లెటూరి జీవన విధానం ఉట్టిపడినట్లుగా కథనాన్ని మలచారు. ఇలాంటివి మరిన్ని రావాలని ఆశిస్తున్నాం.

– సైదులు, నల్గొండ టౌన్

జోక్స్ అదుర్స్

ప్రతివారం జోక్స్ కార్నర్‌తో మమ్మల్ని అలరించే సోపతి చదవడం మాకెంతో ఇష్టం. హాస్యం ఆనందాన్నే కాదు, ఆరోగ్యాన్నీ ఇస్తుంది. కాబట్టి మరిన్ని వెరైటీ జోక్సులు, కార్టున్లు ఇవ్వాలని కోరుకుంటున్నాం.

– రాఘవులు, జ్యోతినగర్, మల్కాజిగిరి, హైదరాబాద్

కవితలు బాగుంటున్నాయి

ఈవారం కవిత్వం శీర్షికన ప్రతివారమూ వస్తున్న కవితలు బాగుంటున్నాయి. ఆశారాజు రాసిన మంచివి కానివన్నీ మంచివే కవిత నాకు బాగా నచ్చింది. కాలం కాలం, కళా శిల్పం కవితలు కూడా బాగున్నాయి.

– కృష్ణ, మరికల్, రంగారెడ్డిజిల్లా

విద్యార్థులకు ఉపయోగపడేలా

ఈవారం సోపతిలో ప్రచురించిన స్టోరీలు నన్ను ఆకర్షించాయి. ముఖ్యంగా తెలకపల్లి రవిగారు రాసిన నేతాజీ మరణంపై వివాదం కూలంకషంగా వివరించి గ్రూప్స్ రాసే విద్యార్థులకు ఉపయోగపడేలా రాశారు. లిటరేచర్‌కు సంబంధించి ఏసుదాసు వ్యాసం కూడా బాగుంది. గత వారాలతో పోలిస్తే ఈ వారం స్టోరీలు కానీ, డిజైనింగ్ కానీ ప్రత్యేకంగా ఉంది. ఈ విధంగానే కొనసాగిస్తే మాబోటి సోపతి అభిమానులు సంతోషిస్తారు.

– వనపర్తి సాగర్, కరీంనగర్

మన జాతీయాలు

చిమ్మట్లు పలికినట్లు

ఎండాకాలం రాగానే కీచురాళ్ళు రొద చేస్తుంటాయి. వీటిని చిమ్మట్లు అంటారు. విజిల్ ఊదినట్లు ఎడతెరిపి లేకుండా చిమ్మట్లు పలుకుతాయి. ఆ రొదను ఆపివేయతరం కాదు, చిమ్మట్లను పట్టుకోలేం గనుక, పైత్యం కప్పుకొని వస్తే, ఎండకు తిరిగి తిరిగి ఇంట్లోకి వస్తే, ఆకలిగా వుంటే కళ్ళకు చీకట్లు వస్తాయి. చెవిలో ఏదో రొద వచ్చినట్లు తోస్తుంది. "అన్నం తినక పరిగడుపున నెత్తిమీదికి పొద్దచ్చేదాకా పనిచేసేవరకు చెవుల చిమ్మట్లు పలికినట్లున్నది" అనటంలో ఈ జాతీయం ప్రయోగం వుంది.

గడ్డికుప్పలో సూది

గడ్డి కుప్పలో సూది దాచినా, పోగొట్టినా, సూదిని దొరికించుకోవటం కష్టం. ఉన్నా లేనట్లే సమయానికి పనికిరాదు. వెదికితే దొరకదు. దొంగల భయానికి బంగారాన్ని భూమిలో దాచేవారు. దాచే సంగతి అందరికీ తెలియనిచ్చేవారు కాదు. ఆవిధంగా ధనం నేల పాలయ్యేది. ఇప్పుడు లభించే భూనిక్షిప్త ధనం అలాంటిదే. పెనం మీద కాలుతుందని పొయిలో దూకినట్లు దొంగలకు చిక్కగూడదన్నదే ముఖ్యం కాదు. అది దాచినవారికి సమయానికి అందుబాటులోకి రావాలి. "మీ నాయన దగ్గర ముల్లె వున్నదని మీరనటమే కాని గడ్డి కుప్పలో సూది తీరు అదెక్కడున్నదో మా అన్నదమ్ములకు ఒక్కనికి కూడా ఇప్పటికీ తెలియదు. అసలు ధనం వున్నదో లేదో దేవుని కెరుక" అనటంలో ఈ జాతీయం వాడకం కనిపిస్తుంది.

ఏనుగెల్లింది తోక చిక్కింది

ఇరుకైన ద్వారం నుంచి ఏనుగు ఎట్లా బైటపడుతుందోనని సందేహిస్తే కొంత ఇబ్బంది అయినా దెబ్బ తగలకుండా ఏనుగు ఈగింది. తోక ఏ చిన్న సందులోనో చిక్కుకుంది. అది సమస్య కాదు. కాదేమోననుకున్న పెద్దమొత్తం పనే పూర్తయింది. తోక చిక్కినట్లుగా ఏదైనా కొరవలుంటే కార్య భంగం కాదు. ఏనుగు ఆకారంతో పోల్చుకుంటే దాని తోక లెక్కలోనిది కాదు. వెయ్యింట ఒక వంతు కూడా వుండదు. పని పూర్తయినట్లే. లెక్కకురాని, గమనించని చిన్న పనులేవో మిగిలిపోయాయి అనటం. ఫైనల్ టచెస్ మాత్రమే మిగిలి వుండటం. మంత్రిగారు గ్రామాన్ని సందర్శిస్తున్నారు. సమయం చేరువవుతుంది. నిర్వాహకుడు హడావిడి చేస్తున్నాడు. వేదిక అలంకరణ చూసి, పనులన్నీ అయినట్లే కదా అని పరామర్శించాడు అలంకారికులను. అందుకు వాళ్ళు తెరలకు కాంటాలు (పిన్నులు) పెట్టే పని కొంత మిగిలిందన్నారు. దాంతో నిర్వాహకుడు "ఫర్వాలేదు. ఏనుగెల్లింది తోక చిక్కింది దాంతో ఇబ్బంది లేదు చేయండి అనటంలో ఈ జాతీయం ప్రయోగం వుంది.

– వేముల పెరుమాళ్ళు

■ సంగీతం

కొమ్మినేని అప్పారావు అంటే ఎవరికీ తెలియకపోవచ్చు కానీ సంగీత దర్శకులు చక్రవర్తి అంటే తెలియని వారు చాల అరుదు. ఈయన దాదాపు 950 చిత్రాలకు పైగా సంగీత దర్శకత్వం వహించారు. వాటిలో కన్నడ, తమిళం, మలయాళం చిత్రాలు కూడా ఉన్నాయి. ఇవే కాకుండా హిందీ చిత్రాలకు బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ కూడా అందించారు. ఒక్క సంగీతంలోనే కాకుండా ఈయనకి పాటలు, కథలు రాయడంలోనూ ప్రవేశం వుంది. 'గోపాలరావుగారి అమ్మాయి, పక్కింటి అమ్మాయి, తేనెటీగ, లాహిరి లాహరి లాహిరిలో..., నిన్నే ప్రేమిస్తా' వంటి చిత్రాల్లో తెరమీద కనిపించారు. 600లకు పైగా డబ్బింగ్ చిత్రాలకు తన గొంతును అరువిచ్చారు చక్రవర్తి. ఈయన సంగీతం అందించిన చిత్రాల్లో 'శారద, ఇదాలోకం, మల్లెపూవు, బలిపీఠం, వేటగాడు, యమగోల, ప్రేమాభిషేకం, జేబుదొంగ, పసివాడి ప్రాణం' వంటి చిత్రాలు సంగీత పరంగా భారీ విజయం సాధించాయి. ఒక్క సంవత్సరంలో 66 చిత్రాలకు సంగీతం అందించిన ఘనత ఈయనకే దక్కుతుంది.

సంగీత 'చక్రవర్తి'

చక్రవర్తి గారి సంగీత ఆణిముత్యాలలో 'మల్లెపూవు' చిత్రంలోని పాటలు మరపురానివి. ఇందులోని అన్ని పాటలు బాగుంటాయి. తమ ప్రేమ ఎంతో స్వచ్ఛమైనదని భావించే వ్యక్తికి తన ప్రేయసి డబ్బుకోసమో, మరి దేనికోసమో ప్రాణప్రదంగా ప్రేమించిన తనని విడిచి వెళ్ళిపోతే ఆ జతగాడి బాధ వర్ణనాతీతం. ఇక కనిపించదనుకున్న ఆమె వేరొకరితో ఎదురుపడితే... ప్రేమ చేసిన గాయం మళ్లీ రేగుతుంది. శోభన్‌బాబు, లక్ష్మి, జయసుధ నటించిన 'మల్లెపూవు' చిత్రంలోని "మరుమల్లియ కన్నా తెల్లనిది, మకరందం కన్నా తీయనిది మన ప్రణయం అనుకుని మురిసితిని, అది విషమని చివరకు తెలిసినది". ఆరుద్ర సాహిత్యం అందించిన ఈ పాటను బాలసుబ్రహ్మణ్యం గానం చేశారు. ఇదే చిత్రంలో వేటూరి రచనకు సుశీల గానం చేసిన మరో పాట "చిన్న మాట... ఒక చిన్న మాట", ఇందులోనిదే వాణీ జయరాం ఆలపించిన "నువ్వు వస్తావని ఆశగ చూసేనయ్యా కృష్ణయ్యా..." పాటలు మళ్లీ మళ్లీ వినాలనిపిస్తాయి.

నాయకుడికి ఎక్కడున్నా నాయకత్వ లక్షణాలు పోవు. అందరినీ కూడగట్టుకోవడం, అన్యాయమనిపిస్తే ఎదిరించడం అతని సహజ లక్షణం. 'యమగోల' చిత్రంలో సరదాగా సాగే సన్నివేశంలో ఎన్టీఆర్ యమలోకంలో యమభటుల పని విధానానికి, యముని నిరంకుశ పాలనకి నిరసనగా పాడే పాట "సమరానికి నేడే ప్రారంభం... యమరాజుకు మూడెను ప్రారబ్దం, నరకలోకమున కార్మిక శక్తికి తిరుగులేదని చాటిద్దాం" శ్రీశ్రీ రాసిన ఈ పాటని బాలసుబ్రహ్మణ్యం పాడారు. ఇందులోనే మరో పాట "ఆడవె అందాల సురభామిని పాడవె కళలన్ని ఒకటేనని" పాటని బాలు, పి.సుశీల పాడారు.

స్త్రీలను గౌరవించడం మన సాంప్రదాయం అని ఆర్టీసీ బస్సుల దగ్గర్నుంచి పార్లమెంటు సీట్ల రిజర్వేషన్ వరకు అనేక రకాలుగా కీర్తిస్తూనే, మరోపక్క ఆమెను విలాస వస్తువుగా మార్చేస్తున్నారు. పురాణాలు మొదలుకుని నేటి విద్యార్థుల వరకు ఎందరో మహిళని ఏదో ఒక రకంగా కామెంట్లు చేయడం, ఏడిపించడం, హింసించడం వంటివి చూస్తున్నాం, వింటున్నాం, చదువుతున్నాం. అలాంటి వాళ్ళకి స్త్రీ ఔన్నత్యం తెలిపే పాట 'ప్రతిఘటన' చిత్రంలోని "ఈ దుర్యోధన దుశ్శాసన దుర్వినీతి లోకంలో రక్తాశ్రువులు చిందిస్తూ రాస్తున్నా శోకంతో మరో మహా భారతం... ఆరవ వేదం.. మానభంగ పర్వంలో మాతృహృదయ నిర్వేదం". వేటూరి సాహిత్యం అందించిన ఈ పాటను ఎస్.జానకి పాడారు. ఓ సారి ఈ పాట గురించి చెప్తూ తాను రాసిన పాటల్లో అత్యంత ప్రయోజనకరమైన పాట ఇదే అని వేటూరి అన్నారు.

డబ్బు జీవితాల్ని మార్చేస్తుంది. కుటుంబాల్ని విడదీస్తుంది. తల్లిదండ్రులు, పిల్లల మధ్య చిచ్చు పెడుతుంది. నాది, నేను అనుకుంటే ఏ ఇద్దరి మధ్యా సఖ్యత ఉండదు. కలిసి ఉండలేరు. సంచారం అనే చదరంగంలో స్వార్థమనే ఎత్తు వేస్తే మిగతావారు ఎలా చిత్తయిపోతారో, ఆ సంసారం ఎలా ముక్కలయిపోతుందో తెలిపే చిత్రం 'సంసారం ఒక చదరంగం'. ఈ చిత్రంలో వేటూరి రాసిన పాట "సంసారం ఒక చదరంగం అనుబంధం ఒక రణరంగం... స్వార్థాల మత్తులో సాగేటి ఆటలో ఆవేశాలు రుణపాశాలు తెంచే వేళ్ళలో... గుండెలే బండగా మారిపోయేటి స్వార్థం, తల్లిని తాళిని డబ్బుతో తూచు బేరం"

'బలిపీఠం' చిత్రంలో దేవులపల్లి కృష్ణశాస్త్రి రచనకు బాల సుబ్రహ్మణ్యం, సుశీల పాడిన పాట "కుశలమా నీకు కుశలమేనా.. మనసు నిలుపుకోలేక మరీ మరీ అడిగాను అంతే అంతే అంతే...". 'ప్రేమ తరంగాలు' చిత్రంలో "మనసు ఒక మందారం, చెలిమి తన మకరందం ఆ మధురిమకు పులకించే బ్రతుకు ఒక మధుమాసం", 'శారద' చిత్రంలో వి.రామకృష్ణ పాడిన పాట "శారదా నను చేరవా ఏమిటమ్మా సిగ్గు ఎరుపెక్కే లేత బుగ్గ". ఇదే చిత్రంలో దాశరథి రచించిన "వ్రేపల్లె వేచెను, వేణువు వేచెను వనమంత వేచేనురా, నీ రాకకోసం నిలువెల్ల కనులై ఈ రాధ వేచేనురా" పాటను పి.సుశీల గానం చేశారు. 'మగ మహారాజు' చిత్రంలో "నీ దారి పూల దారి పోవోయి బాటసారి నీ ఆశలే ఫలించగా మోగించు విజయభేరి", 'పదహారేళ్ళ వయసు' చిత్రంలో ఎస్. జానకి పాడిన "సిరిమల్లె పువ్వా చిన్నారి చిలకమ్మా నా వాడు ఎవరే నా తోడు ఎవరే... ఎన్నాళ్ళకొస్తాడే", 'జ్యోతి' చిత్రంలో ఆత్రేయ రచనకి బాలు, జానకి పాడిన పాట "సిరిమల్లె పూవల్లె నవ్వు చిన్నారి పాపల్లె నవ్వు, చిరకాలముండాలి నీ నవ్వు చిగురిస్తూ వుండాలి నా నవ్వూ నా నువ్వు"

ఇలా ఎన్నో పాటలు.... చక్రవరి కూర్చిన బాణీలన్నీ సంగీత పరంగా మెలోడిగా ఉంటూనే ఫాస్ట్‌బీట్‌గా కూడా అనిపిస్తాయి. కనుకనే తెలుగు చిత్రసీమలో ఆయన ఎప్పటికీ సంగీత 'చక్రవర్తే'.

- బి.మల్లేశ్వరి

■ కవర్ స్టోరీ

ఓ లోకం కోసం పక్షుల అన్వేషణ

సాయంసంధ్యలో ఆకాశంలో రెక్కలాల్లర్చుతూ ఎగురుతూ వెళ్ళే పక్షుల సమూహాల్ని చూడటం అపురూప అనుభవం. గుంపుగుంపులుగా పక్షులు కనిపించడం మనోహర దృశ్యం. రకరకాల పిట్టలు, వాటి కిచకిచలు విని ఎంత కాలమైందో కదా! పట్టణాల్లో, నగరాల్లోనే కాదు పల్లెల్లోనూ పక్షులు కనిపించడం అరుదయిపోయింది. కాలానుగుణంగా వేల కిలోమీటర్ల దూరం నుంచి వలసవచ్చే పక్షులసంఖ్య కూడా పెద్దఎత్తున తగ్గింది. చూడటానికి అందంగా, సున్నితంగా వుండే సీతాకోక చిలుకలు కూడా పెద్దగా కనిపించడం లేదు. నిజానికి సీతాకోకచిలుకలు ప్రపంచంలోని అనేక ఇతర జీవుల కన్నా శక్తివంతమైనవి. కానీ ఉత్తర ఆఫ్రికా, ఉత్తర యూరప్‌లలో కనపించే 35 రకాల సీతాకోక చిలుకలు నిశ్శబ్దంగా ఈ లోకం నుంచి అదృశ్యమయ్యాయి.

దసరా నాడు పాలపిట్టను చూడటం శుభసూచకమని తెలంగాణ ప్రజలు భావిస్తారు. సూర్యాపేట లాంటి పట్టణాల్లో జమ్మిగడ్డ పరిసరాలు దాటి వెళితే పాలపిట్టలు విరివిగా కనిపిస్తాయి. ఇంకా చాలా పల్లెల్లో, పట్టణాల్లో పాలపిట్టలు ఎక్కువగానే ఉండేవి. కానీ సెల్‌టవర్ల మూలంగా అనేక పిట్టల మాదిరిగానే వాటి సంఖ్యా తగ్గుముఖం పట్టింది. కొన్ని ప్రాంతాల్లో చిలుకజోస్యం వారు బోనులో పెట్టి చిలుకను చూపినట్లు, పాలపిట్టను కూడా బోనులో పెట్టి చూపించే గడ్డుకాలం వచ్చింది. చెరువులున్న చోట కొంగలు కనిపించేవి. కానీ కొంగలు కనిపించడం కూడా అరుదయి పోయింది. ప్రపంచవ్యాప్తంగా రకరకాల పక్షిజాతులు అంతర్ధానమైపోతున్నాయి. వలసపక్షులు మారిన పరిస్థితులలో తమ ఉనికి కోసం అల్లాడుతున్నాయి. అందువల్లనే తమ కోసం ఓ లోకాన్ని సృష్టించుకోవాల్సిన దుస్థితిలోకి పక్షుల్ని నెట్టివేసింది ఆధునిక సమాజం.

మన దేశంలోనే కాదు మొత్తం ప్రపంచ దేశాల్లో అనేకరకాల జాతులకు చెందిన పక్షులు ఉనికిలో లేకుండా పోతున్నాయి. అరుదైన పక్షిజాతులు సంపూర్ణంగా అదృశ్యమవుతున్నాయి. మరికొన్ని పక్షిజాతులు అంతర్ధానమయ్యే ప్రమాదకర పరిస్థితుల్లోని నెట్టివేయబడుతున్నాయి. ఉదాహరణకు మన దగ్గర ఒకప్పుడు కనిపించే గద్దలు కూడా ఇప్పుడు కనిపించడం లేదు. ఇక రాబందుల సంఖ్య బాగా తగ్గింది. జీవవైవిధ్యం భద్రంగా ఉండాలంటే ప్రతి జంతువు, ప్రతి పక్షి ఉనికిలో ఉండాలి.

వెయ్యి జాతుల అంతర్ధానం

దాదాపు పదిహేను కోట సంవత్సరాల కిందట ఈ ధరణిపై జంతు పరిణామక్రమంలో భాగంగా పక్షులు ఆవిర్భవించాయి. ఒక అంచనా ప్రకారం మొదట్లో 8500 జాతుల పక్షులు ఉనికిలో ఉండేవి. కానీ వాటిలో దాదాపు వెయ్యిరకాల జాతుల పక్షులు అంతర్ధానమయ్యాయి. వాటి జాడలేకుండా పోయింది. మరీ ముఖ్యంగా ఇరవయ్యో శతాబ్దిలో పారిశ్రామిక రంగంలో వచ్చిన మార్పులు, అభివృద్ధి విధానాల్లోని అపసవ్యతల కారణంగా వాతావరణం కాలుష్యానికి లోనయ్యింది. ఈ కాలుష్యం ధాటికి తట్టుకోలేక క్రమక్రమంగా కొన్నిరకాల పక్షులు ఉనికిలో లేకుండా పోతున్నాయి. మరికొన్ని రకాల పక్షుల మనుగడ ప్రమాదకర పరిస్థితిలో పడింది. దీనిని దృష్టిలో ఉంచుకొని మొత్తం ప్రకృతిని, ప్రకృతిలోని జీవ వైవిధ్యాన్ని సంరక్షించుకునే లక్ష్యంతో 1948 అక్టోబర్‌లో ఫ్రాన్స్‌లో జరిగిన ఒక అంతర్జాతీయ సమావేశంలో 'ఇంటర్నేషనల్

యూనియన్ ఫర్ ది ప్రొటెక్షన్ ఆఫ్ నేచర్' (ఐయుపిఎన్) అనే సంస్థ ఏర్పడింది. ఈ సంస్థ కార్యకలాపాలు విస్తృతమైనవి. అందులో భాగంగా పక్షిజాతుల సంరక్షణకు, పరిరక్షణకు పెద్దఎత్తున పనిచేస్తోంది. ఈ సంస్థ మొట్టమొదటిసారిగా ప్రపంచంలోని పక్షి జాతుల మదింపును 1988లో ప్రారంభించింది. దీనికి 'బర్డ్ లైఫ్ ఇంటర్నేషనల్' చొరవ చూపింది. ఇది ప్రమాదకర పరిస్థితులలో పడ్డ పక్షుల జాబితాను తయారు చేసింది. దానిని 'రెడ్‌లిస్ట్' అంటారు.

పదిదేశాల్లో పక్షుల ఉనికి ప్రమాదకరం

బర్డ్ లైఫ్ ఇంటర్నేషనల్ వారు రూపొందించిన 'రెడ్‌లిస్ట్' జాబితా ప్రకారం అత్యధికంగా పదిదేశాల్లో కొన్నిరకాల పక్షుల ఉనికి ప్రమాదంలో పడింది. సంపూర్ణంగా అంతర్ధానమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ పది దేశాల్లో 141 జాతులతో బ్రెజిల్ తొలిస్థానంలో వుంది. అలాగే ఇండోనేషియా, పెరూ, చైనా మెయిన్‌లాండ్, ఫిలిప్పీన్స్, కొలంబియా, ఇండియా, ఈక్వెడార్, అమెరికా, న్యూజిలాండ్ దేశాలున్నాయి. ఒక అంచనా ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం 9856 రకాల పక్షి జాతులుండగా వాటిలో 2061 జాతులకు చెందిన పక్షులకు ముప్పు పొంచివుంది. 190 జాతుల పక్షులు మరింత ప్రమాదంలో పడ్డాయి. వీటి సంరక్షణకు కృషి చేయాలని ఆయాదేశాల ప్రభుత్వాలకు ఐయుపిఎన్ విజ్ఞప్తి చేసింది.

ఎందుకీ ప్రమాదకర పరిస్థితి?

గ్లోబల్ వార్మింగ్ కారణంగా పక్షుల ఉనికి ప్రమాదంలో పడిందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. పర్యావరణ కాలుష్యం పక్షుల సందడినీ, మనుగడనీ దెబ్బతీసింది. ప్రపంచవ్యాప్తంగా అనుసరిస్తున్న అభివృద్ధి విధానాల వల్ల అడవులు తరిగిపోతున్నాయి. సముద్రాలు, నదులు, చెరువులు, కుంటలు కలుషితమయి పోతున్నాయి. వర్షాభావం, అతివృష్టి కారణంగా వాతావరణంలో పెనుమార్పులు వచ్చాయి. ఆ మార్పుల్ని తట్టుకొని నిలవగలిగే శక్తి లేని అరుదైన పక్షి జాతులు ప్రమాదంలో పడ్డాయి. వేటగాళ్ళ బారిన పడటం వల్ల కూడా కొన్నిరకాల పక్షులు మనుగడ సాగించలేకపోతున్నాయి. ఇది హిమాలయాల్లో, ఈశాన్య భారతంలో ఉన్న పరిస్థితి. హిమాలయ పర్వత సానువుల్లో ఒకప్పటి పర్యావరణంలో మార్పులు వచ్చాయి. అక్కడ కూడా అభివృద్ధి పేరుతో అనుసరిస్తున్న విధానాల కారణంగా వాతావరణంలో అసమతుల్యం ఏర్పడింది. రకరకాల కాలుష్యాలు జీవవైవిధ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. ఎరువులు, రసాయనాల వాడకం వల్ల పంటపొలాల్లో, చెరువుల్లో దొరికే ఆహారం మీద ఆధారపడి వున్న పక్షుల ఉనిక్కి ముప్పు వాటిల్లింది. ఆకాశంలో వాయు కాలుష్యం వల్ల పక్షులకు ఊపిరాడని స్థితి ఏర్పడింది. ఈ కారణంగా పక్షులు సుభిక్షంగా లేవు. ఇక వేటగాళ్ళ సంఖ్య పెరిగింది. అరుదైన పక్షుల్ని వేటాడే ధోరణి తీవ్రమైంది. ఇవన్నీ కలిసి పక్షులది దిక్కు లేని పరిస్థితి అయింది.

టాప్‌టెన్‌లో భారతదేశం

ఒకనాడు అందమైన పక్షిజాతుల ఆవాసం భారతదేశం. కానీ ప్రమాదకర పక్షిజాతులు ఎక్కువగా వున్న టాప్ టెన్ దేశాల్లో భారతదేశం కూడా చేరింది. దాదాపు 80 రకాల పక్షిజాతులు ఉనికిలో లేకుండా పోయే పరిస్థితులు దాపురించాయి. అనేకానేక పక్షిజాతుల సుందర ఆవాసంగా వర్ధిల్లిన భారతదేశంలో పక్షులకు ఉనికి లేని పరిస్థితులు ఏర్పడ్డాయి. దేశంలో దాదాపు 1200కి పైగా జాతులకు చెందిన పక్షులు ఉన్నాయి. వాటిలో అనేకం దుర్బల జాతి విభాగంలో, సంక్లిష్ట ప్రమాద జాబితాలో,

పక్షుల సంరక్షణ చట్టాలు

రకరకాల పక్షులు, కొంగలు, హంసలు, రాబందులు, గద్దలు, సీతాకోకచిలుకలు, పిచ్చుకలు ఇతర జంతు వృక్ష జాలాలతోపాటు మనుగడ సాగించాలంటే ప్రభుత్వాలు, ప్రజలు చైతన్యయుతంగా వ్యవహరించడం అవసరం. జీవవైవిధ్యంతోనే సకల జీవరాశులు ఉనికిలో ఉండగలవు. పిచ్చుకలు, జంతువులు, వృక్షాలు లేకుండా మనుషులు మాత్రమే జీవించలేరు. అందుకని పక్షిజాతుల సంరక్షణకు చట్టాలు ఉండాలి. వాటిని కచ్చితంగా అమలు చేయాలి. విశాఖ వద్ద డాల్ఫిన్ నేచర్ కన్సర్వేషన్ సొసైటీ రాచహంసల సంరక్షణకు, సీతాకోక చిలుకల కోసం కొన్ని చర్యలు తీసుకుంది. అలాగే అంతరిస్తున్న పక్షుల్ని రక్షించేందుకు కొన్ని దేశాలు చట్టాలు చేశాయి. అమెరికాలో పక్షుల సంరక్షణ చట్టాల్ని చేసి అమలు చేయడం వల్ల పక్షులు నశించిపోవడం తగ్గింది. జంతు పరిరక్షణ, సంరక్షణ కోసం పార్కులు ఏర్పాటు చేసినట్టే పక్షుల సంరక్షణకు పథకాలు రూపొందించి అమలు చేయాలి. పక్షులను వేటాడకుండా వేటాడకుండా జాగ్రత్త పడాలి. పక్షుల్ని రక్షించుకోవడమంటే ఈ లోకాన్ని కాపాడుకోవటమే అనే స్పృహ ఏర్పడాలి. వలసపక్షులు, మన దగ్గర ఆవాసముండే పక్షులు మొత్తంగా ప్రకృతి మనుగడలో భాగం. ప్రకృతి కొనసాగింపునకు దోహదం చేస్తున్నాయి. దీనిని దృష్టిలో వుంచుకొని పక్షుల సంరక్షణకోసం పాటుపడాలి. వలసపక్షుల సంఖ్య తగ్గకుండా చూసుకోవాలి. వలసపక్షులకు సైతం ఆయా ప్రాంతాలు సరైన ఆవాసంలా పెంపొందాలి. కనుక చెరువులు, సరస్సులు, అభయారణ్యాలు కాలుష్యం బారిన పడకుండా జాగ్రత్త వహించాలి. అడవుల్ని, అటవీ ప్రాంతాల్లోని జంతువుల్ని, పక్షుల్ని వేటగాళ్ళ బారినుంచి కాపాడాలి. ఈవిధమైన రక్షిత చర్యలు మాత్రమే పక్షుల మనుగడకు తోడ్పడతాయి. అప్పుడే పక్షులు, మనుషులు క్షేమంగా ఉంటారు.

అత్యంత వేగంగా అంతర్థానమయ్యే వాటి జాబితాలోనూ ఉన్న పక్షిజాతులు అనేకం వచ్చి చేరుతున్నాయి. ముఖ్యంగా గులాబిరంగు మెడగల బాతు, సైబేరియన్ కొంగ, సరస్‌కొంగ, గ్రేట్ ఇండియన్ అడవికోడి, పొడవు ముక్కు గల రాబందులు, అడవుల్లో ఉండే గుడ్లగూబలు, బెంగాల్ ఫ్లోరిసియన్, మరికొన్నిరకాల వలసపక్షులు పూర్తిగా అంతర్థానమయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. అందువల్ల వీటి సంరక్షణకు గట్టి చర్యలు తీసుకోవాల్సి వుంది. 2013 డిసెంబర్‌లో అంతర్జాతీయ ప్రకృతి పరిరక్షణ సంస్థ (ఐయుసిఎన్) విడుదల చేసిన నివేదిక ప్రకారం భారతదేశంలో పదిహేను రకాల పక్షిజాతులు సంక్లిష్టమైన ప్రమాదకర పరిస్థితుల్ని ఎదుర్కొంటున్నాయి.

అభివృద్ధి పేరిట అనుసరిస్తున్న విధానాలు ఈ స్థితికి ప్రధాన కారణం. అడవుల నరికివేత, పంటల విధానాల్లో మార్పులు, ముఖ్యంగా వాణిజ్య పంటలు పెరగడం, గనుల తవ్వకాలు, జలవిద్యుత్ ప్రాజెక్టులు, విద్యుత్ లైన్లు, టర్బయిన్లు, సెల్ టవర్లు విచ్చలవిడిగా పెరగడం... వీటన్నిటి వల్ల ఏర్పడుతున్న పర్యావరణ కాలుష్యం కారణంగా పక్షుల పునరుత్పత్తి తగ్గింది. కొన్నిరకాల పక్షులు ఈ స్థితిలో మనుగడ సాగించలేక పూర్తిగా అదృశ్యమవుతున్నాయి. పర్వత సానువుల్లో ఉండే పక్షులు, పల్లెల్లో కనిపించే పిచ్చుకలు, పొలాలు, తోటల వెంబడి ఎగిరే రకరకాల సీతాకోక చిలుకలు కూడా కనిపించకుండా పోతున్నాయి.

రాబందులకు ముప్పు

మనదేశంలో రాబందులు పూర్తిగా అంతరించిపోయే ప్రమాదముందని ముంబయికి చెందిన 'నేచురల్ హిస్టరీ సొసైటీ' పత్రిక హెచ్చరించింది. వీటి సంఖ్య గత ఇరవై సంవత్సరాలుగా వేగంగా తగ్గుతోంది. పరిస్థితి ఇలాగే ఉంటే మరో పదేళ్ళ తర్వాత రాబందులు కనిపించని పరిస్థితి ఏర్పడుతుందని ఆ పత్రిక తెలియజేసింది. పొడవుముక్కు, మృదు నాసిక గల రాబందులు బాగా తగ్గిపోతున్నాయి. దేశం మొత్తమ్మీద మూడురకాల జాతులకు చెందిన రాబందులున్నాయి. కానీ వేటాడి చంపే ధోరణి వాటి ఉనికిని ప్రశ్నార్థకం చేసింది. అలాగే వాతావరణంలో వస్తున్న మార్పుల ప్రభావం మరోకారణం.

రాబందులు మాత్రమే కాదు అనేకరకాల వలసపక్షులు అంతరించిపోతున్నాయి. వీటిని కాపాడుకోడానికి ప్రయత్నపూర్వక చర్యలు తీసుకోవాలి. పక్షుల ఆవాసాలైన చెట్ల పరిరక్షణకు చర్యలు చేపట్టాలి. తూర్పు గోదావరి జిల్లాలోని రాజమండ్రి నగరానికి పదిహేను కిలోమీటర్ల దూరంలోని పుణ్యక్షేత్రం గ్రామానికి ఏటా ఆస్ట్రేలియా పక్షులు వలసవచ్చి వెళుతుంటాయి. నాలుగు నెలలు విడిది చేసి తమ సంతానాన్ని వృద్ధి చేసుకుంటాయి. అయితే అక్కడ పర్యావరణానికి, ప్రకృతికి విరుద్ధమైన చర్యలు తీసుకోకుండా జాగ్రత్త పడుతుంటారు. వలసపక్షుల నివాసమైన చెరువులు కలుషితం కాకుండా చూసుకుంటారు. కనుక అక్కడికి వచ్చే పక్షులకు రక్షణ వుంది. ఇది అక్కడి ప్రజల చైతన్యం వల్ల సాధ్యమైంది. ఇదే చైతన్యంతో విభిన్న ప్రాంతాల ప్రజలు వ్యవహరించాలి. అప్పుడే పక్షుల సంరక్షణ సాధ్యం.

హిమాలయాల్లో, పశ్చిమ కనుమల్లో జరుగుతున్న అటవీ విధ్వంసం, పర్యావరణానికి అనువుకాని అభివృద్ధి విధానాల వల్ల అరుదయిన పక్షులు ఈలోకంలో కనిపించకుండా పోతున్నాయని బాంబే నేచురల్ హిస్టరీ సొసైటీ వారి అధ్యయనాలు చెబుతున్నాయి. మధ్యభారతంలో అటవీ విధ్వంసం తీవ్రంగా వుంది. కనుక అక్కడ అడవిని అంటిపెట్టుకొని వుండే అనేకరకాల పక్షుల ఉనికి ప్రమాదంలో పడింది.

వన్యప్రాణి సంరక్షణ చట్టాలున్నా వాటిని వేటగాళ్ళు పట్టించుకోవడం లేదు. స్మగ్లర్ల తాకిడికి అడవుల్లోని వందలాది వృక్షాలు కూలిపోతున్నాయి. అడవుల చెంతన ఉండే ఆవాసాలు కూడా చెదిరిపోతున్నాయి. ఇక పల్లెల్లో వ్యవసాయ విధానాలలో రసాయనిక ఎరువులు, క్రిమి సంహారక మందుల వాడకం పెరిగింది. అందువల్ల పల్లెల్ని అంటిపెట్టుకొని వుండే పక్షులు అంతర్థానమవుతున్నాయి. సెల్‌టవర్ల రేడియేషన్ పక్షుల ఉనికిని ప్రశ్నార్థకం చేసింది. ఇదివరకులా పల్లెల్లో ఆకాశంలో గద్దలు కూడా తిరుగాడటం లేదు. జల వాయు కాలుష్యాల వల్ల పక్షులు బతకలేకపోతున్నాయి.

తగ్గుతున్న వలసపక్షులు

శీతాకాలంలో దాదాపు 3500 మైళ్ళ దూరం నుంచి వలసపక్షులు రాజస్థాన్‌లోని జాతీయపార్కుకు వస్తుండేవి. కానీ ఇటీవలి సంవత్సరాల్లో వలసపక్షులు రావడమే అరుదయింది. అక్కడే కాదు, పులికాట్, కొల్లేరు సరస్సుల చెంతకు కూడా వలసపక్షులు రావడం ఆనవాయితీ. ఇప్పుడు ఆ పరిస్థితులు కనిపించడం లేదు. ప్రపంచవ్యాప్తంగా అన్నిచోట్లకు వలసపక్షుల రావడం బాగా తగ్గింది. వివిధ దేశాల సరోవర తీర ప్రాంతాలకు, నదీతీర ప్రాంతాలకు పక్షులు వలస రావడం ఒకనాటి సంప్రదాయం.

మన దగ్గర పులికాట్ సరస్సు, నేలపట్టు అభయారణ్యాల్లోకి శతాబ్దాలుగా వలసపక్షులు సంతానోత్పత్తికి వచ్చేవి. గత రెండు దశాబ్దాలుగా ఇలా వచ్చే పక్షుల సంఖ్య తగ్గింది. ఇదివరలో సైబీరియా, మలేషియా తదితర దేశాల నుంచి దాదాపు 45రకాల పక్షులు వలస వచ్చేవి. ఫెలికాన్, ఫ్లెమింగో, ఎర్రకాళ్ళ కొంగలు, నత్తగుల్ల కొంగలు, నారాయణ పక్షులు, షావలర్ పక్షులు మరికొన్ని రకాల జాతులకు చెందిన పక్షులు ఎక్కువగా వచ్చేవి. కానీ క్రమంగా ఈరకమైన వలసపక్షుల సంఖ్య తగ్గింది. ఒకప్పుడు లక్షల సంఖ్యలో వచ్చే పక్షులు ఇప్పుడు వేల సంఖ్యకు తగ్గింది. పక్షుల సంతానోత్పత్తికి శబ్దకాలుష్యం ప్రమాదకరంగా పరిణమించింది. అలాగే మరబోట్లతో చేపల వేట కారణంగా పక్షులు ప్రమాదంలో పడ్డాయి. ఇక్కడికి వచ్చే పక్షుల్ని దేవతాపక్షులుగా అభివర్ణించేవారు. కానీ ఇవాళ ఆ దేవతలు దిక్కులేనివారయ్యారు. కాలుష్యానికి తట్టుకోలేక కునారిల్లిపోతున్నారు. కనుకనే పులికాట్ సరస్సు,

నేలపట్టు అభయారణ్యాల్ని పక్షి రక్షిత కేంద్రాలుగా ప్రకటించి పక్షుల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని పర్యావరణవేత్తలు కోరుతున్నారు.

వాతావరణంలో మార్పులు

వన్యప్రాణి సంరక్షణకు, పక్షుల మనుగడకు అనుకూలంగా వ్యవహరించాలన్న దృక్పథం పాలకులకు ఉండాలి. మన అభివృద్ధి విధానాలు ప్రకృతిలోని జీవవైవిధ్యానికి భంగం కలగకుండా ఉండాలన్న చైతన్యం అవసరం. ఇప్పటికే గ్లోబల్ వార్మింగ్ కారణంగా వాతావరణంలో తీవ్రమైన మార్పులు వాటిల్లాయి. జీవన వైవిధ్యానికి వినాశనంగా పరిణమించాయి పరిస్థితులు. జీవజాతుల మనుగడ వాటి స్వయంశక్తిమీద, ప్రకృతిలోని జీవావరణం మీద ఆధారపడి వుంది. అందువల్ల భూతాపం పెరగడం కొన్నిరకాల వన్యప్రాణులకు, జంతుజాలాలకు సరిపడదు. గ్లోబల్ వార్మింగ్ వల్ల హిమాలయాల్లోని మంచు పర్వతాలే కరిగిపోతున్న వాస్తవం చూస్తున్నాం. అడవులు మోడువారిపోతున్న దృశ్యం తెలుస్తూనే వుంది. ఈ పరిస్థితుల్లో పక్షులు మనుగడ సాగించడం అంత సులువు కాదు. కనుక భూతాపం పెరగకుండా చూసుకోవాలి. ప్రకృతిలోని వైవిధ్యాన్ని కాపాడాలన్న చైతన్యం అవసరం. దీనికి అనువైన చర్యలు అన్నిదేశాల ప్రభుత్వాలు తీసుకోవాలి. వాతావరణ మార్పులు నెమ్మదించకపోతే ఈ శతాబ్ది అంతానికి అనేకరకాల పక్షులు పూర్తిగా అంతర్థామవుతాయని ప్రకృతి సంరక్షణ స్వచ్ఛంద సంస్థల అధ్యయనాలు

హెచ్చరిస్తున్నాయి. సముద్ర తీర ప్రాంతాలు, కొండలు, లోయలు, అడవులను కాపాడుకోవాలి. వనరులన్నిటిని కొల్లగొట్టి మనుషులు మాత్రమే సుభిక్షంగా ఉండాలనుకంటే కుదరదు. అందుకని వృక్ష జంతుజాలాల మనుగడకు ముప్పు వాటిల్లని రీతిలో అభివృద్ధి విధానాలు ఉండాలి. జీవవైవిధ్యం కొనసాగేలా మానవ జీవనశైలి మెరుగు కావాలి. ప్రకృతి సమ్మిళితంగా ఉండాలి. ప్రకృతిని ఎదిరించి మానవాళి మనుగడ సాగించలేదు.

ఆర్కిటికా, అంటార్కిటికా ఖండాల్లో ఉత్తర అమెరికా, మధ్యయూరప్, ఆస్ట్రేలియా, ఆసియాలోని కొన్నిదేశాల్లో అరుదైన పక్షి జాతుల అంతర్థానంపై ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తం చేసింది. పక్షిజాతులకు సముద్ర ఆహారం అంతరించిపోవడంపై స్పందించింది. వలసపక్షుల జీవనానికి ముప్పు ఏర్పడటం మానవాళికి క్షేమకరం కాదని చెప్పింది. ప్రకృతిలో ప్రతి జీవికి మనుగడ సాగించే హక్కుంది. దీనిని గుర్తించి వ్యవహరించాల్సిన అవసరముంది. దీనికి అనుగుణంగా ఈ లోకం పక్షుల ఆవాసంగా ఉండేలా ప్రభుత్వాలు వ్యవహరించాలి. పక్షుల్ని కూడా మ్యూజియంలో చూసే పరిస్థితులు ఏర్పడకుండా జాగ్రత్తపడాలి. పక్షులు లేని లోకాన్ని ఊహించలేం. తమ నివాసానికి మరో లోకం సృష్టించుకోవడం పక్షులకు సాధ్యమవుతుందా లేదా అన్నది ప్రశ్న కాదు. పశుపక్ష్యాదులు లేకుండా మానవాళి మనుగడ సాగించడం సాధ్యమా అని ప్రశ్నించుకోవాలి. అందువల్ల ప్రకృతికి, పర్యావరణానికి ముప్పు వాటిల్లని రీతిలో జీవన విధానాల్ని అనుసరించాలి. పక్షులకు సైతం ఈ లోకం నివాసయోగ్యం కావాలి. ఇది ప్రకృతికీ, పక్షులకీ, మనుషులకీ శ్రేయస్కరం.

- కుమార్

■ **మన మాణిక్యాలు**

కవి యోధుడు రావెళ్ల

"నా తల్లి తెలంగాణరా! వీరులకు కాణాచిరా" అంటూ ఇరవై సంవత్సరాల ప్రాయంలోనే తెలంగాణ 'మాతృగీతం' ఆలపించిన కవి యోధుడు రావెళ్ళ వెంకట రామారావు 1924 జనవరి 31న ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం గోకినేపల్లిలో జన్మించారు. ఉన్నత రైతు కుటుంబంలో జన్మించినా పేదలు, బడుగు ప్రజల పక్షాన నిలబడి సాయుధ పోరాటం సల్పాడు. పద్నాలుగు ఏళ్ళ వయసులోనే ఆంధ్ర మహాసభ సభ్యునిగా చేరి సమీప గ్రామాల్లో దళాలు ఏర్పాటు చేసి ఉద్యమ నాయకుడైనాడు.

నిజాం ప్రభుత్వ కిరాతక చర్యలను ప్రతిఘటించిన రావెళ్ళ తుపాకీ గుళ్ళకు గురి అవడమే కాక నాలుగున్నర సంవత్సరాలు రాష్ట్రంలోనే కాక మన దేశంలోని వివిధ ప్రాంతాల జైళ్ళలో బందీయై చిత్రహింసలు అనుభవించాడు. జైళ్ళలో ఉన్నప్పుడే పలువురు నాయకులతో ఆయనకు పరిచయాలు కలిగినాయి. సుప్రీంకోర్టులోని వాదనల్లో అసత్యాలు పలుకుతున్న న్యాయవాదులను చూసి గోడపై ఉన్న గాంధీ పటాన్ని వెనుకవైపు తిప్పి మాట్లాడమని గర్జించి 'తెలంగాణ షేర్'గా ప్రశంసలు అందుకున్నాడు. రాహుల్ సాంకృత్యాయన్ తెలంగాణ రాష్ట్ర పరిశీలనకు వచ్చినప్పుడు ఆయన వెంట తిరిగాడు.

జైలులో ఉన్నప్పుడే హిందీ, సంస్కృతం, ఇంగ్లీషు భాషలు అభ్యసించిన రావెళ్ళ గన్నుతో పాటు పెన్ను కూడా చేబట్టి వివిధ రచనలు చేశాడు. పోరాటానికి స్ఫూర్తిగా నిలిచిన ఆయన గీతం 1944లో విశాలాంధ్ర పత్రికలో ప్రచురితమై తెలంగాణ ప్రజానీకంలో పౌరుషాగ్నిని రగిలించింది. పల్లెభారతి, జీవనరాగం, ఆనలతల్పం, చైతన్య స్రవంతి, తాండవ హేల, వ్యాసభారతి, కథా భారతి మున్నగు కవితా సంపుటాలు ఆయన విప్లవ కలం నుండి ఉద్భవించాయి. గ్రంథాలయ సంస్థ, హిందీ- సంస్కృత భాషా ప్రచార సంస్థలు, అభ్యుదయ రచయితల సంఘం మొదలైన సంస్థలకు ఆయన తన సేవలు అందించాడు. గురజాడ (1962), దాశరథి (1991), జాషువా (1998) పేరిట అవార్డులు అందుకున్న ఈ కలం వీరుడు తొంభయవ ఏట (2013) తనువు చాలించాడు.

- ఎస్వీ రామారావు, 9848012053

■ **కథ**

వేలు స్వామి పూర్వనామం బ్రహ్మానందం. గిట్లా వేలు స్వామిగా మారిపోడానికి వెనక బ్రహ్మాండమైన మతలబే ఉంది. అమ్మానాన్నల గారాబం వల్లనో, అసాంఘిక స్నేహం వల్లనో... ఎలాగైతేనేం పూరాగా ఖరాబైపోయిండు. చదువబ్బలేదు. అమ్మానాన్నలు ఒక్కసారే పోవడంతో బ్రహ్మానందం గిలగిల్లాడిపోయాడు. మరి ఆకలి ఆగదుగదా, దానిగ్గాను పూర్వ సహచరుల సహకారంతో కొద్ది రోజులు లాటరీ చక్రం బస్టాండు దగ్గరా, రైలు స్టేషను దగ్గర కూడా ఆడించాడు. బాగానే నడిచింది.

అయితే అనుకోకుండా నిష్టా గరిష్టుడయిన పోలీసు యస్పై గారు రావడం, బ్రహ్మానందాన్ని మూడ్రోజులు లాకప్పులో పెట్టి ఆనవాలు లేకుండా వుతకడంతో మనిషి ఒక్కసారిగా పాతికేండ్ల వయసు పెరిగినట్లయి, నడుం వంగిపోయింది. ఆహార లోపం వల్లా, కముకు దెబ్బల వల్లా పీలగా, పలచబారిపోయిండు. చేతిలో చిల్లిగవ్వ లేని కారణంగా బవిరి గడ్డం, చింపిరి

వేలు

తలా వచ్చి పడినై!

ఆ దశలో ఒకనాడు రైల్వే స్టేషన్లో ఒక మనిషి తారసపడి ఉచితంగా గీతోపదేశం చేసి చేతిలో సింపతీగా ఒక సంచి అందించాడు. "నాయనా... మనిషి ఆశా జీవి. వేదాలు చెప్పేది ఇదే. బ్రహ్మజ్ఞానం ఇదే. మనిషికి ప్రాణం, ఈ లోక బంధనాలు సహజం. ఈ బలహీనతను ఆధారం చేసుకుని బతకొచ్చు. అనుభవం మీద అలవాటయితది. హుషారైన వాడివి. నువ్వే నాలాంటి పది మందిని సాగ్గలవు సుమా" అని అటుగా రైల్వే పోలీసు రాటం చూసి అతి వేగంగా మాయమై పోయిండు.

బ్రహ్మానందం లైటు వెలుగులో సంచి విప్పి చూసిండు. ఏమున్నై! రాగి తాయత్తులు, రక్ష రేకులు. బ్రహ్మానందం ఈలవేసి అట్లా ఊరి అంగళ్ళలోకి జొరబడ్డడు. ఆదివారం నుంచి శనివారం వరకు వేర్వేరు గ్రామాల్లో జరిగే అంగళ్ళ జాబితా కంఠోపాఠం పట్టి, వాటిల్లో 'సర్వరోగ నివారిణి – అద్భుత ఫలితం' అంటూ ఊదరగొడుతూ ఐదు నుండి పాతిక రూపాయల వరకు వసూళ్ళకు తగులుకున్నాడు. పల్లెజనం, జీవితం మీద ఇంకా ఆశలు పెంచుకునే అమాయక గిరిజన జనం వీటిని కొని జబ్బలకు, మొలలకు బిగిచ్చుకుంటున్నారు.

కాలం ఎప్పటిలా వుండదు కదా. రెండు రౌండ్లు పూర్తయ్యే సరికి బ్రహ్మానందం రెండు పూట్లా తిండి, ఒక లోటా నాటుసారా బిగించడం వల్ల మనిషిలో నిగానింపు, హుషారు వచ్చి పడ్డయి. మాటల్లో గడుసుదనం వచ్చింది. "ఈ అంగళ్ళు సంతలు నావి, ఈ అమాయక వెర్రిజనం నా సంపద" అని బాగా ఊటంగా తాగి కలవరించేవాడు.

తాయెత్తులు, రక్ష రేకులు కట్టుకుని అసలు వైద్యం పారనూకిన వాండ్లు రోగాల బారిన పడి పుటుకూ పుటుకూ మని పరలోక యాత్రలు చేస్తుండడంతో అమాయకుల్లో అలజడి మొదలై బ్రహ్మానందం కోసం వేట మొదలు పెట్టింద్రు. ముందు పరిపెడ, తర్వాత తొర్రూరు అంగళ్ళలో దొరకబుచ్చుకుని, చాతనయినంత వరకు మనిషి చావకుండా, యువకులు తగుమాత్రం కోటింగులు ఇవ్వడంతో మనిషి అపస్మారక దశలో పడిపోయాడు. వాళ్ళే ఊళ్ళోకి ఒక అరుగు మీదకు లాగి పడేసి పోయారు. ఈ చర్యల వల్ల అనుకోకుండా బ్రహ్మానందం కాలు ఒకటి సొట్టబడి, ఒక చేతి వేలు బాగా చితికి, బాగా వంకర పోయిన చూపుడు వేలు ఏటవాలుగా లంబ కోణంలో విచిత్రంగా స్థిరపడిపోయింది. బ్రహ్మానందం కుమిలిపోయాడు. దేవుడు దయ చూపడంలేదు. 'నేను పాపినా? ఆ దేవుడా? ఇలాంటి దౌర్భాగ్య జీవితాన్నిచ్చిన ఆ భగవంతుడే కచ్చితమైన పాపి' అని నిర్ణయానికి వచ్చి మూలగసాగిండు.

ఆ తెల్లవారుజామున ఆ ఇంటి లోపల నుండి తిట్లు, కాసిని శబ్దాలు, ఆ వెంట మూలుగులు, బూతులు, ఆ వెంటనే అబల ఆర్తనాదాలు వినిపించడంతో బ్రహ్మానందం బెంబేలు పడి చెవులు దొప్పలగా విప్పాడు.

"పోవే ముండ.. దరిద్రం... పెండ్రయి పాతికేండ్లయినా నీ కడుపున ఒక్క పిల్లో పిడకో పడదాయె. థూ... పో... నా కొడుక్కు ఇంకో పెండ్లి చేసుకుంటం. నీ తొవ్వ నువ్వు జూస్కో" అత్తగారు కావచ్చు కోడలు పిల్లను గదరిస్తంది.

బ్రహ్మాండమైన కాంతి పుంజం ఒకటి బ్రహ్మానందాన్ని ఆవరించినట్లయి మిక్కిలి ఉత్తేజ పడిపోయిండు. జ్ఞాన నేత్రం గబిక్కున తెరుసుకున్నట్లయింది. "నిజమే దేవుడు పాపి కాదు, చిద్విలాస చక్రవర్తి. చీమకైనా బతుకు దెరువు సూపించగల దయామయుడు. ఓం శాంతి' అనుకుంటూ, కుంటుకుంటూ ఒక పల్లెగాని పల్లె, ఊరి బయట ఒక మంచి చింతచెట్టు కిందికి మకాం మార్చాడు.

అక్కడ్నుంచి బ్రహ్మానందం వేలు స్వామిగా స్థిరపడిపోయిండు.

★★★

వేలు స్వామి ఐన్‌స్టీన్ సూత్రం E=mc2 లా కఠోరమైనది కానే కాదు, సింపుల్! తనలో భగవతంశ ఉంది కదా! అందువల్లే పుట్టుకతోనే తన చూపుడు వేలు లంబకోణంలో వుండింది. అది చాలా పవర్‌ఫుల్. పిల్లలు లేని ఇల్లాలిని గొడ్రాలు అని పిలిచి అవమానిస్తారు గదా సదరు భర్తలు! సమాజంలో తలకాయలు దించుకునే పరిస్థితి గదా! దానికి లక్షలు లక్షలు ఖర్చు పెట్టి హాస్పిటల్లు, డయాగ్నస్టిక్ సెంటర్లూ తిరిగి ప్రయోజనం లేదు. నమ్మకమూ లేదు. అసహజ గర్భధారణ మొత్తం అశ్లీల కార్యమేనాయె! సంఘం చిన్న చూపు చూస్తదాయె! అందుకోసం ఒక బిందె, గ్లాసు, చెంబు, తప్పేళా, కుండ, ప్లాస్టిక్ క్యాన్... ఎవరి శక్తి కొలది వాళ్ళు (బావి, బోరు, చెలిమ, నది, ఏరు, కాల్వ వగైరా) నీళ్ళు తెచ్చి భక్తితో ముందు పెడితే – తాను తన లంబకోణం వేలును దాన్లో ముంచుతాడు. ఆ నీటిని రోజూ భక్తితో ఏ సమయంలోనైనా పుచ్చుకుంటే గర్భం – పిల్లలు గ్యారంటీ. సింపుల్!

ఈ మాట ఆనోటా, ఈ నోట దావానంలా, కార్చిచ్చులా వ్యాపించింది. అంతే! జనం నీళ్ళ డబ్బాలతో ఎగబడి పోతున్నారు. ఫీజు వందేనాయె! ఆ ఊరికీ, చింతచెట్టుకీ గిరాకీ పెరిగింది. వారంలో సెలవులేదు.

ఉదయం ఆరు గంటల నుండి రాత్రి పది గంటల వరకు ఒకటే సందడి. తిరనాలైపోతంది. అందరూ పోయినాక వేలుస్వామి వచ్చిన డబ్బు లెక్కలేసుకుంటే గుండె గుభేలుమంది. వేలు – వేలే! వేలు మహత్యం – వెంటనే ఒక ప్లాటు తీసుకుని ముచ్చటగా మూడు గదులు. అయిరనే సేపు ఏర్పాటు చేసుకున్నాడు. గెడ్డం సున్నితమైపోయింది. పట్టు బట్టల్లోకి మారిపోయిండు.

చింత చెట్టు చుట్టుపక్కలంతా అబ్బో ఎన్ని రకాల వాహనాలు.. టయోటా నుండి ట్రాక్టరు వరకు టూరిస్టు బస్సోళ్ళ ఆదాయం బర బర పెరిగిపోయింది.

రకరకాల దుకాణాలు, హోటళ్ళు వచ్చి పడినై! వచ్చెటోళ్ళ సౌలత్ కోసం బ్రాంది దుకాణాలు, సాటుమాటుగా నాటుసారా... గివన్నిటి తోటి పదిమంది నోట్లోకి అయిదు వేళ్ళు పోయే ఏర్పాటయినయి.

కరుడు గట్టిన మనిషి అజ్ఞానం, సాటి తిండి దొరకని వాళ్ళకి బాగానే ఉపయోగపడుతుంది. వేలు స్వామి బుర్ర డబ్బుతో పాటే బాగా ఎదిగిపాయె! దానికి దురాశ మెరుగుపెట్టింది.

దీనికిగాను రంగయ్య నమ్మకమైన శిష్యుడుగా కుదురుకున్నాడు. ఈ రంగయ్య చిల్లర మల్లర దొంగతనాలు చేసి పెక్కుమార్లు జైలును దర్శించుకుని విశేషానుభవం గడించిన ప్రజ్ఞాశాలి. ప్రస్థానం చివరకు వేలుస్వామి వినయంగా జాగ్రత్తగా వుండబట్టిండు. దాంతో సంబరపడి వేలుస్వామి ఒక సంబంధం చూసి వాడి మెడకు ముడిపెట్టి, కదలకుండా కట్టి పారేసిండు. రంగయ్య, వాడి బార్య స్వామిని సేవిస్తూ, పుత్ర కామేష్టి యాగం కోసం వచ్చిన భక్తులను అదుపులో వుంచుతూ, ఈ వ్యాపార వ్యవహారాన్ని సాఫుగా సాగిస్తున్నారాయె!

రంగయ్య పెండ్లయి అప్పటికే రెండేండ్లయింది. పిల్లలు లేరు. అది వాడికీ, వాడి భార్యకూ ఉడుంలా పట్టుకున్న పెద్ద బెంగ!

"ఏంది మావా- గింత మంది పిల్లల్లేనోళ్ళు నీళ్ళు తెచ్చుకుని ఏలు ముంచిపిచ్చుకుని పోయి పోరగాండ్లను కంటుండ్రు గద. మరి నేను ఓ చెంబులో రోజూ వేలు ముంచిపిచ్చుకుని రోజూ తాగుతా. నాకు పోరగాండ్లంటే ఇష్టం!" అని ఒకటే పోరుకు తగులుకుంది. ముందు రంగయ్య గద్దించి ఊకోబెట్టినా, చివరికి దారి పోరు పడలేక చెంబు చేతికిచ్చాడు.

నెలలు గడిచిపోతున్నాయి. జనాల గుంపు ఎక్కువయింది. రొద- డబ్బు! ఒకనాడు సాయంత్రం సొక్కి సోలుకుంట ఇంటికి చేరిండు. గపుడు వాడి పెండ్లాం పుల్లటి చింతకాయ చప్పరించుకుంట కనబడ్డది.

"ఏందెగది? గదేం రోగం? పండ్లు గారకపోయి సర్ది చేస్తది" అని అరిసిండు.

ఆవిడ గారాబుగ రంగయ్య చెవ్వుదగ్గర మూతి పెట్టి "నాకిప్పుడు మూడోనెల" అన్నది. వులికి పడిన రంగయ్య దబుక్కున తలుపు మూసి ముందట బండ బూతులు కక్కి, తర్వాత దుడ్డు కర్ర అందుకున్నడు. పెండ్లాం శరీరంల అంగుళం తేడా లేకుండా ఒక వరస కోటింగిచ్చి, ఆయాసపడి చాప మీద కూలబడ్డడు. కూస్త అలుపు తీరినంక మరో కోటింగుకు రంగం తయారు చేసుకుంటున్నాడు. తోడేళ్ళు పీకిన దానిలా వాడి పెండ్లాం ఏడ్చే ఓపిక లేక ఒక మూల పీనగలా పడుంది.

అయితే దీనికి ఒక బలమైన కారణం ఉంది. శివుని ఆజ్ఞ లేనిది చీమైనా కుట్టదు గదా! రంగన్న రెండో కోటింగుకు కూడదీసుకుని లేవబోయి కూలబడ్డాడు.

"న... నన్నెందుకు తంతన్నవ్? నేనేం జేసిన?" బుంగ బాయిల్నుండి కీచు గొంతులా అడిగింది.

రంగన్నకు పిచ్చెక్కినట్లయింది. బుర్రంతా గిరగిర తిరిగింది. తల తిక్కగా బిక్కరగా వూపిండు.

మూడేండ్ల కిందట జైలు గేటు దాటి బయట పడిన రోజు రోడ్డుమీద నడుస్తుంటే.. ఎటు చూసినా చీప్ లిక్కర్ బ్రాందీ, పెద్ద పెద్ద బార్లు! ధగదగ మెరిసే లైట్లు! చాల్రోజులుగా ఆల్కహాలు లేక నాలుక పిడచకట్టుకపోయిందాయె. జేబుల రూపాయి బిళ్ళ లేక, ఆ రాత్రి ఒక అరుగు మీద ముడుచుకుని పండుకున్నడు.

పొద్దున్నే లేచి గవర్నమెంటు ఆసుపత్రికి పోయిండు రంగన్న. కు.ని. ఆపరేషన్లు ఉద్యమంగా చేసి, కోసి పారేస్తున్నరు. కు.ని. ఆపరేషన్లు చేయించుకుంటే నూటయాభై రూపాయలు.. స్టీలు పళ్ళెం, గ్లాసు అబ్బో... నిజంగా ప్రజల ప్రభుత్వం.

"డాక్టరు గారు... పైకం... డబ్బులు వెంటనే సంతన జేస్తరు కదా. ఇస్తరు గదా" అని అడిగిండు.

"వెంటనే" డాక్టరు కత్తెర కరకరలాడిస్తూ అని, "ఒక వేపు జేస్తం. గంటల్నె నువ్వు లేచి తొరగొచ్చు" అని కూడా అన్నడు.

"యహె.. రెండేపులా కోసి పార్నొకి మూడొందలు.. రెండు కంచాలు, రెండు గిలాసులు ఇవ్వరాదుండ్రి" అని ఆశగా అడిగిండు.

"ఒకేపే కోసి పారేస్తే గ్యారంటి. ఇంగ జీవితంల నీ పెండ్లాం నెల తప్పదు. అని అనవసరంగ బల్ల చరిచి రంగయ్యను బల్ల మీద పడుకోబెట్టి, ఆ పని కాస్త కానిచ్చి రూపాయలు, పళ్ళెం, గిలాసు చేతిల పెట్టిండు.

మరి మూడో నెల?

"వేలు స్వామి వేలు పసరు ఆటంబాబులాంటిది మావా. అందుకే గిట్ల! దాని మాటలు పట్టించుకోకుండా బయట పడ్డడు రంగయ్య. తన్నుడు అప్పటికి వాయిదా వేసుకున్నడు.

"అసలు ఈ వేలు స్వామిగాడెవడు? ఎక్కడి వాడు? వాడి లంబకోణం వేలు ఎంత పని జేస్తది? గంత డబ్బు! అరె కడుపుల గర్భసంచీ పూరాగా తీసి పారేసిన ఆడవాండ్లు కూడా గీ మాయల పడి నీళ్ళ బిందెలు, క్యాన్లు తీసక్కపోతన్నరాయె! ఎంత నీచం!

ఆ రాత్రి

భక్తులు (రోగులు) అంతా వెళ్ళిపోయినాక వేలు స్వామి అప్పటికి ఒక ఫుల్ సీసా బ్రాందీ పూర్తి చేసినంక పట్టుపరుపుమీద వెనక్కి వాలి హాయిని అనుభవిస్తున్నాడు. నోరే వెధవ వాగుడు వాగుతుంది. రంగయ్య చేతులు కట్టుకుని నిలబడున్నాడు.

"ఒరే రంగయ్యా... నీకో ఉపాయం. విను... నా ఫొటోలు రంగుల్లో అచ్చేయించి వెయ్యి.. వేలు ప్రింటింగేపిచ్చి, ఫ్రేములు కట్టి, అక్కడో టెంటేసి పారెయ్. నీ పెండ్లాన్ని ఆడ కూకోబెట్టి మస్త్ రోగుల (భక్తుల)కు గీ ఫొటో కొంటేనే నీళ్ళు పన్జేస్తయని అమ్మమను. అహా.. ఫొటోనందా... గా డబ్బులన్నీ నీ పెండ్లానికే. బంగారం కొనుక్కుంటది. అబ్బో... నీ పెండ్లానికేందిరా.. ఏదీ దాసుకోకుండా మస్తు సుఖాన్నిస్తది. అబ్బో...

అని పేలుతూనే ఉన్నాడు గదా... రంగయ్య ఒళ్ళంతా కారం పూసినట్టయింది గదా! అందుకని వెంటనే సర్రున వెనక దాచుకున్న పెద్ద పట్టా కత్తి బయటకు దీసిండు. స్వామి మత్తంతా ఎగిరిపోయి గజ గజ వణకబట్టిండు గదా!

"భయపడకురా... నిన్ను సంపను. సంపి మల్ల ఆ పాపిష్టి జైలుకు పోను. ఏది ఇటు పట్టు... పట్టుబే" అని వేలుస్వామిని ఒడిసి పట్టుకుని ఆ తొంబై డిగ్రీల చూపుడు వేలుని ఒక్క వేటుకు కసుక్కున నరికి పారేసిండు. రక్తం సరసర చిమ్మె!

వేలుస్వామి లబలబ మొత్తుకోబట్టె!

– రుక్మిణి

■ ఈ వారం ప్రత్యేకం

అక్షరాల సంబరం హైదరాబాద్ లిటరరీ ఫెస్టివల్

సంభాషణలు... చర్చలు... పుస్తకావిష్కరణలు... శిక్షణాశిబిరాలు... కలగలిసిన ఓ సాహితీ ఉత్సవం హైదరాబాద్ లిటరరీ ఫెస్టివల్. కవులు, కళాకారులు, రచయితలు, పాఠకులు, ప్రచురణకర్తలు ఒకే వేదికపై చేరిన అపురూప ఉత్సవం ఇది...

చారిత్రక నగరంలో ఐదవ హైదరాబాద్ లిటరరీ ఫెస్టివల్ జనవరి 23 నుంచి 26 తేదీలలో రసరమ్యంగా సాగింది. అక్షరాలు గుమికూడి మాటలాడుకున్నట్లు దేశ విదేశాల ప్రతినిధులు సాహితీ చర్చల్లో మునిగిపోయారు. ప్రపంచంలోని 14దేశాల రచయితలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన రచయితలు, కవులు, కళాకారులు హాజరయ్యారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రాంగణంలో 8వేదికల్లో నిర్వహించిన ఫెస్టివల్‌లో సాహితీ చర్చలతో పాటు, సృజనాత్మక రచనలు, ప్రస్తుత సాంస్కృతిక అంశాలు, కళలు, కవితలు, పుస్తక పరిచయాలు, కథనాలు వంటి పలు అంశాలపై వర్క్‌షాపులు నిర్వహించారు. ఇక చిత్ర ప్రదర్శనలు, కళాకారుల నృత్యాలు, ముషాయిరాలు ఫెస్టివల్‌కు అదనపు అందాల్ని చేకూర్చాయి. మొదటిరోజు జనవరి 24 ఉదయం జావేద్ అక్తర్‌తో మొదలయిన ఫెస్టివల్ జనవరి 26 లీలా సామ్‌సన్, ఖురేషీల 'ఫ్రీడమ్ ఆఫ్ ఎక్స్‌ప్రెషన్'పై చర్చతో ముగిసింది.

ఉర్దూ, హైదరాబాద్ విడదీయరాని బంధం : "హైదరాబాద్ అంటే ఉర్దూ. ఈ నేల ఉర్దూ సాహిత్యంతో తరించిపోయింది. ముగ్దూం మొహియుద్దీన్ లాంటి కవులు తమ కవిత్వంతో ఉర్దూ భాష ఉన్నతిని చాటారు. జైపూర్ ఫెస్టివల్‌లో కూడా ఉర్దూ కవిత్వంపై జరిగిన చర్చల్లో ముగ్దూం షాయిరీలను గుర్తుకు తెచ్చుకున్నాం. ఆయన షాయిరీలు ఎంతో అద్భుతం. అలాగే, షాద్‌సాబ్... నా రచనలు ఆయనకు ఇష్టం. ఆయన గజల్స్, షాయిరీలంటే నాకు ప్రాణం.

భాష కమ్యునికేషన్‌కి మాత్రమే కాదు, సాహిత్యానికి, సంస్కృతికి ప్రతిబింబం లాంటిది కూడా. ప్రపంచాన్ని అనుసంధానం చేసేది భాష. ఎవరి భాష వారికి గొప్పగా ఉంటుంది. అందరికి అన్ని భాషలు రావాలని లేదు. కాని, మాతృభాషతో పాటు విధిగా దేశంలో ప్రాచుర్యంలో ఉన్న హిందీ, ఇంగ్లీషులను నేర్చుకోవడం కూడా ఎంతో అవసరం. అనేక రచనలు వివిధ భాషలలోకి అనువాదం అవుతూ ఉంటాయి. నా కవిత్వాలు కూడా నాకు తెలియని ఎన్నో భాషల్లోకి అనువాదం అయ్యాయి. అనువాదం ఎంతో అవసరం. ఎందుకంటే, గొప్పగొప్ప పుస్తకాలను పరిచయం చేసుకోవడానికి ఉపయోగపడతాయి. గోర్కి 'అమ్మ' అన్ని భాషల్లోకి అనువాదం అవ్వడం వల్లనే అద్భుతమైన ఆ పుస్తకాన్ని చదవగలిగాం" అని భాష, ఉర్దూ సాహిత్యం, అనువాదాలపై జావేద్ అక్తర్ తన ప్రసంగంలో ఆసక్తికరంగా వివరించారు.

పోలెండ్ ప్రత్యేకత: ప్రతి ఫెస్టివల్‌లో ఒక దేశ సాహిత్యానికి ప్రత్యేక స్థానం ఉంటుంది. ఈసారి పోలెండ్‌కు ఆ అవకాశం దక్కింది. "పోయిట్రీ ఫ్రమ్ పోలెండ్ – పాస్ట్ అండ్ ఫ్యూచర్" పేరుతో జరిగిన ఈ ప్లీనరీలో పోలెండ్‌కు చెందిన ప్రముఖ కవులు పాల్గొన్నారు.

పిల్లల్లో సృజనాత్మకతను పెంచే వర్క్‌షాపులు: పిల్లల సృజనాత్మకతను వెలికి తీయాలంటే కథలు చెప్పటం ఒక్కటే మార్గం అంటున్నారు 'విజువల్ స్టోరీ టెల్లింగ్' వర్క్‌షాప్ నిర్వాహకురాలు గౌరీ నోరీ. అంతేకాదు, కథలు అల్లడానికి కూడా విద్యార్థులు ఆసక్తి చూపుతారని చెప్పారు. చిత్రాన్ని చూసి కథలు చెప్పటం, వ్యాఖ్యానించడం, చదివింది గుర్తుపెట్టుకొని చిత్రీకరించడం లాంటి విషయాలను అలవాటు చేయడం వల్ల పిల్లల్లో చదివే ఆసక్తిని పెంచవచ్చంటున్నారు గౌరీనోరీ. వివిధ రకాల విజువల్స్‌తో పిల్లలని కూడా కథలో లీనం చేయడం ద్వారా వారు కూడా ఆలోచించి కథలు చెప్పటానికి ఉత్సాహం చూపుతారు. కథలు ఎంతో ఆసక్తితో చెప్పటం గౌరి హాబీ. విద్యార్థులకి, టీచర్లకి, తల్లిదండ్రులకి స్టోరీ టెల్లింగ్‌లో వర్క్‌షాపులు నిర్వహిస్తుంటారు.

స్పేస్ అండ్ సెన్సిబిలిటీస్: నగరీకరణ చెందుతున్న ఈ ఆధునిక కాలంలో ఫుట్‌పాత్‌లు, ప్లేగ్రౌండ్‌లు, పార్కులు లాంటి పబ్లిక్ ప్రదేశాలు అన్యాక్రాంతం అవుతున్నాయి. కాని ఇవి ఎంతో అవసరం అంటున్నారు ప్రముఖ ఆర్కిటెక్ట్ గౌరీ మోహినీ. ఈ పబ్లిక్ ప్రదేశాల వల్ల ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయో నేటి తరానికి తెలిసేలా చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చెప్పారు.

బుక్స్ ఫర్ చిల్డ్రన్: హార్పర్ కొలిన్స్ ఛీఫ్ ఎడిటర్ వి.కె. కార్తిక సమన్వయకర్తగా వ్యవహరించిన ఈ ప్లీనరీకి కథకురాలు సునీతీ నామ్‌జోషి, తులికా పబ్లిషర్స్ రాధికా మీనన్ పాల్గొన్నారు. పిల్లల అభిరుచులకు అనుగుణంగా మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని దృష్టిలో పెట్టుకొని పుస్తకాల రూపకల్పన జరగాలని వీరు అభిప్రాయపడ్డారు. పబ్లిషింగ్ రంగంలో వస్తున్న మార్పులను, ఖర్చును దృష్టిలో పెట్టుకొని కూడా పుస్తకాలు అందుబాటులోకి వస్తున్నాయని అన్నారు.

థియేటర్ ఆర్టిస్టులకు ఆధునిక కాలంలో ప్రముఖ స్థానం దక్కుతుంది. దీనిపై యువత కూడా మక్కువతో ఉన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకున్న ఫెస్టివల్ నిర్వాహకులు 'ది ఫస్ట్ స్టెప్స్ ఆఫ్ థియేటర్ ట్రెనింగ్" వర్క్‌షాపును జరిపారు. దీనిలో యువత ఎంతో ఆసక్తికరంగా పాల్గొంది.

మహిళల అంశాలపై ప్రత్యేక దృష్టి: రెండోవ రోజు మహిళల అంశాలపై చర్చోపచర్చలు జరిగాయి. ఉమెన్ అండ్ లా, ఉమెన్ పోయిట్రీ ఇన్ ఉర్దూ వీటిల్లో మహిళల ఉన్నతికి సంబంధించిన అనేక అంశాలు వెలుగుచూశాయి.

మహిళలకు ఉండాల్సిన హక్కులు, చట్టాలు అవి ఏవిధంగా పనిచేస్తున్నాయనే విషయాన్ని "ఉమెన్ అండ్ లా" ప్లీనరీలో చర్చించారు. ప్రముఖ సోషియాలజిస్ట్, కౌన్సిల్ ఫర్ సోషల్ డవలప్‌మెంట్ డైరెక్టర్ కల్పనా కన్నాబిరాన్ నిర్వహించిన ఈ ప్లీనరీకి ప్రముఖ సుప్రీంకోర్టు న్యాయవాది ఇందిరా జైసింగ్, ప్రముఖ ఎకనామిస్ట్ పద్మినీ స్వామినాథన్,

జస్టిస్ జీవన్ రెడ్డి పాల్గొన్నారు. గృహహింస చట్టం, నిర్భయ చట్టం, వర్కింగ్ ఉమెన్ ఎట్రాసిటీస్ చట్టాలపై ప్రముఖంగా చర్చలు జరిగాయి. చట్టాలు ఎన్ని ఉన్నా వాటిపై అవగాహన లేకపోవటం వల్లనే నిర్వీర్యం అవుతున్నాయని ఇందిరా జైసింగ్ అంటున్నారు.కోర్టుకు వస్తున్న కేసుల్లో కూడా నీరుగారిపోవటానికి కారణం సరైన అవగాహన లేకపోవటమేనని అన్నారు. వీటిలోని లోసుగులను మగవారు తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారు. అందుకే ఎన్ని చట్టాలు వచ్చినా మహిళలకు ఒరుగుతుంది ఏమీ లేదని అన్నారు. మహిళలు అటు ఇంట్లో, వృత్తిలో ఎన్ని పనులను చక్కబెట్టుకుంటున్నా ఇంకా ఏమీ చేయడంలేదనే అలవాటు పెరిగిందని పద్మినీ స్వామినాథన్ అన్నారు. పెయిడ్ అండ్ అన్‌పెయిడ్ వర్క్ అనే పేరుతో మహిళల విధులపై జరిపిన సర్వేల్లో గృహిణులు తమ పనికి ఎలాంటి వేతనం ఉండదు కాబట్టి మా పనిని ఎలా విభజించుకోవాలి అని ప్రశ్నించారని తన అనుభవాలను పంచుకున్నారు పద్మినీ స్వామినాథన్. ఈ కార్యక్రమంలో కల్పనా కన్నాబిరాన్ పుస్తకాన్ని జస్టిస్ జీవన్‌రెడ్డి ఆవిష్కరించారు.

ఉమెన్ పోయెట్రీ ఇన్ ఉర్దూ: 1940లలో ఉర్దూ సాహిత్యంలో మహిళల ఉన్నతి సాటిలేనిది. ప్రముఖంగా సోఘ్రా హుమాయిన్ మిర్జా హైదరాబాద్‌లో గొప్ప ఉర్దూ కవయిత్రి. ఆమె సరోజినీనాయుడుకి అత్యంత సన్నిహితురాలు. స్త్రీ ఉద్యమాల్లో చురుకుగా పాల్గొంటూనే 'బజ్మె హవాతి దక్కన్' అనే మహిళా సంస్థను స్థాపించి స్త్రీ విద్య కోసం, ఉర్దూ సాహిత్యంలో స్త్రీలను ప్రోత్సహించారు. ఈమె స్థాపించిన 'సబ్దరియా' అనే బడి ఇప్పటికీ మెహిదీపట్నంలో కొనసాగుతోంది. కాని నేటి పరిస్థితులు అప్పటి కాలానికి భిన్నంగా ఉన్నాయని గుర్తు చేసుకున్నారు ఈ వర్క్‌షాపులో. ఈ పరిస్థితులకు గల కారణాలతో పాటు... మహిళా ఉద్యమాలు, ఉర్దూ సాహిత్యంలో మహిళా కవయిత్రులు, రాజకీయాల్లో మహిళలు వంటి అనేక అంశాలపై చర్చ సాగింది. జమీలా నిషాత్ నిర్వహకురాలిగా జరిగిన ఈ ప్లీనరీలో అష్రాఫ్ రఫీ, ఫాతిమా తాజ్, మనీషా బంగార్, షాఫిఖ్ ఫాతిమాలు చర్చల్లో పాల్గొన్నారు.

చర్చోపచర్చలు: 'రిఫ్లెక్షన్స్ అండ్ రిలేషన్స్' పై చర్చలు పలు కొత్త ఆలోచనలకు శ్రీకారం చుట్టాయి. తల్లిదండ్రులకు పిల్లలకు మధ్య ఉండాల్సిన బంధం గురించి, వివాహ వ్యవస్థలో వచ్చిన కొత్త సంబంధాల గురించి ప్రముఖంగా చర్చ జరిగింది. ప్రముఖ వక్తలుగా రచయిత సుజాతా పరషర్, టైమ్స్ ఆఫ్ ఇండియా 'ఓజోన్' కాలమిస్ట్ వినీత ద్వార నన్‌గియ పాల్గొన్నారు. ఇంగ్లీషు అండ్ ఫారెన్ లాంగ్వేజెస్ అధ్యాపకురాలు ఉమ దామోదర్ శ్రీధర్ నిర్వహకురాలిగా వ్యవహరించారు. సుజాత పుస్తకాలపై కూడా చర్చ జరిగింది.

ప్రముఖ డాన్సర్, సెన్సార్‌బోర్డు మాజీ చైర్‌పర్సన్ లీలా సామ్‌సన్ చివరిరోజున పలు ఆసక్తికర చర్చలలో పాల్గొన్నారు. 'కల్చరల్ అండ్ క్రియేటివ్ ప్లురలిజమ్ ఇన్ మోడ్రన్ ఇండియా'లో సినిమాలు, వాటిపై ఆంక్షలు సెన్సార్‌బోర్డు పరిమితులు... ఇలా అనేక అంశాలు ప్రస్తావించారు. మతపర విషయాలలో ప్రస్తుతం జరుగుతున్న ఘర్ వాపసీ గురించి కూడా చర్చ జరిగింది. చివరి రోజు రిపబ్లిక్ డే కావటం వల్ల వక్తలు తమ చిన్ననాటి రోజులను గుర్తుచేసుకున్నారు. ఈ ప్లీనరీలో లీలా సామ్‌సన్, సినీ దర్శకులు, నిర్మాత మహేష్ భట్, శ్రీధరన్ పాల్గొన్నారు.

ప్రముఖ డాన్సర్ ఆనంద శంకర్ జయంతి నిర్వహించిన 'ది డ్రామా ఆఫ్ డాన్స్' కార్యక్రమంలో డాన్స్ గురించి పలు అంశాలపై చర్చ జరిగింది. దీనిలో లీలా సామ్‌సన్, ప్రముఖ విమర్శకులు సునీల్ కొఠారి, వీణ బసవరాజయ్య పాల్గొన్నారు.

"ఇండియన్ ఎలక్షన్స్: ఎ కన్వర్జేషన్" అనే అంశంపై జయప్రకాష్ నారాయణ్, ఎస్.వై. ఖురేషీ మధ్య చర్చ ఆసక్తికరంగా సాగింది. గీతా రామస్వామి నిర్వహించిన 'కాస్ట్ అండ్ జెండర్' ప్లీనరీలో యంగ్‌రైటర్ మీనా కందస్వామి, నది పల్షికర్ పాల్గొన్నారు.

కవితోత్సవం: ఎన్.గోపి అధ్యక్షతన "ఎ సెలబ్రేషన్ ఆఫ్ తెలంగాణ పోయెట్రీ" పేరుతో తెలంగాణ కవుల సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రజా గాయకుడు గద్దర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ సంస్కృతిని ప్రపంచవ్యాప్తం చేసేందుకు దాదాపు 40మందికి పైగా తెలంగాణ కవులు తమ కవితలను వినిపించారు.

చివరిరోజున 'ముస్లిమిస్ట్ పోయెట్రీ ఇన్ తెలుగు' తెలుగులో ముస్లిం కవులకు ఉన్న ప్రాముఖ్యత గురించి ప్రముఖంగా చర్చ జరిగింది. దీనిలో నరేన్ బిడిడ్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఖాజా, ఖాదర్ మొహియుద్దీన్, షాజహానా, యాకూబ్ తదితరులు కవిత్వం వినిపించారు. ఇవే కాక ప్రముఖుల పుస్తక పరిచయాలు, నాటకాలు విశేషంగాఆకట్టుకున్నాయి. మొదటిరోజు ఉర్దూ కవి సాహిర్ లుధియాన్వీకి నివాళిగా 'పర్చాయియన్' అనే నాటకాన్ని ప్రదర్శించారు. చివరి రోజున రిపబ్లిక్ డే సందర్భంగా "మహాత్మా గాంధీస్ హింద్ స్వరాజ్‌పై ప్రదర్శన రూపకం బెంగాల్‌కు చెందిన ప్రముఖ నటుడు ప్రణబ్ ముఖర్జీ ప్రదర్శించారు.

- ఆశా భారతి, 9441829090

సాహిత్యానికి వేదికగా నిలిచింది

దేశంలో జరుగుతున్న ఆరు అతిపెద్ద లిటరరీ ఫెస్టివల్స్‌లో హైదరాబాద్ లిటరరీ ఫెస్టివల్ ఒకటి. ఈ ఫెస్టివల్‌ను విజయవంతంగా నిర్వహించడంలో ప్రతి ఒక్కరి ప్రోత్సాహం ఉంది. సాహిత్యానికి హైదరాబాద్ పెట్టింది పేరు. పిల్లలు, పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముఖ్యంగా యువత దీన్ని ఉపయోగించుకుంది. ఎందరో సాహిత్యాభిమానులను ఆకర్షిస్తున్నందున మరో ఫెస్టివల్ సన్నాహాలకు సిద్ధమవుతాం. దీనికి శాశ్వత వేదిక ఉంటే బాగుంటుందని ప్రభుత్వాన్ని కోరాం. ప్రభుత్వం కూడా హెచ్.ఎల్.ఎఫ్‌కు పూర్తి సహకారాన్ని అందిస్తామని అన్నారు.

- నిర్వాహకులు

నెమలీక

పాదాలతో రుచి

- ➧ సీతాకోక చిలుకలు కీటకా జాతికి చెందినవి.
- ➧ సీతాకోక చిలుకల్లో 15 వేల నుండి 20 వేల వరకు రకరకాల జాతులున్నాయి.
- ➧ వీటి జీవితచక్రంలో గుడ్డు, లార్వా, ప్యూపా, సీతాకోక చిలుక అనే నాలుగు దశలుంటాయి.
- ➧ ప్రత్యేకమైన జిగురు వంటి పదార్థంలో వీటి గుడ్లను ఆకులకు అతికిస్తాయి.
- ➧ లార్వా దశలో ఉన్నప్పుడు ఆకులను ఆహారంగా తీసుకుంటాయి.
- ➧ సీతాకోక చిలుకగా మారిన తర్వాత జీవిత కాలం వాటి జాతులను బట్టి ఒక వారం నుండి సంవత్సరం దాకా వుంటుంది.
- ➧ వీటికి నాలుగు రెక్కలుంటాయి. వాటి మీద ఒకేలాంటి డిజైన్ ఆకర్షణీయమైన రంగుల్లో వుంటుంది.
- ➧ ఇవి ద్రవ పదార్థాలనే ఆహారంగా తీసుకోగలుగుతాయి.
- ➧ సీతాకోక చిలుకలు ఎక్కువగా పూలలోని తేనెని ఆహారంగా తీసుకుంటాయి.
- ➧ వీటిని రుచి మొగ్గలు మనలాగా నోట్లో నాలుకకు ఉండవు. వీటి పాదాల్లో రుచి మొగ్గలుంటాయి.
- ➧ కొన్ని రకాల సీతాకోక చిలుకలు పక్షులతో పాటు ఎగురుతాయి.
- ➧ మోనార్చ్ అనే జాతి సీతాకోక చిలుకలు వాటి పునరుత్పత్తి దశలో వలస వెళ్ళడానికి నాలుగు వేల కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తాయి.
- ➧ ఇవి ఎరుపు, ఆకుపచ్చ, పసుపు రంగుల్ని చూడగలుగుతాయి.
- ➧ శరీర ఉష్ణోగ్రత 86 డిగ్రీల కంటే తక్కువగా ఉంటే సీతాకోక చిలుకలు ఎగరలేవు.
- ➧ కొన్ని సీతాకోక చిలుకలు గుడ్డు దశనుండి ప్యూపా దశ వరకు నోరు లేకపోవడం వల్ల ఆహారం తీసుకోలేవు.



దారేది?

మేకకి బాగా ఆకలవుతోందట. గడ్డి దగ్గరకి వెళ్లే మార్గమేది?



రంగులతో అందంగా

పేర్లు రాయండి

కనిపిస్తున్న చిత్రంలోని ప్రాణుల పేర్లలో మొదటి అక్షరాన్ని ఇచ్చాం. మిగతా అక్షరాలు రాసి వాటి పూర్తి పేర్లను రాసేయండి.

b							
r							
o							
f							
h							
w							
m							

ప్రఫుల్ల చంద్ర రాయ్



ఆచార్య ప్రఫుల్ల చంద్ర రాయ్ బెంగాలీ విద్యావేత్త. రసాయన శాస్త్రజ్ఞుడు. ఈయన ఆగస్టు 2, 1861న ప్రస్తుత బంగ్లాదేశ్ లోని (అప్పుడు భారతదేశంలో కలిసేఉంది) ఖుల్నా జిల్లాలోని కాటిపారా గ్రామంలో జన్మించారు. పాఠశాల చదువు పూర్తయిన తర్వాత కలకత్తాలో వారి కుటుంబం స్థిరపడింది. భారతదేశంలో మొదటి ఫార్మాసుటికల్ కంపెనీని బెంగాల్ కెమికల్స్ అండ్ ఫార్మాసిటికల్ పేరుతో ఈయనే ప్రారంభించాడు. బ్రిటీష్ వారి ఇంగ్లీషు మందులకు ధీటుగా దేశీయ ఆయుర్వేద ఔషధాలు తయారు చేసే సంస్థను స్థాపించాడు. ఒకసారి ఆయన సంస్థలో తయారైన మందులు పాడైపోయాయి. దాంతో ప్రఫుల్ల చంద్ర రాయ్ బాధపడుతుంటే, అక్కడే పని చేసే ఒక ఉద్యోగి "అవింకా పూర్తిగా పాడైపోలేదు కదా, వాటిని ఎలాగోలా అమ్మేదాం.అప్పుడు మనకి నష్టం రాదు' అన్నాడు. దానికి ప్రఫుల్ల చంద్ర రాయ్ ఒప్పుకోలేదు, 'మనకు నష్టం వస్తుందని పాడైపోయిన మందులు అమ్మి ప్రజల ప్రాణాల మీదకు తీసుకురమ్మంటావా? దానికి నేను ఎంత మాత్రమూ ఒప్పుకోను. అటువంటి నీచమైన పని చేయలేను' అని ఆ పాడైపోయిన మందులన్నీ పారేశారు. ఎంత కష్టమైనా గానీ అవినీతికి పాల్పడకూడదని ప్రఫుల్ల చంద్ర రాయ్ చేసి చూపించారు.

తేడాలెక్కడ?

ఈ రెండు ఇళ్ళు చూడ్డానికి ఒకేలా ఉన్నా వాటిలో పది తేడాలున్నాయి. అవి ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించండి.

పాము!

వెంకన్న ఇంట్లో పాము దూరింది. ఇంట్లో అందరూ బయటికి వచ్చి అరవడం మొదలుపెట్టారు. సరిగ్గా ఆ సమయంలో పాములు పట్టేవాడు ఆ దారిలోనే వెళ్తున్నాడు. వెంటనే వెంకన్న అతన్ని పిలిచి పామును పట్టమన్నాడు. ఆ వ్యక్తి వెంకన్న ఇల్లంతా వెతికి పది నిమిషాల్లోనే పామును పట్టుకుని బయటికి వచ్చాడు. వెంకన్న పాము భయం వదిలిపోయిందని సంతోషంతో పాములు పట్టే వ్యక్తికి పదిరూపాయలు ఇచ్చాడు.

పాములు పట్టే వ్యక్తి ఆ పదిరూపాయలు చూసి ఇంత కష్టానికి పది రూపాయలేనా అని బాధపడ్డాడు. దీనంగా "అయ్యా! పాములతో చాలా ప్రమాదం. ఏ కాస్త ఏమరుపాటుగా ఉన్నా ప్రాణాలకే ప్రమాదమయ్యేది. ఎంతో కష్టపడి పామును పట్టుకున్నాను. ఆ కష్టానికి తగ్గట్టుగా వంద రూపాయలన్నా ఇవ్వండి. ఈ పూటయినా ఇంట్లో అందరం కడుపునిండుగా తింటాం" అన్నాడు.

"భలే వాడివే. పది నిమిషాల్లోనే పామును పట్టుకున్నావుగా. ఇందులో నువ్వేం కష్టపడ్డావని. నీ కష్టానికి ఈ పది రూపాయలు చాలు. ఇక ఇవి తీసుకుని వెళ్ళు" అన్నాడు వెంకన్న.

"ఇదేంటయ్యా! మీ ప్రాణాలకంటే వంద రూపాయలు ఎక్కువా చెప్పండి? ఆ పామును పట్టుకుని మీ ప్రాణాలను రక్షించాను. పది నిముషాల్లో అంత ప్రమాదకరమైన పామును పట్టుకుంటే మీకు నా కష్టం తెలియలేదు. పది రూపాయల్ని, ఈ పామును కూడా మీ ఇంట్లోనే మీరే ఉంచుకోండి" అంటూ పామును ఇంట్లో వదిలి పెట్టడానికి వెళ్లాడు పాములు పట్టే వ్యక్తి.

దాంతో భయపడిన వెంకన్న వంద రూపాయలు పాములు పట్టే వ్యక్తి చేతిలో పెట్టాడు.

■ సీరియల్

ప్రేమ - విప్లవం

మూలం : మేరీ గాబ్రియేల్

(గతవారం తరువాయి)

స్వేచ్ఛానువాదం: ముక్తవరం పార్థసారథి, ఫోన్: 91776 18708

మార్క్స్ వూహించినట్టుగానే అనిశ్చితి ఎంతోకాలం కొనసాగలేదు. ఇప్పుడు పత్రిక మనుగడే ప్రశ్నార్థకమైంది. ఎప్పుడూ అప్పులతోనే నడిచినా, ఇటీవల చందాలు కూడా ఆగిపోయాయి. అంతేకాక, డబ్బొచ్చే మరో మార్గం లేదు. పత్రికా నిర్వహణలో పాలుపంచుకున్న ఎంగెల్స్, బర్గర్స్, హెకర్, టాపస్‌లకు అరెస్ట్ వారెంట్‌లు జారీ అయ్యాయి. ప్రభుత్వాన్ని కూల్చటానికి కుట్రపన్నుతున్నారని అభియోగం.

లూపస్ దేశం విడిచి వెళ్లి, తిరిగి వచ్చి రహస్య జీవితం గడిపాడు. ఎంగెల్స్, బర్గర్స్ కూడా దూరంగా వెళ్లిపోయారు. కనీసం, అమెరికాకైనా పారిపొమ్మని కొడుకుని వేడుకుంది ఎంగెల్స్ తల్లి.

అయితే, అతడు అమెరికా బదులు బ్రసెల్స్ చేరుకున్నాడు. అక్కడ, అక్టోబర్ 4నాడు మరో మిత్రునితో కలిసి ఒక హోటల్ కెళ్లినప్పుడు అరెస్టు చేశారు. ఆ తర్వాత, ఫ్రాన్సుకు బహిష్కరించారు. అక్కడా అరెస్టయ్యే అవకాశం లేకపోలేదు. అయితే, అంతకన్నా ముఖ్యంగా పారిస్ దీనావస్థను చూసి చలించిపోయాడు.

Neue Rheinische Zeitung.
Organ der Demokratie.

సైన్యం ముందర నిరసనలూ, బారికేడ్లూ నిష్ప్రయోజనమని తేలిపోయింది. కాయకష్టం చేసే కార్మికులు, సుశిక్షితమైన సైన్యంతో, దాన్ని బలపరిచే ధనిక వర్గంతో, ప్రభుత్వంతో యుద్ధం చేసి గెలవలేరు. మాటలతో రెచ్చగొట్టినా, వాస్తవ పరిస్థితులను సరిగానే అర్థం చేసుకున్నాడు మార్క్స్. పన్నుల రూపంలో సాక్షాత్కరించిందా సత్యం.

"శతఘ్ని దాడులతో పారిస్ ఆనందహేల అవిరైపోయింది. మార్సై (విప్లవగీతం) యిప్పుడు వీధుల్లో వినిపించదు. ఆహారమూ, ఆయుధాలూలేని కార్మికులు పళ్లు కొరుక్కుంటూ కనిపిస్తారు. నాకు తెలిసిన పారిస్ మరణించింది. ఇది పారిస్ కాదు. రోడ్ల మీద బూర్జువాలూ, పోలీసు గూఢచారులు మాత్రమే తిరుగుతారు. నాటకశాలలూ, నాట్యశాలలూ నిర్మానుష్యమైనాయి. ప్రాణంలేని పారిస్‌యిది. (అరెస్టు భయం లేకపోయినా) నేనిక్కడ వుండలేను. మొదట స్విట్జర్లాండ్ వెళతాను. డబ్బెక్కువగా లేదు. అందువల్ల కాలినడకన బయల్దేరుతాను. అక్కడికి చేరటానికి దగ్గరదారి వెతుక్కోవటం లేదు. ఫ్రాన్సు నేలను వదలటానికి మనసు అంత త్వరగా అంగీకరించదు."

అలా, ఎంగెల్స్‌కు కొన్నాళ్లపాటు విప్లవం నుండి విరామం దొరికింది. ఇప్పుడతనికి యిరవై ఎనిమిదేళ్లు. లండన్‌లో పైలాపచ్చీసుగా తిరిగిన కుర్రాడు కాదు. అనేక మేధోపోరాటాలలో రాటుదేలిన యువకుడు. ధనికుడే కాని ప్రస్తుతం జేబు ఖాళీగా వుంది. అయినా విప్లవం పట్ల ఉత్సాహం ఏమాత్రం తగ్గలేదు. విప్లవంలో ఎలాగూ పీకల్దాకా మునిగాడు. ఇక తనకిష్టమైన మరొక కోరిక కూడా తీర్చుకోవటానికిదే సమయం!

ఫ్రాన్సులో ప్రయాణిస్తున్నప్పుడు అక్కడి వైన్‌లను వర్ణించటానికి మాటలు చాలలేదు. ఆ సందర్భంలో రాసిన "ఫ్రాన్స్ టు బెర్న్" వ్యాసంలో అవసరానికన్నా ఎక్కువ ఆశ్చర్యార్థకాలు ప్రయోగించాడు. అతడికి 'బర్గండీ' ప్రాంతం 'రెడ్ రిపబ్లిక్'గా కనిపించింది. అది కమ్యూనిస్టుల కంచుకోట ఏమీ కాదు. అక్కడి వీధులు వైన్ కలర్‌లో వుండటమే అందుకు కారణం. అలాంటిచోట సహజంగానే కోరికలు పెరుగుతాయి. డబ్బుంటే ఎంత బాగుండును! అనిపించింది. "1848 నాటి ద్రాక్ష దిగుబడి ఎంత ఎక్కువగా వచ్చిందంటే, వైన్ నింపటానికి బ్యారెల్స్ సరిపోలేదు". పైగా అది రుచికరమైన మధువు. ఉల్లాసంగా నడుస్తూ జెనీవా వైపు అడుగువేశాడు. చివరికి డబ్బులు కావాలంటూ మార్క్స్‌కు ఉత్తరం రాశాడు.

కానీ మార్క్స్ దగ్గర లేనిదేమిటీ అంటే అది డబ్బే. అప్పటికే 'న్యూ రైనిష్ జైటుంగ్' నడపటానికి తలమునకలవుతున్నాడు. కొలోన్ ముట్టడి ముగిసిన వారంరోజుల తర్వాత అక్టోబర్ 12 నాడు పత్రిక తిరిగి ప్రారంభమైంది. కొత్త చందాలు రాలేదు సరికదా, పాతవాళ్లు పొడిగించలేదు.

రచనల కొరత తీర్చటానికి జార్జివీర్త్, ఫెర్దినాండ్ ఫైల్‌గ్రాత్ పత్రికలో చేరారు. సుఖంగా ఉన్న అపార్ట్‌మెంట్ నుండి మురికిగా ఉన్న పత్రిక ఎడిటోరియల్ గదుల్లోకి మారింది జెన్నీ-అంతటా ప్రింటింగ్ ఇంక్ కంపు. నూనె దీపాల వాసన. ఇవన్నీ భరించడమే కాదు. పత్రిక పనుల్లో కూడా సాయం చెయ్యాలి. అదీగాక, పార్టీకి చెందిన శరణార్థులకెప్పుడూ ఏదో ఒక అవసరముంటూనే వుంటుంది.

మార్క్స్ అరెస్టు అనివార్యమనే అనిపించింది. బారక్స్‌లో వున్న సైనికులు దాడి చేయటానికి అవకాశం కోసం నిరీక్షిస్తున్నారు. కాని మార్క్స్ దంపతులు ఈ విషయాలు ఆలోచించలేదు. దీనికో కారణం, జెన్నీ సోదరుడు ఫెర్దినాండ్ కావచ్చు. ప్రస్తుతం అతడు ప్రష్యన్ ప్రభుత్వంలో వున్నత హోదాలో వున్నాడు. తన చెల్లాయిని ఇదివరకు కూడా రక్షించాడు. ఫెర్దినాండ్ విషయంలో మాత్రం మార్క్స్ జెన్నీలవి భిన్నమైన అభిప్రాయాలన్నారు మిత్రులు. అతడు ప్రభుత్వతొత్తుగా వున్నాడని జెన్నీని చాలాసార్లు ఏడ్పించాడు మార్క్స్. కాని, ఎంతైనా అతడు జెన్నీకు అన్న. అభిమానం వుండకుండా ఎలా వుంటుంది! రాజకీయాలు ఇద్దరి అనురాగానికి అడ్డురాలేదు. భర్తకు నిజంగా ప్రమాదమే వస్తే అతడున్నాడని జెన్నీకి భరోసా!

కొలాన్ 1849

The revolution is dead!- Long live the revolution

– కార్ల్‌మార్క్స్.

తిరిగి ప్రచురణ ప్రారంభించిన న్యూ రైనిష్ జైటుంగ్, యూరోపులో విజయవంతమవుతున్న కౌంటర్ రివల్యూషన్ గురించి ప్రముఖంగా రాసింది. 1848లో అక్టోబర్ 6 నాడు జరిగిన దురదృష్టకర సంఘటన అది. హంగేరీలోని స్వాతంత్ర్య పోరాటాన్ని అణిచివేయటానికి ఆస్ట్రియన్ యుద్ధమంత్రి సైన్యాన్ని ఉపయోగించాడు.ఈ పరిణామంతో కోపోద్రిక్తులైన వియెన్నా కార్మికులు, విద్యార్థులు, అతణ్ణి బంధించి, సుత్తెలతో, ఇనప పైపులతో కొట్టిచంపి, పొడిచి, మృతదేహాన్ని లాంప్ పోస్ట్‌కు వేలాడదీశారు. చక్రవర్తి తక్షణమే పలాయనం చిత్తగించాడు. కాని ధనవంతులు, ప్రాణ భయమున్నా అక్కడే వుండక తప్పలేదు. నిరసనగా ప్రారంభమైన విద్యార్థి ఉద్యమం, కార్మికుల నాయకత్వంలో హింసాకాండకు దారి తీస్తుందని అనుకున్నారు. వెంటనే, ఈ అల్లర్లను ఉక్కుపాదంతో అణచివేయటానికి హంగేరీ నుండి బలగాలను రప్పించారు. చక్రవర్తిని తిరిగి సింహాసనం మీద కూర్చోపెట్టడం, ధనవంతులకు రక్షణ కల్పించటం వాళ్ల ఉద్దేశం.

నగరంలో యాభైవేల మంది కార్మికులు, స్టూడెంట్లు, నేషనల్ గార్డ్ సభ్యులు

సైన్యంతో తలపడటానికి సిద్ధమయ్యారు. అందరినీ సాయుధం చేశారు. బారికేడ్లు నిర్మించారు. సరిహద్దుకు ఆవలివైపు డెబ్భైవేల సైనికులు ఆజ్ఞలకోసం నిరీక్షించారు. చివరికి అక్టోబర్ 28 నాడు అనుకున్నంతా జరిగింది. సైన్యం మారణాయుధాలతో వియెన్నా మీద దాడిచేసింది. నాలుగు రోజుల్లో యుద్ధం ముగిసింది. కార్మికుల, విద్యార్థుల కోపం శతఘ్నులను నిలువరించలేకపోయింది. మూడువేల మంది వియెన్నా పౌరులు, పదమూడు వందల మంది సైనికులు హతులయ్యారు. రెండు వేల నాలుగు వందల మందిని అరెస్టు చేశారు. ఇరవై అయిదు మందికి మరణశిక్ష అమలు చేశారు. ఆస్ట్రియన్ తిరుగుబాటు అంతమైంది.

ఇంతటి పాశవిక దాడిని నిశ్శబ్దంగా భరించిన మధ్య తరగతి పట్ల కోపంతో వూగిపోయాడు మార్క్స్.

"జూన్, అక్టోబర్ నెలల్లో నిష్కారణంగా జరిగిన మారణకాండలు, ఫిబ్రవరి, మార్చిలనాటి ఆత్మత్యాగాలు, కౌంటర్ రివల్యూషన్ ప్రదర్శిస్తున్న "నరమాంస భక్షక" స్వభావం వల్ల ఒక విషయం స్పష్టమవుతుంది. ఇప్పుడెవరికీ ఎలాంటి సందేహమూ లేదు. పాత సమాజ మరణ వేదనను అంతమొందించటానికి విప్లవ ప్రతి హింస-రివల్యూషనరీ టెర్రర్- తప్పనిసరి" అని రాశాడు తన పత్రికలో.

అయితే, హింస అనివార్యమని చెబుతున్నప్పటికీ, అది పరిష్కారం కాదన్న విషయం కూడా స్పష్టమే. సైన్యం ముందర నిరసనలూ, బారికేడ్లూ నిష్ప్రయోజనమని తేలిపోయింది. కాయకష్టం చేసే కార్మికులు, సుశిక్షితమైన సైన్యంతో, దాన్ని బలపరిచే ధనిక వర్గంతో, ప్రభుత్వంతో యుద్ధం చేసి గెలవలేరు. మాటలతో రెచ్చగొట్టినా, వాస్తవ పరిస్థితులను సరిగానే అర్థం చేసుకున్నాడు మార్క్స్. పన్నుల రూపంలో సాక్షాత్కరించిందా సత్యం. ప్రజలందరూ ప్రభుత్వం మీద ఆధారపడి వున్నారని అనుకుంటారు. కాని నిజానికి ప్రభుత్వానికి ప్రాణం పోస్తున్నది ప్రజలే. ప్రజలు పొలాల్లో, కార్మికులు ఫాక్టరీల్లో, వ్యాపారస్తులు షాపుల్లో పని చేస్తే, షిప్పులు, రైళ్ల సరకులు రవాణా చేస్తేనే ప్రభుత్వం నడుస్తుంది. అంతేకాదు, ప్రజల వుత్పాదకతతోనే ప్రభుత్వానికి మనుగడ. రాజ భవనాలు, పార్లమెంట్లు, సైన్యం అన్నీ ప్రజలు కట్టే పన్నులతోనే సాధ్యం. అంతే ప్రజలు కట్టే పన్నులు లేకుండా ప్రభుత్వం ఒక్కరోజు కూడా కొనసాగలేదు. ప్రజలు, తమను నిర్బంధించే జైళ్లను, సంకెళ్లను తామే కొనుక్కుంటున్నారు.

రాజులు, ఈ ఆర్థిక రహస్యం తెలుసుకున్నారు గనుక, రాజ్యాంగబద్ధమైన ప్రభుత్వాలకు అంగీకరించారు. ప్రభుత్వానికి డబ్బులు ప్రవహించే కొళాయి పన్నుల వ్యవస్థ. దాన్ని మూసేస్తే ప్రభుత్వ కార్యకలాపాలు అగిపోవాల్సిందే. ఈ విషయాన్నే అక్టోబర్ 20 నాటి న్యూ రైనిష్ జైటుంగ్‌లో ప్రస్తావించాడు మార్క్స్. ప్రష్యన్ అసెంబ్లీకి ఇదే ఆయుధమైంది.

నవంబర్ 9 నాడు కొత్త ప్రధానమంత్రి కౌంట్‌బ్రాండెన్‌బర్గ్, ప్రష్యన్ నేషనల్ అసెంబ్లీని బెర్లిన్ నుండి, మరో చిన్నవూరు బ్రాండెన్ బర్గ్‌కు బదలాయించాడు. ఈ విషయమై, నిరసనలు వెల్లువెత్తకుండా వుండాలని నలభై వేల మంది సైనికులను కాపలాపెట్టి బెర్లిన్‌ను ముట్టడి చేశారు. నిస్సహాయులైన అసెంబ్లీ సభ్యులు తమకు ఓట్లేసిన పౌరుల్ని, అసెంబ్లీ తిరిగి బెర్లిన్‌కు వచ్చిందాకా పన్నులు కట్టవద్దని సూచించారు.

ఆ తర్వాత, నవంబర్ 17 నుండే ' no more taxes ' అనే పతాక శీర్షిక తన పత్రికలో రోజూ ప్రచురించాడు మార్క్స్. మరో యిద్దరు మిత్రులు షాపర్, ష్నైడర్ కూడా ఈ పిలుపును సమర్థిస్తూ సంతకాలు చేశారు. ఆ తర్వాత కొద్దిరోజులకే, ప్రజల్లో తిరుగుబాటు భావాలు రెచ్చగొడుతున్నారనే అభియోగం మీద మార్క్స్, షాపర్, ష్నైడర్‌లను కోర్టులో ప్రవేశపెట్టారు. అభియోగానికి సాక్ష్యం కూడా లభించింది. బాన్ నుండి డసెల్ డార్ఫ్ దాకా నిరసనకారులు 'పన్నులు కట్టొద్దు' అని మంత్రం జపిస్తూ, ప్రభుత్వ పన్నుల సేకరణ కేంద్రాల మీద దాడులు చేశారు. (ఈ పిలుపు మద్దతు సంపాదించింది గాని ప్రభుత్వానికి పెద్ద ప్రమాదమేమీ రాలేదు). చట్టపరంగా మార్క్స్ మీద ఒత్తిడి పెరిగింది. దేశద్రోహం నేరం మోపారు. పరువునష్టం దావావేసి మరోసారి కోర్టుకు లాగారు. మార్క్స్ అరెస్టు తథ్యమన్న వదంతులు వ్యాపించాయి. అయినా, తను ప్రభుత్వ వ్యతిరేక రచనలన్నీ ప్రచురించటం ఆపనని స్విట్జర్లాండ్‌లో వున్న ఎంగెల్స్‌కు రాశాడు మార్క్స్. "ఎట్టి పరిస్థితుల్లోనూ లొంగిపోకూడదు. పత్రికా హక్కుల్ని అన్ని రకాలా పరిరక్షించుకుందాం".

మార్క్స్, కోర్టులలో యుద్ధాలు కొనసాగిస్తుంటే, రాజుగారు తొమ్మిది నెలల క్రితం ఏర్పాటైన ప్రష్యన్ నేషనల్ అసెంబ్లీని రద్దు చేసి, తన కొత్త రాజ్యాంగం ప్రకారం ప్రజల హక్కులు కాలరాయటానికే, యుద్ధం ప్రకటించటానికే అధికారం చేపట్టాడు. ఇది సైనిక తిరుగుబాటు కన్నా తక్కువేమీ కాదన్నాడు మార్క్స్.



మొత్తం మీద రాజుగారి ఈ చర్యతో, దేశంలో ప్రతిపక్షం అనేది లేకుండా పోయి, రాజుగారికి తన స్థానం సుస్థిరమనిపించింది తాత్కాలికంగా.

★★★

1849 జనవరి నాటికి, ఎంగెల్స్ తిరుగు ప్రయాణానికి పరిస్థితులు అనుకూలంగా మారాయి. అరెస్టుల భయంతో ఇతర దేశాలకు వెళ్లిన మిత్రులు తిరిగి వచ్చి న్యూ రైనిష్ జైటుంగ్‌లో తమ కార్యకలాపాలు ప్రారంభించారు. ప్రభుత్వం వాళ్లమీద ఆరోపణల్ని ఉపసంహరించుకుంది. కోర్టు యుద్ధాలలో మార్క్స్ పక్కన నిలబడాలనుకున్నాడు ఎంగెల్స్.

క్రితం సంవత్సరం రాసిన ఒక వ్యాసం గురించి పరువునష్టం దావా కోసం ఫిబ్రవరి 7 నాడు కోర్టుకు హజరైన మార్క్స్, ఎంగెల్స్ కిక్కిరిసిన కోర్టురూంలో ప్రసంగించారు. "ప్రజల హక్కుల్ని కాపలా కుక్కలా కాపాడటం పత్రికల విధి. అధికారంలో వున్నవాళ్లని విమర్శించాలి. నిఘానేత్రం క్షణం కూడా రెప్ప వేయకూడదు. ఇది ప్రజల గొంతు". పత్రికలో ప్రచురించిన వ్యాసం ఈ బాధ్యతనే నిర్వర్తించిందన్నాడు మార్క్స్. ఈ సమస్యను చారిత్రక నేపథ్యంలో విశ్లేషిస్తూ మార్క్స్ "విప్లవం ఎందుకు విఫలమైంది? ఉన్నతస్థాయి రాజకీయ వర్గాలకే పరిమితమైంది. కింది అంచెలలో వున్న పాత బ్యూరోక్రసీ, పాత సైనికాధికారులు, పాత న్యాయవ్యవస్థ మాత్రం చెక్కు చెదరలేదు. నిజమైన రాజసేవకులు వీళ్లే. ఈ పునాదుల్ని పెకలించటమే పత్రికలు చెయ్యాల్సిన పని" అంటూ ముగించాడు. కరతాళధ్వనులతో మార్మోగింది హాలు.

పరువునష్టం అభియోగాన్ని తిప్పికొట్టిడం ఇక ఎంగెల్స్ వంతు. "విధి నిర్వహిస్తున్న సమయంలో పోలీసులు తాగివున్నారు". ఏ పోలీసు అధికారి పేరూ చెప్పలేదుగనక అభియోగానికి అర్థం లేదు. అంతేకాక ప్రత్యక్ష సాక్షి కథనాన్నే తాము యథాతథంగా ప్రచురించారు.

"కళ్లముందు కనిపించిన విషయాల్ని కూడా ప్రచురించకూడదంటే, ప్రతిరోజూ ప్రతి వార్తకూ కోర్టు అనుమతి తీసుకోవాలంటే, మంత్రిగారి నుండి పోలీసు కానిస్టేబుల్‌దాకా అందరూ అంగీకరించాకే ప్రచురించాలంటే, ఇక పత్రికా స్వాతంత్ర్యమనే మాటకే అర్థం లేదు. సందేహమెందుకు? పత్రికా స్వేచ్ఛను నిషేధించామని చెప్పండి. ఆ తర్వాత మేం నేరం చేశామని తీర్పు ఇవ్వండి".

ముగ్గుర్నీ నిర్దోషులుగా ప్రకటించింది న్యాయస్థానం.

(సశేషం)

■ ఇంటర్వ్యూ

కాంగ్రెస్ ఎటువంటి విధానాలైతే అనుసరించి ప్రజల తీవ్రవ్యతిరేకతను చవిచూసిందో అవే విధానాలను బిజెపి అనుసరిస్తోంది. పైగా బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల మధ్య మత విద్వేషాలను రెచ్చగొడుతోంది. మహిళలను పిల్లల్ని కనే యంత్రాలుగా చూస్తున్నారు. లౌకిక దేశాన్ని హిందూ దేశంగా ప్రచారం చేస్తున్నారు. దేశ ప్రజాస్వామ్యంపై దాడి చేస్తున్నారు. ముఖ్యంగా యువతలో మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్నారు. దేశంలో ముస్లింలు, క్రైస్తవులంటూ ఎవరూ లేరు. ఎవరైనా భారతదేశంలో ఉండాలంటే హిందువులుగా ఉండాల్సిందేనని బహిరంగ ప్రచారం చేస్తున్నారు. బలవంతపు మతమార్పిళ్ళకు పాల్పడుతున్నారు. ముస్లింలను తీవ్రవాదులుగా, దేశద్రోహులుగా చిత్రీకరిస్తున్నారు. ఇటువంటి దాడులను ప్రజలు ఎంతో కాలం చూస్తూ ఊరుకోరని, పోరాడతారని అంటున్నారు ఐద్వా అఖిల భారత నాయకులు **'సుభాషిణి అలీ'**. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ముస్లిం మహిళల సదస్సులో పాల్గొనడానికి వచ్చిన ఆమెతో 'సోపతి' సంభాషణ...

ప్రజలు చూస్తూ ఊరుకోరు

ప్రస్తుత చట్టాలు ఎలా పని చేస్తున్నాయంటారు?

చట్టాలన్నీ పెద్ద వాళ్ళ కోసం ఏర్పడినవే. ఏ కొత్త చట్టం వచ్చినా పేదలకు, మహిళలకు పెద్దగా ఉపయోగంఉండటం లేదు. ఎస్.సి, ఎస్.టి యాక్ట్ పెద్ద పోరాటం చేస్తేనే వచ్చింది. అయితే దాన్ని అమలు చేయడానికి ఎన్నో ఇబ్బందులు ఉన్నాయి. చట్టాలు తెస్తున్నారు. కాని దాని అమలు కోసం బడ్జెట్ కేటాయించరు. నిర్భయ ఘటన తర్వాత ఎంతో పెద్ద ఉద్యమం జరిగింది. దాంతో భయపడిన ప్రభుత్వం మహిళల రక్షణ కోసమంటూ నిర్భయ చట్టం తెచ్చారు. అసలు చట్టాల గురించి సామాన్య ప్రజలకు అవగాహనే లేదు. వాటిని ఉపయోగించుకోవడం దోపిడీ చేసేవాళ్ళకు తెలిసినంతగా దోపిడీకి గురవుతున్న వారికి తెలియదు. అందుకే ముందు ప్రభుత్వం చేయాల్సింది కొత్త చట్టం ఏదైనా వస్తే దాన్ని గురించి సామాన్య ప్రజానికానీకి తెలిసే విధంగా ప్రచారం చేయాలి.

గృహహింస చట్టంపై అనేక చర్చలు జరుగుతున్నాయి. దానిపై మీ అభిప్రాయం?

ఈ చట్టంలో మార్పులు చేయాలని చాలా మంది ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. మహిళల్ని, పేదల్ని హింసించే వాళ్ళు తమకు వ్యతిరేకంగా ఒక్క చట్టం వచ్చినా జీర్ణించుకోలేరు. అందుకే ఇటువంటి చట్టాలు దుర్వినియోగం అవుతున్నాయని లేనిపోని ప్రచారాలు చేసి వాటిని నిర్వీర్యం చేయాలని చూస్తున్నారు. అటువంటి వారి మాటలను మాత్రమే ప్రభుత్వం పట్టించుకుంటుంది. గృహహింస చట్టం వల్ల ఎంతో మంది మహిళలు హింస నుండి కాపాడబడుతున్నారు. దాన్ని మాత్రం గుర్తించడం లేదు. ఒక వేళ ఎక్కడైనా చట్టం దుర్వినియోగం అవుతుంటే సక్రమంగా అమలు జరిగేలా ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి. అలాగే వామపక్షాలు పోరాడి సాధించిన ఉపాధి హామీ చట్టం ఎందరో పేదలకు ఉపాధి కల్పించింది. కాని నేడు ఆ చట్టంలో మార్పులు తెచ్చి ప్రజల జీవనోపాధిని దెబ్బతీస్తున్నారు. మరోపక్క అధిక ధరలతో ప్రజలకు పూట గడవడం కష్టమయింది.

గతంలో కాంగ్రెస్ పాలనకు, నేటి బిజెపి పాలనకు తేడాలేమైనా ఉన్నాయంటారా?

పెద్దగా తేడా ఏమీ లేదు. అవినీతిలో కూరుకుపోయిన కాంగ్రెస్‌పై ఉన్న తీవ్ర వ్యతిరేకతతో ప్రజలు బిజెపికి ఓటేశారు. గతంలో కాంగ్రెస్ ఎటువంటి విధానాలైతే అనుసరించిందో అవే విధానాలు బిజెపి అనుసరిస్తోంది. విదేశీ పెట్టుబడుల కోసం వెంపర్లాడుతోంది. అమెరికాలాంటి సామ్రాజ్యవాద దేశానికి, మన దేశాన్ని జూనియర్ భాగస్వామిగా చేయడానికి ప్రయత్నాలు తీవ్రతరం చేస్తోంది. రాబోయే కాలంలో తమ అధికారాన్ని నిలుపుకోవడం కోసం బిజెపి ఇప్పటి నుండే ప్రయత్నం మొదలుపెట్టింది. దానికోసమే గాంధీ బొమ్మను వాడుకుంటూ స్వచ్ఛభారత్ అంటూ ముందుకు వచ్చింది. బిజెపి అధికారంలో ఉండడం వల్ల దేశం రెండు రకాల ప్రమాదాలు ఎదుర్కొంటోంది. ఒకటి విదేశీ సామ్రాజ్యవాదం, మరొకటి లౌకిక దేశమైన భారత్‌లో మైనార్టీలపై తీవ్రమైన దాడులు చేస్తూ ప్రజల మధ్య మతవిద్వేషాలను రెచ్చగొడుతున్నారు.

బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మైనార్టీలపై దాడులు పెరిగాయంటున్నారు...?

అవును. ఇది అందరికీ తెలిసిన విషయం. కనిపిస్తున్న విషయం. బిజెపి ఒక మతోన్మాద పార్టీ. ఇప్పుడు అధికారాన్ని అడ్డుపెట్టుకొని తన ప్రయత్నాన్ని ఇంకాస్త ముమ్మరం చేసింది. ముస్లింలపై దాడులు పెంచింది. బలవంతపు మతమార్పిడులు చేస్తోంది. ముస్లింలంటే తీవ్రవాదులుగా చిత్రీకరిస్తోంది. ఎక్కువమందిని పెళ్ళి చేసుకునే వారిగా, పిల్లల్ని కనేవారిగా చూపుతోంది. దేశంలో ముస్లింల జనాభా పెరిగి హిందువుల సంఖ్య తగ్గిందని అనవసరపు ప్రచారం చేస్తోంది. లవ్ జీహాద్, ఘర్‌వాపసీ పేరుతో దాడులు పెంచుతోంది. ముస్లింలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా ఎవరైనా మాట్లాడితే సాక్ష్యాలు లేకుండా చేస్తున్నారు. ఒకపక్క ముస్లింలు పేదరికంతో అల్లాడుతున్నారు. వారు నివసించే ప్రాంతాలన్నీ మురికి కూపాలుగా ఉన్నాయి. హైదరాబాద్ పాతబస్తీకి వెళితే ముస్లింలు ఎంత దుర్భరమైన జీవితాన్ని అనుభవిస్తున్నారో అర్థమవుతుంది. అక్షరాస్యత, ఉపాధి, అభివృద్ధి అన్నింట్లో వెనకబడే ఉన్నారు.

ముస్లింలను పరాయి దేశస్థులుగా చిత్రీకరిస్తున్నారు కదా...!

పరాయి దేశస్థులుగానే కాదు వారిని దేశద్రోహులంటున్నారు. ఇది పూర్తి అవాస్తవం. ఎంతో మంది ముస్లింలు దేశస్వాతంత్ర్యం కోసం పోరాడారు. ఎన్నో త్యాగాలు చేశారు. మా అమ్మ కెప్టెన్ లక్ష్మీ సెహగల్ నేతాజీ ఏర్పాటు చేసిన 'అజాద్ హిందు ఫౌజ్ ' దళంలో పని చేశారు.

నేతాజీకి వ్యక్తిగత సెక్రటరీగా పని చేసిన అబిదున్ హసన్ ఒక ముస్లిం. ఆయన హైదరాబాదీ. ఆనాటి నుండే ఆ కుటుంబంతో మాకు మంచి సంబంధాలు ఉన్నాయి. ఆనాడు దేశం కోసం నేతాజీతో కలిసి ఆయన పనిచేశారు. వారి పిల్లలు మాతోనే పెరిగారు. హైదరాబాద్ వచ్చిన ప్రతిసారీ కచ్చితంగా హసన్ కుటుంబాన్ని కలుస్తాను. నేతాజీ ఇచ్చిన 'జైహింద్' అనే నినాదం బాగా ప్రాచుర్యం పొందింది. వాస్తవానికి 'జైహింద్' అనే నినాదం ఆనాడు ఇవ్వడం అవసరమని సూచించింది ముస్లిం అయిన హసన్. ఈ విధంగా దేశం కోసం మతంతో సంబంధం లేకుండా అందరూ పోరాటం చేశారు. కాబట్టి బిజెపి అనవసరమైన తప్పుడు ప్రచారాలు చేసి ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు మానుకోవాలి.

నేతాజీ ఇచ్చిన 'జైహింద్' అనే నినాదం బాగా ప్రాచుర్యం పొందింది. వాస్తవానికి 'జైహింద్' అనే నినాదం ఆనాడు ఇవ్వడం అవసరమని సూచించింది ముస్లిం అయిన హసన్. నేతాజీకి వ్యక్తిగత సెక్రటరీగా పని చేసిన అబిదున్ హసన్ ఒక ముస్లిం. ఆయన హైదరాబాదీ.

విద్యా విధానంలో వారు తెచ్చే మార్పుల గురించి ఏమంటారు?

నేను ముందే చెప్పినట్లు బిజెపి దేశాన్ని హిందూ దేశంగా మార్చాలన్న లక్ష్యం పెట్టుకుంది. దాని కోసమే అధికారాన్ని ఉపయోగించుకుంటోంది. మొదట వారి ప్రయత్నం విద్యా విధానంలో మార్పులు తీసుకురావడం. హిందూమతాన్ని విద్యా విధానంలో చొప్పించడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అశాస్త్రీయ విద్యను పిల్లల మనసుల్లో చిన్నతనం నుండే ఎక్కించి వారిలో హిందూ మతోన్మాదాన్ని పెంచిపోషించడానికే వారి ప్రయత్నమంతా. దాని కోసమే ప్రతి హిందూ స్త్రీ నలుగురు పిల్లల్ని కనాలని ప్రచారం చేస్తున్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ అనుసరిస్తున్న విధానాలు, మాటలు దేశ ప్రజాస్వామ్యం, రాజ్యాంగంపై దాడి చేస్తున్నట్లు స్పష్టంగా అర్థమవుతుంది.

మరి వీటన్నింటిపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి చేస్తున్న ప్రయత్నం?

బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను జనంలోకి తీసుకెళుతున్నాం. ఒక పక్క పెరిగిన అధిక ధరలు, ఉపాధి లేకపోవడం ఇవన్నీ ప్రజలను అలోచింప చేస్తున్నాయి. మరోపక్క మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ వారు చేస్తున్న అల్లర్లు, మహిళలకు వ్యతిరేకంగా చేస్తున్న ప్రచారాలు ప్రజలు ఈ పాటికే అర్థం చేసుకుంటున్నారు. ప్రజల వ్యతిరేకత పోరాట రూపంలోకి రావడానికి ఇంక ఎంతోకాలం పట్టదు. అటువంటి పోరాటాలకే ప్రజలను సిద్ధం చేస్తున్నాం. ఇప్పటి వరకు నోరువిప్పని ముస్లిం మహిళలు ఇప్పుడు ముస్లిం మహిళల సదస్సులో తమ గొంతు విప్పారు. తమ సమస్యలను బయటకు చెప్పుకుంటున్నారు. భవిష్యత్తులో తమపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా ఉద్యమం చేస్తారు.

ఇంటర్వ్యూ: సలీమ, 9490099083

స్ఫూర్తినిచ్చిన గురువు ■

అన్నింటిపైనా అవగాహన కలిగించారు

నేను ఇంటర్ ద్వితీయ సంవత్సరం హెచ్.ఇ.సి గ్రూప్ చదువుతున్నాను. మా నాన్న సుధాకర రెడ్డిగారే నాకు చదువుపై ఆసక్తిని, స్ఫూర్తిని కలిగించిన గురువు. ఆయన ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తూ తన పిల్లలను కూడా ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలోనే చదివించాలని ఆయన తపన. అదే ప్రైవేటు స్కూల్లో చదువుతున్న నన్ను ప్రభుత్వ పాఠశాలలో చేరేట్టు చేసింది. ప్రైవేటు స్కూళ్ళలో అయితే ప్రత్యేక తరగతుల పేరుతో కాల హరణ జరుగుతుందని నన్ను, మా అమ్మను ఒప్పించి, గవర్నమెంటు కాలేజీలో చేర్పించారు. ఇప్పుడు నేను నా క్లాసు పుస్తకాలతో పాటు, చాలా స్వేచ్ఛగా సమయాన్ని మా నాన్న వ్యక్తిగత గ్రంథాలయంలోని పుస్తకాలను చదవడానికి ఉపయోగించుకోగలుగుతున్నాను. ప్రైవేట్ కాలేజీలకు కట్టే ఫీజుతో మంచి పుస్తకాలు కొని చదువుకుంటున్నాను. పుస్తక పఠనం ద్వారానే మనిషి పరిపూర్ణుడవుతాడనే విషయం మా నాన్న ద్వారానే తెలిసింది.

ఆయన నన్ను ఎప్పుడూ మార్కుల కోసం ఆలోచించొద్దు అని, విషయావగాహనపై దృష్టి సారించాలని, స్వతంత్ర అభ్యాసకురాలిగా ఎదగాలని చెప్తుంటారు. దిన, వార, మాస పత్రికలలోని ఎడిటోరియల్స్ చదవాలని ప్రోత్సహిస్తుంటారు. వీటి వల్ల ప్రపంచ జ్ఞానం తెలుస్తుంది. మేటి రచయితగా ఎదగాలని, మంచి సమాజ నిర్మాణంలో నీ వంతు సహకారం ఉండాలని చెప్తుంటారు. మాతృభాష గొప్పదనం తెలిసిన ఆయన తన పిల్లలమైన మమ్మల్ని తెలుగు మీడియంలోనే చదివించారు. తెలుగు, ఇంగ్లీషు భాషల్లో పట్టు ఉండాలని ఆ భాషల్లోని మెళకువలు నేర్పారు. ఆయన సహకారంతోనే చిన్న చిన్న కవితలు, కథలు రాసి పత్రికలకు పంపుతున్నాను.

– జి.సర్వజ్ఞారెడ్డి, జప్తిలింగారెడ్డిపల్లి

స్ఫూర్తినిచ్చిన గురువు ఎవరు?

బడికి వెళ్ళినప్పట్నించి కాలేజీ దశ వరకు ఎందరో ఉపాధ్యాయులు మనకు పాఠాలు బోధిస్తారు. వారిలో కొంతమంది గుర్తుండిపోతారు. కొందరు గొప్ప స్ఫూర్తిని ఇస్తారు. వారు చెప్పిన పాఠాలుగానీ, కొన్నిమంచి మాటలు గానీ మనసులో ముద్రించుకుపోతాయి. ఆవిధంగా మిమ్మల్ని ప్రభావితం చేసిన ఉపాధ్యాయుల గురించి ఈ శీర్షికకి రాయండి. మీకు స్ఫూర్తినీ, ఉత్తేజాన్నీ ఇచ్చి ప్రోత్సహించిన ఉపాధ్యాయుల్ని ఈ శీర్షిక ద్వారా గుర్తు చేసుకోండి.

మీ రచనతో పాటు ఫోటో కూడా పంపండి. 'సోపతి'లో ప్రచురిస్తాం.

చిరునామా: సోపతి, ప్రజాశక్తి ఆదివారం సంచిక, ప్రజాశక్తి తెలుగు డైలీ, 21/1, ఎమ్.హెచ్.భవన్, అజామాబాద్, ఇండస్ట్రియల్ ఏరియా, బాగలింగంపల్లి, హైదరాబాద్-20

■ పురస్కారం

చాలా చిన్న ఊరది. రవాణా సౌకర్యాలు ఏ మాత్రం లేక ఒక మూలకు విసిరేసిన ద్వీపంలాగా వుంటుందా వూరు. పేరు "కొరంగ". ఆ మారు మూల గ్రామానికి 'రితూ'ని పాఠశాల ఉపాధ్యాయునిగా రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తుంది. రితూ నానా కష్టాలు పడి ఆ గ్రామానికి చేరుకుంటుంది.

ఊరి పెద్దను కలిశాక ఆమెకో విషయం తెలుస్తుంది. ఆ ఊళ్ళో స్కూలు గత పదేళ్ళక్రితం నుండి తెరవడం లేదని. ఆమె విస్తుపోతుంది. గ్రామస్థుల సహకారంతో స్కూలు తెరిచి పిల్లలకు విద్య నేర్పాలని అనుకుంటుంది. స్కూలు టీచర్‌గా రావడానికి ముందు ఆమె భర్తను కోల్పోయిన దు:ఖంలో డిప్రెషన్‌కి గురి అవుతుంది. స్కూలు టీచర్‌గా ఆ దు:ఖాన్ని మర్చిపోవాలన్నది ఆమె సంకల్పం.

గ్రామస్తులు ఆమెను అనుమానంగా చూస్తారు. ఇంటింటికీ తిరిగి ఆమె పిల్లలని స్కూలుకి పంపమని అడుగుతుంటే అవమానిస్తారు. గ్రామం విడిచి వెళ్ళకపోతే చంపేస్తామని బెదిరిస్తారు. అయినా ఆమె వేటికీ బెదరదు. అదరదు.

మొలకెత్తిన 'జ్ఞాన దాహం' అనే నిప్పు రవ్వను ఏ ప్రళయాగ్ని కీలలూ అంతరింప జేయలేవని తేల్చి చెప్పారు.

ఇది 1991లో వచ్చిన ఫిరంగోటి (ద స్పార్క్) అనే అస్సామీ చలన చిత్రం కథ. దర్శకుడు జాహ్ను బారువా! ఈ సంవత్సరం ప్రకటించబడిన పద్మ భూషణ్ అవార్డు ఈ సృజనాత్మక దర్శకుడిని వరించింది.

★★★

జీవితంలోని సున్నితమైన అంశాలకు సునిశితమయిన చలన చిత్ర రూపం ఇచ్చే జాహ్ను బారువా అక్టోబర్ 17, 1957లో అస్సాంలోని శిబసాగర్ దగ్గర వున్న 'బకాటా'లో జన్మించారు. దేబేశ్వర్ బారువా, గుణబతి బారువా జాహ్ను బారువా తల్లిదండ్రులు. గౌహతిలో డిగ్రీ పూర్తి చేసిన తరువాత పూణెలో డిప్లొమా ఇన్ ఫిలిం డైరెక్షన్ కోర్సు చేశారు. భార్య గాయత్రి బారువా కూడా చిత్ర దర్శకురాలే.

ఒక పెద్ద హింస చోటు చేసుకుంటే మాత్రమే అందరి దృష్టినీ ఆకర్షించగలిగే ఈశాన్య ప్రాంత రాష్ట్రమయిన అసోం నుండి సృజనాత్మక రంగంలో విజయకేతనం ఎగురవేస్తున్న వారిలో జాహ్ను బారువా అగ్రగణ్యుడు. తీసినవి తక్కువ సినిమాలే అయినా అన్నీ ఆలోచనా స్ఫోరకమయిన అద్భుతమయిన చిత్రాలే.



సినిమాకి కొత్త నిర్వచనం

"అసోంలో అపారమైన సహజ వనరులున్నాయి. టీ తోటలు, అడవులు, ఖనిజ సంపద, నీటి సౌకర్యాలు... వీటన్నిటినీ మనం సక్రమంగా ఉపయోగించుకోలేదు. గాంధీయిజంలో చరఖా ఒక సంకేతం. దాన్ని గనుక మనం సక్రమంగా వినియోగించుకున్నట్లయితే గాంధీ విలువలని, సందేశాన్ని జీవితంలోకి, అనుభవంలోకి అనువదించుకున్నట్లయితే అసోం ఇలాంటి పరిస్థితిలో ఉండేది కాదు. ఇంతెందుకు? జాహ్ను బారువా అనేవాడు మరో ప్రత్యామ్నాయ వృత్తిలో వుండి వుండేవాడు"

చివరకు ఒకరిద్దరు సానుకూలంగా స్పందిస్తే ఆ ఇద్దరు పిల్లలతోనే ఆమె గ్రామంలోని ఒక పెద్ద చెట్టుకింద పాఠశాల తెరుస్తుంది. ఒకరిద్దరు పిల్లలు కాస్తా యాభైమంది అవుతారు. గ్రామస్తులంతా శ్రమదానం చేసి, చందాలు వేసుకుని ఒక చిన్న పాఠశాల కడతారు. పూరిపాకే కావచ్చు, కానీ అది ఒక జ్ఞాన మందిరం.

అంధకారంలో వున్న గ్రామానికి పాఠశాలతో వెలుగు వస్తుంది. ఊరి ప్రజల అమాయకత్వాన్ని జ్ఞానం సరైన అవగాహనగా మారుస్తుంది.

అది 1962. చైనాతో ఇండియా యుద్ధం చేస్తున్న సమయం. ఒక రోజు రితూ పక్కనే వున్న టౌనుకి వెళితే యుద్ధం జరుగుతున్న విషయం తెలుస్తుంది. రితూ ఒక చిన్న ట్రాన్సిస్టర్ ఊళ్ళోకి తెస్తుంది. దాని ద్వారా అందరూ యుద్ధ వార్తలు వింటూ వుంటారు.

అదే సమయంలో ఆ ఊరినుండి వెళ్ళిపోయిన ఒక భూస్వామి కుమారుడు ఊరికి తిరిగి వస్తాడు. పచ్చపచ్చగా వున్న స్కూలును తన పరం చేయమంటాడు. స్కూలు తనదేనంటాడు.

అందుకు రితూ ఒప్పుకోకపోతే... ఆమె మీద భౌతిక దాడులు చేయిస్తాడు. చివరకు గ్రామస్తుల సహకారంతో నిర్మించిన పాఠశాలను తగులబెట్టిస్తాడు.

అయినా రితూ చలించదు. గ్రామస్తులంతా ఒక్కొక్కరుగా వచ్చి ఆమె వెనక నిలబడతారు. ఆమెకు సంఘీభావం ప్రకటిస్తారు. వాళ్ళ హృదయంలో

'లగేరహో మున్నా భాయ్' భారతదేశాన్ని కుదిపేస్తున్న రోజులవి. గాంధీ అహింసా సిద్ధాంతానికి బాలీవుడ్ కొత్త రూపును ఇచ్చి యువతరాన్ని గాంధీయిజం వైపు మళ్ళించే బృహత్కార్యానికి నాంది పలికిన చిత్రంగా 'లగేరహో మున్నాభాయ్' సంచలనం సృష్టించిన రోజులు.

గాంధీయన్ ఫిలాసఫీ లేదా గాంధీయిజం అనేది ఒక సీరియస్ సబ్జెక్ట్. బాగా డిస్టర్బ్ చెందిన అస్సాం ప్రాంతానికి చెందినవాడుగా, హింసతో అతలా కుతలమయిన ఈశాన్య రాష్ట్రాలకి చెందిన వాడుగా నేను చెబుతున్నాను. ఇవాళ దేశ వ్యాప్తంగా, ఆ మాటకొస్తే ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న హింసలో 80శాతం హింస అర్థం లేనిదే. దీన్ని నివారించడానికి కావలసింది గాంధీయిజమే. హింసను అహింస మాత్రమే ఎదుర్కోగలదు. గాంధీయిజం అంటే అహింస మాత్రమే కాదు. ఇంకా చాలా వుంది. అహింసావాది తాత్విక మూలం అర్థం కాకపోతే గాంధీయిజమూ అర్థం కాదు. అప్పుడు 'లగేరహో మున్నాభాయ్' లాంటి సినిమాలే వస్తాయి" అని ఒక ఆంగ్ల దినపత్రికకి ఇచ్చిన ఇంటర్వ్యూలో జాహ్ను బారువా అభిప్రాయ పడ్డాడు.

'లగే రహో మున్నాభాయ్' వచ్చిన రెండేళ్ళకి జాహ్ను 'మైనే గాంధీకో నహీ మారా' అనే హిందీ చిత్రానికి దర్శకత్వం వహించాడు. సుప్రసిద్ధ హిందీ నటుడు అనుపమ్ ఖేర్ ఈ చిత్రానికి నిర్మాతగా వ్యవహరించాడు.

73 సంవత్సరాల రిటైర్డ్ యూనివర్సిటీ ప్రొఫెసర్‌గా అనుమప్ ఖేర్ నటించగా ఆయన కూతురిగా ఊర్మిళ మతోండ్కర్ నటించింది. వృద్ధాప్యంలో డిమెన్షియాకి గురి అయిన వ్యక్తిగా గాంధీని తనే కాల్చి చంపాననే భ్రమాన్విత లోకంలో కూరుకుపోయిన ప్రొఫెసర్‌గా అనుపమ్‌ఖేర్ అద్భుతమైన నటన ఈ చిత్రానికి ప్రాణం.

"అసోంలో అపారమైన సహజ వనరులున్నాయి. టీ తోటలు, అడవులు, ఖనిజ సంపద, నీటి సౌకర్యాలు... వీటన్నిటినీ మనం సక్రమంగా ఉపయోగించుకోలేదు. గాంధీయిజంలో చరఖా ఒక సంకేతం. దాన్ని గనుక మనం సక్రమంగా వినియోగించుకున్నట్లయితే గాంధీ విలువలని, సందేశాన్ని జీవితంలోకి, అనుభవంలోకి అనువదించుకున్నట్లయితే అసోం ఇలాంటి పరిస్థితిలో ఉండేది కాదు. ఇంతెందుకు? జాహ్ను బారువా అనేవాడు మరో ప్రత్యామ్నాయ వృత్తిలో వుండి వుండేవాడు" అంటాడు బారువా ఒక ఆంగ్ల దిన పత్రికకి ఇచ్చిన ఇంటర్వ్యూలో.

అతడి ఉద్దేశ్యంలో గాంధీయిజం ఒక రాజకీయ సిద్ధాంతం కాదు. ఒక జీవన విధానం. అది జీవితంలోని సున్నితమయిన అంశాలకు, సునిశితమయిన దృక్కోణానికి ప్రాణం పోస్తుంది.

జాహ్ను బారువా సినిమాలన్నీ సామాజిక అంశాల చుట్టూ పరిభ్రమిస్తుంటాయి. జీవితంలోని అనేకానేక చీకటి కోణాల వైపు దృష్టిని సారిస్తాయి. ఇప్పుడున్న జీవితాన్ని మరింతగా ఉన్నతీకరించడం ఎలా అని శోధిస్తాయి.

'మై గాంధీకో నహీ మారా' (నేను గాంధీని హత్య చేయలేదు), కొనికార్ రామ్‌ధేను (హరివిల్లుపై స్వారీ), హకా గోరోలి బహుదూర్ (ఇక్కడికి సముద్రం చాలా దూరం), పోఖీ, ఎండ్ ది రివర్స్ ఫ్లోస్ (మరియు నది ప్రవహిస్తూనే ఉంటుంది), ఫిరంగోటి (నిప్పురవ్వ), బంధన్ (బంధం)... ఈ సినిమాలు అన్నీ బారువా నిబద్ధతకి నిదర్శనంగా నిలిచే చిత్రాలు. సినిమా కథాంశంలోనే కాదు, పేర్లు పెట్టడంలో కూడా అతడిది విలక్షణమయిన శైలి.

జీవితంలో వుండవలసిన నైతికత, నిబద్ధత, సౌశీల్యం వంటి లక్షణాలకి పెద్ద పీట వేసిన చిత్రాలు అతడివి.

26/11 ఘటనల తర్వాత భారత సినీ పరిశ్రమ స్పందించాల్సినంతగా స్పందించలేదు అన్నది జాహ్ను బారువా అభిప్రాయం. ఉగ్రవాదం/ దాని ఫలితం ఎక్కువగా అమాయకులైన సామాన్య మానవుల మీదే పడుతుందన్నది అందరికీ తెలిసిందే! నిజానికి ఈ దుశ్చర్యలతో అతడికి ఎంత మాత్రమూ సంబంధం లేదు.

తమ ప్రత్యక్ష, పరోక్ష ప్రమేయం ఏ మాత్రమూ లేని ఎన్నో సంఘటనలు తమ తమ జీవితాలని అల్లకల్లోలం చేస్తూ వుంటే, హృదయంలో పొంగి పొర్లే దు:ఖ సముద్రాన్ని దాటడం ఎలాగా?

73 సంవత్సరాల దండేశ్వర్, హకినిల కథ బంధన్. వాళ్ళిద్దరూ ఒంటరి వృద్ధ దంపతులు. వృద్ధాప్యంలో ఆదుకోవాల్సిన కొడుకూ, కోడలూ చనిపోతే, మనవడి కోసం క్షణం క్షణం జీవితాన్ని పొడిగించుకుంటూ వస్తున్న వాళ్ళు ఇద్దరూ! మనవడు 'పోనా' ముంబయిలో ఒక ఇంజనీరింగ్ కాలేజీలో చదువుతూ ఉంటాడు. మనవడే వారి లోకం. వారికి మరో లోకం లేదు. వాళ్ళ ఒంటరి జీవితంలో జతిన్ ఒక ఓదార్పు. జతిన్ హైకోర్టు లాయర్.

అంతా బావుంది అనుకుంటున్న సమయంలో ఒక కుదుపు. ఒకనాటి రాత్రి మనవడు హఠాత్తుగా కనపడకుండా పోతాడు. ఏమయిందో ఎవరికీ తెలియదు. మనవడిని వెతుక్కుంటూ 73 సంవత్సరాల వృద్ధుడు దండేశ్వర్ ముంబయికి ప్రయాణమవుతాడు. ముంబయిలో అతడి అన్వేషణకి ఏం ఫలితం లభించింది?

ఎంతో ఉజ్వలమయిన భవిష్యత్ వున్న పోనా 26/11 ఉగ్రవాద ఘటనకి బలి అయిపోతాడు. ఒక చిగురుటాకు, ఒక పండుటాకు ఒకేసారి రాలిపోయినయి.

కసబ్ తోనూ, జిహాద్‌తోనూ, లేదా భజరంగ్‌దళ్‌తోనూ వి.హెచ్.పి.తోనూ లేదా పాకిస్తాన్ భారత్ రాజకీయాలతోనూ అతడికేం సంబంధం? అతడికేమీ కానివారు, అతడి కలలను చిదిమి వేస్తే ఎవరు బాధ్యత వహిస్తారు? 26/11 ఘటనల ఆధారంగా నిర్మించిన ఈ చిత్రం చూస్తుంటే నాకు మలయాళంలో, ఎమర్జెన్సీ కాలం నాటి దురాగతానికి బలయిపోయిన రాజన్ గుర్తుకు వచ్చాడు.

మనిషి మీద ఎంత హింసను గుమ్మరిస్తున్నది వ్యవస్థీకృతమయిన రాజ్యం. అవ్యవస్థీకృతమయిన హింస. హింసకీ అహింసకీ నడుమ అస్థిత్వం కోసం పెనుగులాడే ఒంటరి పావురంకదా మనిషంటే!

జాహ్ను బారువా సినిమాలు ఇలాంటి సున్నితమయిన అంశాలు ఎన్నింటినో చర్చకు పెడతాయి. మనలో లోపలి సున్నితత్వాన్ని తట్టి లేపుతాయి.

★★★



73 సంవత్సరాల రిటైర్డ్ యూనివర్శిటీ ప్రొఫెసర్‌గా అనుమప్ ఖేర్ నటించగా ఆయన కూతురిగా ఊర్మిళ మతోండ్కర్ నటించింది. వృద్ధాప్యంలో డిమెన్షియాకి గురి అయిన వ్యక్తిగా గాంధీని తనే కాల్చి చంపాననే భ్రమాన్విత లోకంలో కూరుకుపోయిన ప్రొఫెసర్‌గా అనుపమ్‌ఖేర్ అద్భుతమైన నటన ఈ చిత్రానికి ప్రాణం.

తమిళ సినిమాలు, అస్సామీ సినిమాలు, హిందీ సినిమాలు అంటూ విడివిడిగా లేవు. ఉన్నది ఒకటే సినిమా. సంగీతం లాగే సినిమా కూడా విశ్వ మానవ భాష. దాన్ని ప్రజల దగ్గరకు ఎలా తీసుకుని వెళతాము అన్నదే సృజనకారుల సమస్య.

భాష ఏదయినా మానవ హృదయ సంస్పందన ఒకటే! కనుక భాష ముఖ్యంకాదు. భావం ముఖ్యం.

ఇది జాహ్ను బారువా 'మైనే గాంధీకో నహీ మారా!' సినిమాకు కోడక్ ఇంటర్నేషనల్ ఫిలిమ్ అవార్డు గెల్చుకున్న సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పిన మాట.

'మైనే గాంధీకో నహీ మారా!' సినిమాను జపాన్‌లో ప్రేక్షకుల కోరిక మేరకు మూడు సార్లు స్క్రీన్ చేయవలసి వచ్చిన సందర్భాన్ని ఇష్టంగా గుర్తు చేసుకుంటూ "వాళ్ళు అవార్డుతో పాటు మరో సినిమా తీయడానికి కావలసినంత రా ఫిలిమ్ కూడా ఇచ్చారు" అని చెప్పాడు.

జాహ్ను బారువా పలు అవార్డులతో పాటు 2003లో పద్మశ్రీ అవార్డు, భూపెన్ హజరికా అవార్డు అందుకున్నారు. భారత ప్రభుత్వం ఇప్పుడు పద్మభూషణ్ ఇచ్చి తనను తాను గౌరవించుకుంది.

విభిన్న కులాలు, మతాలు కలగలిసి జీవించే భారతదేశంలో భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించే సాంస్కృతిక రాయబారులు జాహ్ను బారువా సినిమాలు. జాహ్నుకి శుభాకాంక్షలు.

– వంశీకృష్ణ, 9573427422

■ మలిసంధ్య

నలుగురికీ సాయంగా...

నా పేరు ఓరుగంటి అంతయ్య. 1999లో నల్గొండ జిల్లా తుంగతుర్తిలో ఉపాధ్యాయ వృత్తినుండి రిటైరయ్యాను. తర్వాత కొద్ది రోజులకే ఎ.పి. ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడిగా ఎన్నికయ్యాను. అప్పటి నుండి ఇప్పటి వరకు అందులో సేవలు చేస్తూ, రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలపై ఉద్యమాలు, పోరాటాలు చేస్తున్నాను. ముఖ్యంగా ఫ్యామిలీ పెన్షనర్లు (మహిళలు) అధికంగా చదువు సంధ్య లేని వాళ్ళకు సహాయ సహకారాలు అందించడం ఎంతో సంతృప్తి కలిగిస్తుంది. సి.పి.ఎం. పార్టీలో డివిజన్, మండల కమిటీ సభ్యునిగా, గ్రామ కార్యదర్శిగా పని చేస్తూ, మండల కేంద్రంలో చురుకైన పాత్ర నిర్వహిస్తూ అక్కడి యువకులకు ఆదర్శంగా పని చేస్తున్నాను.

ప్రజాసంఘాల్లో, సి.ఐ.టి.యులో డివిజన్, మండల స్థాయిలో పని చేస్తూ బిల్డింగ్ వర్కర్లను (తాపీమేస్త్రీ) సంక్షేమ బోర్డులో సభ్యులుగా చేర్పించి గుర్తింపు కార్డులు ఇప్పించడం అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్ల సంఘాన్ని తుంగతుర్తి ప్రాజెక్టు పరిధిలో (2005) కార్యకర్తలు పాల్గొనేలా చేస్తాను. వి.బి.కె, కంప్యూటర్ టీచర్లు, ఉపాధిహామీ కూలీలు, హమాలీ వర్కర్ల సమస్యలపై వారిని సంఘటితం చేసి పోరాటాలు నిర్వహించడం, గ్రామ ప్రజలకు రేషన్ కార్డులు, పెన్షన్లు, జాబ్ కార్డులకు దరఖాస్తు రాయడం, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడం వంటి పనులతో సంతృప్తికరమైన, ఆరోగ్యకరమైన మలిసంధ్య జీవితం గడుపుతున్నాను.

- వి.అంతయ్య

'బోర్' అనే పదం నా డిక్షనరీలో లేదు

క్రమ శిక్షణ, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటూ 30 సంవత్సరాలు ప్రభుత్వ ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించారు. గెజిటెడ్ హెచ్.ఎం.గా రిటైరయ్యాను. ప్రభుత్వ ఉద్యోగం సామాజిక బాధ్యతగా నిర్వర్తించాననే తృప్తి వుంది. రిటైరయ్యాక అభ్యుదయ మహిళా సంఘం ఉపాధ్యక్షురాలిగా నిజాంబాద్‌లో ఉంటూ 80కి పైగా కులాంతర వివాహాలు చేశాను. మహిళా సమస్యలపై అవగాహనతో సారా ఉద్యమంలో పనిచేశాను. ఉద్యోగ విరమణ రోజే పది వేల రూపాయలు ఎ.పి.టి.ఫ్.కి బాలికల ఖర్చులకి ఇచ్చాను. 'సమిష్టి' స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తూ బాలికల కోసం కృషి చేయాలని ఈ పని ప్రారంభించాను.

ప్లాస్టిక్ సంచులకు బదులుగా నేత సంచులు, వాటి పైన 'ఆడపిల్లలని రక్షిద్దాం - సేవ్ గర్ల్ చైల్డ్' అని రాసి వాటిని సమావేశాల్లో, నా దగ్గరకొచ్చే స్నేహితులకు పంచుతుంటాను. పర్యావరణ పరిరక్షణ బాధ్యతగా కూరలు, పండ్ల చెట్ల చుట్టూ తిరుగుతూ, నా చుట్టూ ఉన్న పదిమందికి ఉపయోగపడేలా చేస్తుంటాను.

తెలంగాణ శరీర దాతల సంఘ అధ్యక్షురాలిగా మా కుటుంబ సభ్యులతో చర్చించి మా నాన్నగారు చనిపోయినప్పుడు ఆయన శరీరాన్ని సాదాన్ మెడికల్ కాలేజీకి, కళ్ళు ఐకేర్ హాస్పటల్‌కి డొనేట్ చేశాను. ఎన్నికల సమయంలో 'మంచి వాళ్ళకే ఓటెయ్యాలని' ప్రచారం చేశాను. టైంపాస్, బోర్ అనే పదాలు నా డిక్షనరీలోనే లేని పదాలు. యోగా, వాకింగ్ చేస్తూ ప్రశాంత జీవితం గడుపుతూ ఆనందంగా ఉన్నాను.

- గుత్తా జ్యోత్స్న, 9949967565

రచయితలకు సూచనలు

✎ 'సోపతి' కోసం వ్యాసాలు, కథలు, కవితలు పంపించండి.

✎ కథకు పేజీల పరిమితి లేదు. కథ అయి వుండాలి, అంతే! చదివించే గుణమే ప్రధానం.

✎ అనువాద కథ, కవితలు కూడా పంపించవచ్చు. మూల రచయిత అనుమతి పత్రం తప్పనిసరి.

✎ యాత్రా కథనాలకు ప్రత్యేక ప్రాధాన్యం. మీరు చూసి వచ్చిన ప్రదేశాల గురించి, మీ అనుభవ నేపథ్యంలో రాసి, తగిన ఫోటోలతో పంపించండి.

✎ రచనల్ని తిప్పి పంపాలనుకునేవారు తగిన స్టాంపులున్న కవర్‌ని జత చేయాలి.

✎ రచనతో పాటు రచయిత అడ్రసు ఉండాలి.పిన్‌కోడ్ నెంబరు తప్పనిసరి అవసరం. మీ ఫోను నెంబర్, వీలయితే ఈమెయిల్ కూడా ఇవ్వడం మంచిది.

✎ రచనల ప్రచురణకు సంబంధించి ఫోన్లలో ఎలాంటి సంప్రదింపులకు తావు లేదు.

✎ ఆరోగ్యకరమైన హాస్య, వ్యంగ్య రచనలకు ప్రాధాన్యం వుంటుంది.

✎ సమీక్షకోసం పుస్తకాలు పంపేవారు రెండు ప్రతులు పంపించాలి.

చిరునామా: సోపతి, ప్రజాశక్తి ఆదివారం సంచిక, ప్రజాశక్తి తెలుగు డైలీ, 21/1, ఎమ్.హెచ్.భవన్, అజామాబాద్, ఇండస్ట్రియల్ ఏరియా, బాగలింగంపల్లి, హైదరాబాద్-20

రిటైరయ్యాక ఏం చేస్తున్నారు?

జీవితంలో అరవై ఏళ్ళు ఒక మైలురాయి. ఉద్యోగ విరమణ అనంతర బతుకు ప్రయాణం ఒక మలుపు. 58, 60 ఏళ్ళ తర్వాత కూడా హాయిగా జీవించడం సాధ్యం. ఈ క్రమాన ప్రశాంతంగా, నింపాదిగా కొన్ని పనులు చేయడం వీలవుతుంది. క్రమశిక్షణ, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకునేవారు అరవైల తర్వాత కూడా చురుకుగా ఉంటారు. తమకు తమవాళ్ళకు మాత్రమే కాదు సమాజానికి ఉపకరించే పనులు చేయొచ్చు. ఇతరులకు ఉపయోగపడే కార్యక్రమాలు చేయడం కుదురుతుంది. వివిధరూపాల్లో పదిమందికి సహకరిస్తూ గడపడం బతుక్కి సార్థకత చేకూరుస్తుంది. అప్పుడే మలిసంధ్య ఉపయోగకరంగా ఉంటుంది. అందుకే ఉద్యోగంలోంచి రిటైరయినవారు, అరవై ఏళ్ళు దాటినవారు ఇప్పుడు ఏం చేస్తున్నారు? సమాజానికి ఉపకరించే పనులు ఏమైనా చేస్తున్నారా? ఇతరులకు ఏదో రూపంలో తోడ్పడే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారా? మీ వ్యాపకం, కాలక్షేపం ఇతరులకు తోడ్పడేట్టు వుంటే 'మలిసంధ్య' శీర్షికకు రాయండి. అరవైల తర్వాత జీవితం ఎలా గడుపుతున్నారో రాసి, మీ ఫొటోతో సహా పంపించండి. 'మలిసంధ్య' శీర్షికలో ప్రచురిస్తాం.

చిరునామా: మలిసంధ్య, సోపతి, ఎడిటర్, ప్రజాశక్తి దినపత్రిక, ఎమ్.హెచ్.భవన్, అజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్-20

సోర్స్ కోడ్

కె.ఎక్స్.రాజు

తక్కువ బడ్జెట్ స్మార్ట్‌ఫోన్లు

తక్కువ బడ్జెట్‌లో లభ్యమయ్యే ఉత్తమ స్మార్ట్‌ఫోన్లకు మార్కెట్లో తీవ్రమైన పోటీ వుంది. పలు రకాల జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్‌లు పోటీపోటీగా స్మార్ట్‌ఫోన్లను మార్కెట్లోకి తీసుకొస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఏ రకమైన మోడల్‌ను ఎంపిక చేసుకోవాలో తెలియక వినియవోగదార్లు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ముఖ్యంగా ఆండ్రాయిడ్ వర్షన్ స్మార్ట్‌ఫోన్లకు మార్కెట్లో మంచి గిరాకీ వుంది. మనం ఎంపిక చేసుకునే స్మార్ట్ డివైజ్ ఎలా వుండాలి, ఎలాంటి స్పెసిఫికేషన్లు ఉండాలి..?, ఫోన్ కొనే సమయంలో ఏఏ అంశాలను పరిశీలించాలి..?, వారంటీ ఎంతకాలం వుంటుంది? తదితర విషయాల పట్ల అవగాహన వుండాలి.

ముఖ్యంగా మనం ఎంపిక చేసుకునే ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్ డిజైనింగ్, బరువు, స్ర్కీన్ బ్రైట్‌నెస్, కలర్ ఎక్స్‌పీరియన్స్, యూజర్ ఇంటర్‌ఫేస్, ఆడియో క్వాలిటీ, వీడియో క్వాలిటీ, ఇమేజ్ క్వాలిటీ వంటి అంశాల పట్ల స్పష్టమైన అవగాహన వుండాలి. ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్ మన్నికైన పనితీరును కరబర్చాలంటే 1జీబి ర్యామ్ తప్పనిసరి. తక్కువ బడ్జెట్‌లో స్మార్ట్‌ఫోన్‌ను ఎంపిక చేసుకోవాలనుకునే వారికి కనీసం 512ఎంబి ర్యామ్ వుండాలి. స్మార్ట్‌ఫోన్ అంటే తప్పనిసరిగా కెమెరా ఆప్షన్ ఉంటుంది. మీరు ఎంపిక చేసుకునే స్మార్ట్‌ఫోన్ రేర్ కెమెరా 5 మెగా పిక్సల్ ఇంకా ఆపై సామర్థ్యాన్ని కలిగి ఉంటే మంచిది. ఫ్రంట్ కెమెరా ఉండటం వల్ల వీడియో కాలింగ్ సాధ్యమవుతుంది. అదేవిధంగా స్మార్ట్‌ఫోన్‌లకు ఇంటర్నల్ మెమరీ కూడా ముఖ్యమే. కాబట్టి మీరు ఎంపిక చేసుకునే స్మార్ట్‌ఫోన్ 4జీబి అంతకన్నా ఎక్కువ ఇంటర్నల్ మెమరీ సామర్థ్యాన్ని కలిగి ఉంటే మంచిది.

వైఫై, బ్లూటూత్, ఇంటర్నెట్ తదితర ఫీచర్లను వాడుతుంటారు కాబట్టి మంచి సామర్థ్యం కలిగిన బ్యాటరీ అవసరం. దీంతోపాటు సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌లను సపోర్ట్ చేసేదిగా ఉండాలి. ఆండ్రాయిడ్ ఫోన్‌లలో ఆపరేటింగ్ సిస్టం కీలక పాత్ర పోషిస్తుంది.

అన్నిటికంటే ముఖ్యమైనది బ్యాటరీ. స్మార్ట్‌ఫోన్‌కు బ్యాటరీ ఆక్సిజన్ లాంటిది. కాబట్టి మీరు కోనుగోలు చేసే స్మార్ట్‌ఫోన్ మన్నికైన బ్యాటరీ సామర్థ్యం కలిగి ఉండాలి. వైఫై, బ్లూటూత్, ఇంటర్నెట్ తదితర ఫీచర్లను వాడుతుంటారు కాబట్టి మంచి సామర్థ్యం కలిగిన బ్యాటరీ అవసరం. దీంతోపాటు సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌లను సపోర్ట్ చేసేదిగా ఉండాలి. ఆండ్రాయిడ్ ఫోన్‌లలో ఆపరేటింగ్ సిస్టం కీలక పాత్ర పోషిస్తుంది. కనుక ఆండ్రాయిడ్ కిట్‌క్యాట్ ఆపై వర్షన్ ప్లాట్‌ఫామ్‌లతో ఉన్న డివైజ్‌ను ఎంపిక చేసుకోవాలి. దీంతోపాటు స్మార్ట్‌ఫోన్‌ను కొనుగోలు చేసేముందు ఆ ఫోన్‌కు సంబంధించిన మరింత సమాచారాన్ని ఇంటర్నెట్‌లో చూసుకోవడం కూడా మంచిది. తాజాగా తక్కువ బడ్జెట్‌లో లభ్యమయ్యే కొన్ని స్మార్ట్‌ఫోన్ల వివరాలు తెలుసుకుందాం.

Honor Holly : హువావీ సంస్థ తాజాగా రూ.6,999 ధరలో మరో తక్కువ బడ్జెట్ ఫోన్‌ను అందుబాటులోకి తెచ్చింది. 'హానర్ హోళీ' పేరుతో అందుబాటులోకి వచ్చిన ఈ ఫోన్‌ను ప్రముఖ రిటైలర్ ఫ్లిప్‌కార్ట్ విక్రయిస్తోంది. అద్భుతంగా డిజైన్ కాబడిన ఈ స్మార్ట్‌ఫోన్‌లో 5 అంగుళాల డిస్‌ప్లే (రిసల్యూషన్ సామర్థ్యం 720 X 1280 పిక్సల్స్), క్వాడ్‌కోర్ 1.3గిగాహెట్జ్ ప్రాసెసర్, 8 మెగా పిక్సల్ ప్రైమరీ కెమెరా, లై-ఐయోన్ 2000 ఎమ్ఏహెచ్ బ్యాటరీ, 16జీబి ఇంటర్నల్ మెమరీ, 1జీబి ర్యామ్, ఆండ్రాయిడ్ 4.4.2 కిట్‌క్యాట్ ఆపరేటింగ్ సిస్టం వంటి ఫీచర్లున్నాయి. 3జీ 21ఎంబీపీఎస్ హెచ్ఎస్‌డీపీఏ, 5.76 ఎంబీపీఎస్ హెచ్‌యూపీఏ, 2జీ జీఎస్ఎమ్ 900/1800/1900 మెగాహెర్జ్ (డ్యుయల్ సిమ్), వై-ఫై 802.11 బీ/జీ/ఎస్, బ్లూటూత్ వీ4, ఏ-జీపీఎస్, మైక్రో యూఎస్బీ వీ2 వంటి కనెక్టివిటీ ఫీచర్లతో ఆకర్షణీయంగా వుంది.

Xiaomi Redmi 1s: 4.7 అంగుళాల ఐపీఎస్ ఎల్‌సీడీ డిస్‌ప్లేతో 720 X1280 పిక్సల్స్ రిజల్యూషన్, 300 పీపీఐ, కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 2 ప్రొటెక్షన్,. ఎంఐయూఐ వర్షన్ 5 ఆండ్రాయిడ్ ఇంటర్‌ఫేస్‌పై ఈ ఫోన్ నడుస్తుంది. దీని ధర రూ.5,999. డ్యూయల్ సిమ్ కనెక్టివిటీ, 1.6గిగాహెట్జ్ క్వాడ్‌కోర్ స్నాప్‌డ్రాగన్ 400 సాక్, అడ్రినో 305 గ్రాఫిక్ ప్రాసెసింగ్ యూనిట్, 1జీబి ర్యామ్, 8జీబి ఇంటర్నల్ మెమెరీ, మైక్రోఎస్డీ కార్డ్‌స్లాట్ ద్వారా ఫోన్ మెమరీని 32జీబి వరకు విస్తరించుకునే సౌలభ్యంతో పాటు ఆటో ఫోకస్, ఎల్ఈడి ఫ్లాష్ సౌకర్యంతో కూడిన 8 మెగా పిక్సల్ ప్రైమరీ కెమెరా, 1.3 మెగాపిక్సల్ ఫ్రంట్ కెమెరా దీని ప్రత్యేకతగా వుంది.

లెనోవో ఏ6000 : ప్రముఖ రిటైలర్ ఫ్లిప్‌కార్ట్ ఈ స్మార్ట్‌ఫోన్‌లను ప్రత్యేకంగా విక్రయిస్తోంది. దీని ధర రూ.6,999. దీనిలో 5అంగుళాల హైడెఫినిషన్ ఐపీఎస్ డిస్‌ప్లే (రిసల్యూషన్ 1280 X 720పిక్సల్స్), 1.2గిగాహెర్ట్జ్ క్వాడ్‌కోర్ స్నాప్‌డ్రాగన్ 410 ప్రాసెసర్, అడ్రినో 306 గ్రాఫిక్ ప్రాసెసింగ్ యూనిట్, ఆండ్రాయిడ్ 4.4 కిట్‌క్యాట్ ఆపరేటింగ్ సిస్టం, 1జీబి ర్యామ్, 8జీబి ఇంటర్నల్ మెమరీ, మైక్రోఎస్డీ కార్డ్‌స్లాట్ ద్వారా ఫోన్ మెమరీని విస్తరించుకునే అవకాశం, డ్యూయల్ మైక్రోసిమ్ స్లాట్, ఎల్ఈడి ఫ్లాష్ సౌకర్యం వున్న 8 మెగా పిక్సెల్ ఆటో ఫోకస్ కెమెరా, 2 మెగా పిక్సెల్ ఫ్రంట్ ఫేసింగ్ కెమెరాతో పాటు 4జీ ఎల్టీఈ, 3జీ, వై-ఫై, బ్లూటూత్, జీపీఎస్ వంటి కనెక్టివిటీ ఫీచర్లు కూడా వున్నాయి. 2300 ఎమ్ఏహెచ్ బ్యాటరీ, ఫోన్ బరువు 128 గ్రాములు, మందం 8.2మిల్లీ మీటర్లతో ఆకర్షణీయంగా వుంది.

ఆసుస్ జెన్ ఫోన్5: 8జీబి వేరియంట్‌లో లభ్యమయ్యే అసుస్ జెన్ ధర రూ.7,999. ఐదు అంగుళాల ఐపీఎస్ డిస్‌ప్లే (రిజల్యూషన్ 1280 X720పిక్సల్స్), కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 3 ప్రొటెక్షన్, డ్యూయల్ కోర్ 2గిగాహెర్ట్జ్ ఇంటెల్ ఆటమ్ జెడ్2580 మొబైల్ చిప్‌సెట్, 1జీబి ర్యామ్, ఇంటర్నల్ మెమరీ వేరియంట్స్ 8జీబి/16జీబి, మైక్రోఎస్డీ కార్డ్‌స్లాట్ ద్వారా ఫోన్ మెమెరీని 64జీబి వరకు విస్తరించుకునే అవకాశం, 8 మెగా పిక్సల్ ప్రైమరీ కెమెరా, 2 మెగా పిక్సెల్ సెకండరీ కెమెరా, డ్యుయల్ సిమ్ 3జీ కనెక్టివిటీ, 2,110 ఎమ్ఏహెచ్ బ్యాటరీ దీని ప్రత్యేకత.

మైక్రోమాక్స్ యురేకా : మైక్రోమాక్స్ తన సరికొత్త యూ బ్రాండెడ్ స్మార్ట్‌ఫోన్ 'యురేకా'ను ఇటీవల మార్కెట్లోకి తీసుకొచ్చింది. ప్రముఖ రిటైలర్ అమెజాన్.ఇన్ ఈ ఫోన్లను ప్రత్యేకంగా విక్రయిస్తోంది. దీని ధర రూ.8,999. ఆండ్రాయిడ్ 4.4 కిట్‌క్యాట్ వర్షన్ ఆధారంగా డిజైన్ చేసిన శ్యానోజెన్ ఆపరేటింగ్ సిస్టం పై ఈ డివైస్ రన్ అవుతుంది.

ఆల్కాటెల్ వన్‌టచ్ ఫ్లాష్ : సెల్ఫీల కోసం ప్రత్యేకంగా ఈ స్మార్ట్‌ఫోన్ రూపొందించారు. 5.5 అంగుళాల 720 పిక్సల్ హైడెఫినిషన్ స్ర్కీన్, ఆక్టాకోర్ ప్రాసెసర్, 1జీబి ర్యామ్, 8జీబి ఇంటర్నల్ మెమెరీ, మైక్రోఎస్డీ కార్డ్ స్లాట్ ద్వారా ఫోన్ మెమరీని విస్తరించుకునే అవకాశం, 13 మెగా పిక్సల్ ప్రైమరీ కెమెరా, 5 మెగా పిక్సల్ ఫ్రంట్ ఫేసింగ్ కెమెరా, ఆండ్రాయిడ్ 4.4 కిట్ క్యాట్ ఆపరేటింగ్ సిస్టంతో పాటు వై-ఫై, 3జీ, 2జీ, జీపీఎస్, బ్లూటూత్ వంటి కనెక్టివిటీ ఫీచర్లు వున్నాయి. ధర రూ.9,999.

జోలో క్యూ 1020: ఫోన్ ధర రూ.11,499. 5అంగుళాల హైడెఫినిషన్ ఐపీఎస్ డిస్‌ప్లే (రిసల్యూషన్ 1280 X 720), కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 3 ప్రొటెక్సన్, 1.3 గిగాహెర్ట్జ్ క్వాడ్‌కోర్ మీడియాటెక్ 6582 ప్రాసెసర్, 1జీబి ర్యామ్, ఆండ్రాయిడ్ 4.4 కిట్‌క్యాట్ ఆపరేటింగ్ సిస్టం, 13 మెగా పిక్సల్ రేర్ కెమెరా, 2 మెగా పిక్సెల్ ఫ్రంట్ కెమెరా, 8జీబి ఇంటర్నల్ మెమరీ, మైక్రోఎస్డీ కార్డ్‌స్లాట్ ద్వారా ఫోన్ మెమరీని 32జీబి వరకు విస్తరించుకునే అవకాశం, 2100 ఎమ్ఏహెచ్ బ్యాటరీ, 3జీ, వై-ఫై, బ్లూటూత్, జీపీఎస్.

రచయిత సెల్ : 9490099219

అలనాటి జీవితాన్ని చెప్పే కథలు



నెల్లూరి కేశవస్వామి కథా సర్వస్వం
పేజీలు: 224, వెల: రూ. 160
ప్రతులకు: విశాలాంధ్ర పుస్తక కేంద్రాలు

హైదరాబాద్ సంస్కృతిని తెలియజెప్పే కథలు తెలుగులో అరుదు. అలాంటి అరుదయిన కథలు రాసినవారిలో ప్రముఖులు నెల్లూరి కేశవస్వామి. వారు 1920 నుంచి 1984 వరకు జీవించారు. తెలుగు ఉరుదూ భాషల్లో మంచి పాండిత్యం వుంది. అనేక అనువాదరచనలు చేశారు. స్వయంగా కథలు, ఒక నవల రాశారు. ఉరూదూలో మంచి నాటికలు రాయడం విశేషం. హైదరాబాద్ జీవన సంస్కృతిని ప్రతిఫలిస్తాయి వారి కథలు. తెలంగాణలో రెండోతరం కథకుల్లో ప్రముఖునిగా చెప్పుకోవాలి కేశవస్వామి గురించి. వారు ఇదివరలో వెలువరించిన 'చార్మీనార్', 'పసిడిబొమ్మ' కథల సంపుటాల్లోని కథలన్నిటిని కలిపి 'నెల్లూరి కేశవస్వామి కథా సర్వస్వం' శీర్షికన విశాలాంధ్ర ప్రచురణల వారు వెలువరించారు. ఈ పుస్తకంలో పాతిక కథలున్నాయి.

ఈ సర్వస్వానికి రాసిన ముందుమాటలో దేవరాజు మహారాజు ఇలా అంటారు: 'భాష పట్ల, మానవ సంస్కృతి పట్ల, రచయితగా ఒక పరిశీలనా దృష్టి ఉండడం వల్ల ఆయన హైద్రాబాద్ సంస్కృతి నేపథ్యం లోంచి గొప్ప కథలు రాయగలిగారు. అది ఆయనకు మాత్రమే వీలయ్యింది. ఆయన తనకు ఎదురైన జీవితాన్ని రచయితగా అశ్రద్ధ చేయలేదు". ఈ మాటలని గమనిస్తే కేశవస్వామి గారి విశిష్టత, ప్రత్యేకతలు బోధపడతాయి. నిజాంల కాలంనాటి ముస్లింల జీవనవిధానంలోని పలు పార్శ్వాలు వారి కథల్లో చూడొచ్చు. కథని చెప్పడంలో సంయమనం కనిపిస్తుంది. ఆయా పాత్రల స్వభావాల్ని చాలా సహజంగా చిత్రిస్తూ వచ్చారు. చిన్న చిన్న వాక్యాలతో, పాత్రల స్వభావాల్ని రూపు గట్టించారు. ఇందులో 'యుగాంతం' కథ చదివితే అలనాటి రోజులు, వాస్తవ పరిస్థితులు అర్థమవుతాయి. "1948లో పోలీస్ యాక్షన్ మొదలై ఆనాటికి మూడోరోజు" అంటూ ప్రారంభమైన కథలో ఆనాటి భయానక, బీభత్స పరిస్థితుల్ని ఆర్ద్రమైన రీతిలో చెప్పారు. నిజాంల కాలం నాటి తెలంగాణ, హైదరాబాద్ జీవితాన్ని అధ్యయనం చేసేవారికి ఈ కథలు మంచి ఆధారం.

పాతబస్తీలోని జీవితాన్ని దగ్గరగా చూసి, అనుభవించి పలవరించిన రచయిత రాసిన కథలివి. అందులోనూ నిజాయితీ గల కథకుడు కాబట్టి వాస్తవ జీవితానికి అవసరమైన మేరకు మాత్రమే కల్పన జోడించి కథలు రాశారు. ఈ కారణంగా నాటి జీవితానికి దగ్గరగా ఈ కథలు ఉంటాయని నమ్మొచ్చు. సామాజిక, చారిత్రక అంశాలు ఎన్నో ఈ కథల్లో చూస్తాం. తెలంగాణ తెలుగులోని అందమైన పదజాలం, తెలుగు భాషలో కలిసిపోయిన ఉర్దూ పదాల్లోని వైచిత్రి మనోహరమైన రీతిన ఈ కథల్లో దర్శనమిస్తుంది. కథన సంవిధానం ఆసక్తికరంగా ఉంటుంది. కనుక ఈ కథల్ని అనాయాసంగా చదువుతాం. ప్రచారం కోసం తాపత్రయపడని రచయిత కేశవస్వామి. కానీ మంచి కథకుణ్ణి విస్మరించడం కుదరదు. అందువల్లనే ఇవాళ్టి కాలం కేశవస్వామి కథల అవసరాన్ని గుర్తించింది. అందుకే మరల ఈ కథలు మన ముందుకు వచ్చాయి.

- కె.పి.

అతని పలవరింతలే కవిత్వం



ఆమె (కవిత్వం),
రచన: చైతన్యప్రకాశ్,
పేజీలు: 80, వెల: రూ. 75
ప్రతులకు: పుట్ట పుస్తక శిబిరం,
అలగడప, మిర్యాలగూడ-508 207,
నల్లగొండ జిల్లా,
ఫోను: 98480 15364

చైతన్యప్రకాశ్ సృజించిన ఆర్ద్రమైన కవిత్వం 'ఆమె'లో చూడొచ్చు. ఈ కవితా సంపుటిలో 35 కవితలున్నాయి. స్త్రీలో తాను దర్శించిన అనేక కోణాల్ని నిండైన హృదయంతో ఆవిష్కరించారీ కవి. తొలి కవితలోనే 'తన లోపలి ఆమె' గురించి అద్భుతంగా చెప్పారు. తెలంగాణలోని స్త్రీ పురుష సంబంధాలు, ప్రేమ తత్వాలు ఎలా ఉంటాయో ఈ కవిత్వం చెబుతుంది. ప్రేమకు ప్రాంతంలో పోలిక ఏమిటనివచ్చు. కానీ గాయపడ్డ నేల, పోరాడే నేల, కరువుతో తల్లడిల్లిన నేల తెలంగాణ. ఎన్నెన్నో సంఘర్షణలతో నిత్యపోరాటస్థలిగా ఉండే ఈ నేల ప్రత్యేక పరిస్థితుల్లో ప్రేమ కూడా ప్రత్యేకమైంది. పోరాటాన్ని శ్వాసిస్తూ ప్రేమించే గుణం కలిగిన వారు మాత్రమే ప్రేమించగలరు. స్త్రీలయినా, పురుషులయినా అవసరమైతే ప్రాణాల్ని పణంగా పెట్టి బతుకును సారవంతం చేసే స్వభావంతో వెలుగుతుంటారు. ఆ వెలుగు పరిమళాలే వారి ఊహాశాలిత, సున్నితత్వం, ఆరాధనాపూర్వక భావసంచలనానికి పునాదులు. ఈ పునాదుల్లోని ప్రేమ తీవ్రతను రమ్యమైన రీతిన సృజించారు చైతన్యప్రకాశ్. "నిరంతం నా నాలుక మీద కాల్చిరాసిన ఒకే ఒక ప్రేమకావ్యం, నన్ను నేను నింపుకుంటున్న దివారాత్రులు ఆమె" అని ఆర్ద్రంగా అభివ్యక్తం చేసారు ప్రకాశ్. మరోచోట "కుచ్చుకున్న నీ నేత్రద్వయం తన్నుకు సచ్చిన హృదయం నీ జత చూపుల బలం ఒక జత జీవితం" అని వ్యక్తీకరణ ఎంత అందంగా ఉందో! "ప్రియా భాషలు వేరైనా కులమత ప్రాంతాలు వేరైనా బతుకు సారమంతా ఒక్కటే, ముఖం కడుక్కొని అద్దంలో నా ముఖం చూసుకుంటే కనబడే నువ్వు" అంటున్న చైతన్యప్రకాశ్ లోలోపల పొంగులెత్తే ప్రేమ ఎంతటిదో అంచనా వేయొచ్చు. అతని రక్తనాళస్పందన ప్రేమ. దానిని అక్షరాల్లో ఆవిష్కృతం చేయాలన్న తపనే ఈ కవిత్వం. మరల మరల చదవాలనిపించే కవిత్వం. ఇంతమంచి పుస్తకాన్ని ప్రచురించిన మట్టి ముద్రణల వారిని, వేనేపల్లి పాండురంగారావును అభినందించాలి.

మంచికథల పరిచయమాలిక



కథాకృతి (పరిచయాలు-పరామర్శలు) మూడవభాగం
రచన: విహారి, పేజీలు: 184, వెల: రూ. 100
ప్రతులకు: శ్రీవేదగిరి కమ్యూనికేషన్స్, 93913 43916
నవోదయ బుక్‌హౌస్, కాచిగూడ చౌరస్తా, హైదరాబాద్-44

తెలుగులో ఇటీవలి సంవత్సరాల్లో వందలాది కథలు వస్తున్నాయి. వాటిలో మేలిమి కథల గురించి పరిచయం చేసే సంప్రదాయాన్ని సుప్రసిద్ధ విమర్శకులు విహారి కొనసాగిస్తున్నారు. ఇప్పటికీ దాదాపు 200 మంది కథలని ఈవిధంగా పరిచయం చేశారు. వివిధ పత్రికల్లో మంచికథల గురించిన రాసిన వారి వ్యాసాల్ని శ్రీవేదగిరి కమ్యూనికేషన్స్ పుస్తకాలుగా అచ్చువేస్తోంది. 'కథాకృతి' శీర్షికన ఇదివరలో రెండు పుస్తకాలు వచ్చాయి. ఇప్పుడు మూడో భాగం వెలువరించింది. దీనిలో 51 మంది రాసిన కథల పరిచయాలున్నాయి. కాళీపట్నం రామారావు, నగ్నముని, ఇంద్రగంటి శ్రీకాంతశర్మ, వేదగిరి రాంబాబు, గోపరాజు నారాయణరావు, జగన్నాథశర్మ, ధేనువకొండ శ్రీరామమూర్తి, వాణిశ్రీ, సింహప్రసాద్, శాంతినారాయణ, జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, డాక్టర్ ఆలూరి విజయలక్ష్మి, వారణాసి నాగలక్ష్మి, శైలజామిత్ర, శీలా సుభద్రాదేవి వంటి ప్రముఖులు రాసిన కథల పరిచయాలున్నాయి. ఒక్కొక్క కథని తీసుకొని అది ఎందుకు మంచి కథనో వివరించిన తీరు ఆసక్తిదాయకం. మంచి కథలు మాత్రమే చదవాలనుకునేవారికి ఈ విశ్లేషణ ఉపయోగపడుతుంది. అలాగే కథాసాహిత్యం మీద పరిశోధనలు చేసే విద్యార్థులకు, కథాసాహిత్యాన్ని బోధించే అధ్యాపకులకు మంచి ఉపకరణం ఈ పుస్తకం. కథాసాహిత్యం మీద విహారి గారి కృషి ఇలాగే కొనసాగడం అవసరం. ఈ పుస్తకాలు ఇంగ్లీషులో కూడా వస్తే తెలుగు కథాసాహిత్యం విస్తృతి, వైశాల్యం బయటి ప్రపంచానికి తెలుస్తుంది.

- అశోక్‌కుమార్

ఆంధ్రా అనాథ పిల్లను నవలీకరించిన 'ఎగిరే పావురమా!'

ఎగిరే పావురమా!, కోసూరి ఉమాభారతి,
పేజీలు : 184, వెల : 100/-, ప్రతులకు : నవోదయ బుక్‌హౌస్,
రావూరి చిట్టిన్ రాజు, ఫోన్ :8325949054

ఈ నవలను వంగూరి ఫౌండేషన్ వారు ప్రచురించారు. మాండలిక భాషా సౌరభం ఈ నవలలో చూపేందుకు కవయిత్రి తీవ్రంగా ప్రయత్నించారు కానీ.. గోదావరి తీర మాండలిక సొబగులు ఒడిసి పట్టుకోవడంలో బాగా వెనుకబడ్డారు. ఈ నవల ప్రథమ పురుషలో చెప్పడం బాగానే వుందికానీ మాండలిక భాషా ప్రయోగాల్లో విఫలత కనిపించింది. మొగ పిల్లాడు కావాలని కోరుకున్న గాయత్రి తల్లీ... మళ్లీ తనకు ఆడపిల్ల పుట్టడంతో ఓ వీధిలో పురిటి పిల్లను వదలి... ఆ పసిగుడ్డు పోయింది (మృతి) అని చెప్పి.. బరంపురం వెళ్ళిపోవడం, ఆ పసిగుడ్డును తాత పెంచడం, గంగన్న పాలెంలోని గాయత్రి అమ్మ గుళ్ళో పనికి కుదరడం, కాళ్ళు లేక, మాటలు రాక, అనాథగా దొరికిన పిల్లకు గాయత్రిగా పేరు పెట్టి అదే గుళ్ళో పూలు అమ్మే (చెట్టుకింద) పిల్లగా అందరి అభిమానం, ఆదరణలు గాయత్రి పొందడం... విద్య, వైద్యం నిమిత్తం హాస్టల్, హాస్పటల్‌లో చేరి అక్కడ వంట పన్లు చేయడం... జేమ్స్ పరిచయం... ఆపరేషన్ ద్వారా కృత్రిమ కాళ్ళు పెట్టించుకోవడం... చదువు ద్వారా మూగతనాన్ని, కృత్రిమ కాళ్ళతో తన పుట్టి అవిటితనాన్ని జయించి, పూలు అమ్మిన గుడి ప్రాసాదంలోనే గాయత్రి పుస్తకాల దుకాణం నిర్వహించడం... తాత ఉత్తరంతో ఆమెలో కలిగిన మానసిక మార్పులు... స్వశక్తిపై నిల్చి ధైర్యంగా పరిస్థితుల్ని ఎదుర్కొన్న తీరు ప్రధాన కథ. ఓ మూగ వికలాంగ యువతిపై, ఆమె జీవన సమరంపై తొలి ప్రయత్నంలోనే చివరిదాకా చదివించే రీతిలో నవల రాయడం అభినందనీయం.

ప్రాంతాలు ఏవైనా కింది కులాల అభ్యున్నతి, మహిళా సాధికారత, కన్నీళ్లు, కష్టాలు, ఉత్పత్తి కులాలు, మాట్లాడే భాష, మాండలిక సొబగులు, గ్రామీణ మట్టి పరిమళ సౌరభాల్ని కవయిత్రి ఇంకా బాగా ఒడిసి పట్టుకుని, పదునైన సన్నివేశాలతో, శక్తివంతమైన కథాంశాలతో మరిన్ని పదునైన రచనలు వీరి లేఖిని నుండి (అమెరికాలోని తెలుగువారిజీవనం) రావాలని ఆశిస్తున్నాను.

- తంగిరాల చక్రవర్తి, 9393804472

మీరూ రాయండి

మీరు చదివిన వాటిలో మీకు బాగా నచ్చిన పుస్తకం గురించి ఈ శీర్షికకు రాసి పంపండి. మీ ఫొటో కూడా జతచేయండి. పుస్తకంలో మీకు నచ్చిన అంశాల గురించి రాయండి. పుస్తకం ఎందుకు నచ్చిందో ఒకటీ రెండు మాటల్లో చెబితే మంచిది. 'నాకు నచ్చిన పుస్తకం' శీర్షికన ప్రచురిస్తాం. మీ అభిప్రాయాలు చేరాల్సిన చిరునామా: సోపతి, ప్రజాశక్తి ఆదివారం సంచిక, ప్లాట్ నెం.21/1, ఎం.హెచ్.భవన్, ఆజామాబాద్, ఇండస్ట్రియల్ ఏరియా, బాగలింగంపల్లి, హైదరాబాద్-500020.

గమనిక

- సమీక్షకోసం పుస్తకాలు పంపే రచయితలు, ప్రచురణ కర్తలు రెండు ప్రతులు పంపించాలి.
- రచయితలే సమీక్షలు రాయించి పంపకూడదు.
- పుస్తకాల మీద సమీక్షలకు సంబంధించి సంపాదకులదే తుది నిర్ణయం. ఈ అంశంపై ఉత్తర ప్రత్యుత్తరాలకు, ఫోన్లలో సంప్రదింపులకు తావు లేదు.

చిరునామా: సోపతి, ప్రజాశక్తి ఆదివారం సంచిక, ప్లాట్ నెం.21/1, ఎం.హెచ్.భవన్, ఆజామాబాద్, ఇండస్ట్రియల్ ఏరియా, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్-500020.

■ ఈ వారం కవిత్వం

ఆమె లేని అతడు

ఆమె లేక అతడు
అతడు లేక ఆమె
రెండు నడుస్తున్న శరీరాలు
ఆమె నవ్వు వినపడక
ఆమె నడక కనపడక
ఆమె పలుకు వినలేక
ఆమె ప్రేమను మరువలేక
ఆమె స్పర్శను పొందలేక
ఆమె వాత్సల్యాన్ని కనలేక
సూర్యబింబం లాంటి నుదిటి బొట్టుతో
జీవన కాడికి తానే సారథియై
అన్నీ, అంతటా, ఆమె అతడై
చరించిన, చలించిన జీవించిన
క్షణాలన్నీ గుప్పిటలో ఇసుకలా చేజారిపోయాయి
ఆమె లేదిప్పుడు
ఆమెప్పటికీ రాదిప్పుడు
ఐనా, తలపుల, జ్ఞాపకాల, ఊహల, ఆలోచనల



బతుకు పాడెపై నిశ్చలంగ అతడు
సగం భాగాన్ని కోల్పోయిన ఒంటరి వృక్షంలా అతడు
నిలవలేడు, నిలబడలేడు, నిలవక తప్పని రోజుల్లో...
అతడిప్పుడు ఒక్కడే నిశ్శబ్దపు కొండ చరియల్లో...
(రాజ్యలక్ష్మి గారి స్మృతిలో)

– శిలాలోలిత, 9391338676

నేను-పాప- మా చుట్టూ మూగిన ప్రపంచం

నేను
పాపతో
విస్తరించిన ఆకాశం
...
అ
అక్షరం నేర్పించాలని నా ఆరాటం
అనంతలోకాలూ తన గుప్పెట్లో ఒదిగాయని తెలియక
...
ఇంట్లో గజ్జెలచప్పుడు
అందరి మోముపై నవ్వులు
తిరుగాడే దేవత పాపాయి తాత మురిపాలు
...
మంచుతెరల్లో
ఆ
ఆకుమీది
చివరిచినుకుపై నా చూపు
విచ్చుకున్న పాప మొఖం
...
సప్తసముద్రాలూ ఒకేచోట

కనురెప్పలచాటుగా...
పాప అలిగింది
...
పెన్సిలు – పేపరు
చాక్పరు – రబ్బరు
అటు ఇటు కుస్తీ పడ్తూ దోస్తీ
ఎంత సేపయిందో...
నిప్పులు కక్కే సూర్యున్ని
మడిచి గౌనుజేబులో దూర్చింది
విజయ దరహాసం పాప మొఖంలో...

– ఐనాల సైదులు, 99487 14105

కాలక్షేపానికో కళ

ఓ సారి ముగ్గురు అక్కచెల్లెళ్లు వాళ్ల అమ్మమ్మ గారి ఊరు వెళ్లారు. అక్కడ వాళ్ళకి ఏమీ తోచలేదు. పెయింట్ డబ్బాలు, కుంచెలు పట్టుకుని ఇంటి చుట్టూ గోడలకు తాము టీవీలో చూసిన రకరకాల కార్టూన్లు వేయడం మొదలుపెట్టారు. అంతే... సమయం ఎలా గడిచిపోయిందో తెలీలేదు. ఇది చూసిన ఆ ఇంటి చుట్టుపక్కల వాళ్ళకి బాగా నచ్చింది. అంతే అందరూ తలో పెయింట్ డబ్బా, కుంచె పట్టుకుని కళా విహీనంగా ఉన్న వారి ఇంటి గోడలను కూడా రంగుల మయం చేసేశారు. ఇలా అందంగా మారిన ఊరు పేరేంటో తెలుసా?... తైవాన్‌లోని హైజా అనే గ్రామం.

అద్భుత ప్రపంచం



ఆకాశ హర్మ్యాలన్నీ మన కంటే పరిమాణంలో చిన్నగా కనిపిస్తే, వేలాదిమందిని గమ్యస్థానాలకి చేర్చే రైళ్ళు బొమ్మలైపోతే, ఓ పట్టణం చిన్నదైపోయి పూర్తి ఊరిని ఒకేసారి చూడగలిగితే, మదిలోని కలల ప్రపంచం కళ్ళెదురుగా కనిపిస్తే... ఆశ్చర్యంతో నోరెళ్ళబెట్టి చూస్తుండిపోతాం. ఇలా ఇవన్నీ చిన్నగా కనిపించడానికి వేల అడుగుల ఎత్తులో విహంగ వీక్షణం చేయక్కర్లేదు... యు.కె.లోని రోగ్జాం మినియేచర్ వరల్డ్ కి వెళ్తే చాలు... ఓ అద్భుత ప్రపంచం మన కళ్ళముందుంటుంది. పది వేల అడుగుల విస్తీర్ణంలో వివిధ దేశాల రైల్వే లే అవుట్లను ప్రదర్శిస్తున్నారు. ఈ బుల్లి ప్రపంచాన్ని నిర్మించడానికి మూడేళ్ళు పట్టిందట. గత సంవత్సరం ఏప్రిల్ 4వ తేదీన ప్రారంభించిన ఈ ప్రదర్శనని సరికొత్త సొబగులతో తిరిగి ఫిబ్రవరి 14న పున:ప్రారంభించబోతున్నారు.